ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

శనివారం 9- 8 - 2025 | సంపుటి : 21 | సంచిక : 325 | పేజీలు : 12 + 8 వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

ఈసీ ప్రకటించిన పోలింగ్

## బూత్ లిస్ట్ దారుణం



**వైఎస్సార్ జిల్లా,(నినాదం):** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమి ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరలేపుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ ఎన్నికకు ఈసీ విడుదల చేసిన పోలింగ్‌బూత్ లిస్ట్ చూస్తే దారుణంగా ఉందన్నారు.'ఈ ప్రభుత్వం మరొక భారీ కుట్రకు తెరతీసింది. నల్లపురెడ్డిపల్లె వారు ఎర్రబెల్లి వెళ్ళి ఓటేయాలి అంటున్నారు. గతంలో ఏ గ్రామంలో ఉండే బూత్ లో వాళ్ళు ఓటేసుకున్నారు. ఇప్పుడు మార్చిన తీరు ప్రకారం 4 కిలో మీటర్ల దూరం వెళ్ళి ఓటు వేయాల్సి వస్తోంది.

2

సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్




2

**విశాఖపట్నం,(నినాదం)** సృష్టి ఫెర్టిలిటీ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టు ల పర్వం కొనసాగుతోంది.విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గు రు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు.

14 మంది ఎస్‌పీఎస్ అధికారులకు

ఐపీఎస్‌లుగా

## పదోన్నతి..




అమరావతి,(నినాదం):కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్స రం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీ ఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.



భారత్ వ్యూహాత్మక

### అడుగులు

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ

తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

06

### మాటల్లేవు..

మాట్లాడు

కోవడాలు లేవు

భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు



06



అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

06

షాంఘై సదస్సుకు హాజరుకానున్న

### మోడీ

స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి



## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు..

షర్మిలా హాట్ కామెంట్స్



విజయవాడ, (నినాదం): APCC చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం YCP పై కోపాన్ని వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల మీద చూపిస్తుందని ఆరోపించారు. ఆమె ఇవాళ(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. అసలు YCPకి YSRకి ఏం సంబంధం అని నిలదీశారు. మహానేత YSR పేరు పెట్టినంత మాత్రాన ఏమైనా ఆయన వారి సొత్తా.. లేక పేటెంట్ రైటా అని షర్మిలా ప్రశ్నించారు.

YSR ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గొప్ప ముఖ్యమంత్రి అని గుర్తు చేశారు. చివరి క్షణం దాకా తన జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం YSR అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు. ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు.

నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేతYSRవిగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహా నేత మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. YSR విగ్రహం చుట్టూ Ycpఅక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి YSRవిగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. Ycpకి YSRవిగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.


కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది.

**- అమరావతి, (నినాదం):**

ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు.

షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద

# రూ. 7557 కోట్లు ఖర్చు



పాడేరులో పెద్ద ఎత్తున గిరిజన సంక్షేమ కార్యక్రమాలు

హాజరువుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

02



డ్రైవరు హత్య కేసులో

## వినుత కోటకు బెయిల్

చిత్తూరు: శ్రీకాళహస్తిలో సంచలనం సృష్టించిన డ్రైవరు రాయుడు హత్య కేసులో జనసేన మాజీ నేత వినుత కోటకు ఈ నెల 6న చెన్నై హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో వినుత కోట మూడవ నింది తురాలిగా ఉంది. జూలై 7న శ్రీనివాసులు అలియాస్ రాయుడు అనే తన డ్రైవరును వినుత కోట దంపతులు హత్య చేశారనే అభియోగంపై తమిళనాడు పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఏ-గా చంద్రబాబు (వినుత భర్త), ఏ-2గా షేక్ తాసర్, ఏ-3గా వినుత కోట, ఏ-4గా శివకుమార్, ఏ-5గా గోపి ఉన్నారు. ఈ కేసులో ఇప్పటి వరకు వినుతకు మాత్రమే న్యాయస్థానం వారు బెయిల్ మంజూరు చేశారు. విడుదలైన వినుత కోట అక్కడే పోలీసు స్టేషన్ రోజూ సంతకాలు చేయాల్సి ఉంది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వినుత కోట చెన్నైలోనే పోలీసు స్టేషనులో సంతకాలు చేయాల్సి ఉంటుంది.

02

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం

ఓట్ల దొంగతనానికి ఇసి సహకారం

తన ఆరోపణలపై ఇసి ఎందుకు మౌనం

వెంటనే ప్రజలకు నిజాలు వెల్లడించాలి

బెంగళూరు సమావేశంలో రాహుల్ తీవ్ర విమర్శలు



**బెంగళూరు:** ఎన్నికల సంఘం తన బాధ్యతల్ని విస్మరిస్తోందని, రాజ్యాంగాన్ని గౌరవించాల్సిన సంస్థ ఇప్పుడు బీజేపీకి అనుకూలంగా పనిచేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఓట్లను దొంగిలించేందుకు ఎన్నికల సంఘం సహకరిస్తోందని ఆయన విమర్శించారు. బెంగళూరులోని ఫ్రీడమ్ పార్క్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ శుక్రవారం మరోసారి ఎన్నికల సంఘాన్ని తీవ్రంగా విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని రక్షించాలంటే ప్రజలు చైతన్యంతో ఉండాలని, ఈ ఎన్నికల్లో న్యాయం నిలవాలంటే అధికార యంత్రాంగం కక్ష సాధింపులు చేయకుండా వ్యవహరించాలంటూ రాహుల్ గాంధీ హితవు పలికారు.

02



జగన్, అవినాష్ ఆధ్వర్యంలోనే

## వివేకా హత్య

ఆదినారాయణ రెడ్డి


02

పులివెందుల: జగన్, అవినాష్ ఆధ్వర్యంలోనే మాజీ మంత్రి వివేకా హత్య జరిగిందని జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి ఆరోపించారు. వివేకా జయంతి సందర్భంగా ఆయన పులివెందులలోని వివేకా ఇంటికి వెళ్లారు. కుటుంబ సభ్యులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ఈ హత్య కేసును త్వరగా తేల్చాలని గతంలో కేంద్ర మంత్రి అమిత్ షాకు నివేదిక ఇచ్చానన్నారు. వివేకా కుటుంబంతో భేటీ.. రాజకీయాల కోసం కాదన్నారు. హత్య కేసుకు సంబంధించి తమపై చేసిన ఆరోపణలు నిజం కాదని సునీత ఇప్పుడు తెలుసుకున్నారని పేర్కొన్నారు. జడ్పీటీసీ ఉపఎన్నికల్లో ఆమె ప్రచారానికి వస్తే తమకు అభ్యంతరం లేదని ఆది నారాయణరెడ్డి తెలిపారు

ఏఐ వినియోగంలో భారత్

## అమెరికాను దాటేస్తుంది

ఓపెన్ఏఐ సీఈవో



ఓపెన్ ఏఐ సంస్థ తాజాగా తన అత్యాధునిక మోడల్ జీపీటీ-5ను అధికారికంగా విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో ఏఐ వినియోగం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓపెన్ఏఐకి అమెరికా తర్వాత భారత్ అతిపెద్ద మార్కెట్ అన్నారు. భారత్‌లో ఏఐ వినియోగం అతి వేగంగా పెరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేగం చూస్తుంటే త్వరలో అమెరికాను కూడా అధిగమించగలదన్నారు.

02



ఆ దేశాధ్యక్షుడిని అరెస్టు చేయిస్తే

## రూ.430 కోట్లు

అమెరికా ఆఫర్

ఓ దేశాధ్యక్షుడిని అరెస్టు చేసేందుకు సహకరిస్తే భారీగా సొమ్ము ముట్టజెబుతామని అగ్రరాజ్యం అమెరికా ఆఫర్‌ను ప్రకటించింది.

02

10 లక్షల కోట్ల అప్పులున్నా..

## హామీలన్నీ నెరవేరుస్తున్నాం..

మంత్రి పయ్యావులు కేశవ్?

02

## ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

బీమా ఎగ్గొట్టారని మండిపడ్డ కెటీఆర్



**హైదరాబాద్,(నినాదం):** కేవలం 20 నెలల్లోనే అన్ని వర్గాలను వంచించిన దగాకోరు రేవంత్ సర్కార్.. ప్రైవేట్ రంగంలోని డ్రైవర్లను సైతం నట్టేట ముంచిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల ముందు అసంఘటితరంగ కార్మికులకు, గిగ్ వర్కర్లకు అరచేతిలో వైకుంఠం చూపించిన రేవంత్.. గద్దెనెక్కాక ఉన్న పథకాన్ని కూడా ఊడగొట్టాడు! అని ధ్వజమెత్తారు. మహోదాత్త హృదయంతో, మానవీయ కోణంతో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన డ్రైవర్లకు

02

అలీబాబా

## 40 దొంగలు

కెసిఆర్ కుటుంబానికి ఇది సరిపోతుంది

అప్పులు చేసి దోచుకోవడంలో అందవేసిన చేయి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి



**హైదరాబాద్, (నినాదం):** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమీషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు.

02

అవి చూసి

## షాక్ అయ్యా

బండి సంజయ్



**హైదరాబాద్, (నినాదం):** తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు.

02

## కమీషన్ల కోసమే కాళేశ్వరం..

మంత్రి పొంగులేటి




హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై

02

### సృష్టి ఫెర్టిలిటీ కేసు వ్యవహారం

## ఆరుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**విశాఖపట్నం,(నినాదం):** సృష్టి ఫెర్టిలిటీ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టు ల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లుపోలీసులు గుర్తించారు.ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్‌రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటువంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమ య్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## ప్రైవేట్ డ్రైవర్లనూ వదలని సర్కార్

రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకానికి ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఎగ్గొట్టి, కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ పెట్టింది.. నిరుపేద డ్రైవర్ల కుటుంబాలకు క్షోభను మిగిల్చింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 అక్టోబర్ నుండి పథకాన్ని ఆపేసి.. ప్రమాదవశాత్తు మరణించిన డ్రైవర్ల కుటుంబాలను రేవంత్ రోడ్డున పడేశాడు అని కేటీఆర్ పేర్కొన్నారు. రైతు బీమా, నేతన్నకు బీమా, డ్రైవర్లకు బీమా వంటి ఎన్నో పథకాలతో సబ్బండ వర్ణాల ప్రజల భవిష్యత్తుకు కేసీఆర్ ధీమా అందిస్తే.. ఒక్కో పథకానికి మంగళం పాడి పేద కుటు-ంబాల భవిష్యత్తును అగమ్యగోచరంగా మారుస్తోంది ఈ కర్కశ కాంగ్రెస్ ప్రభుత్వం. రూ. 5 లక్షల ప్రమాద బీమా పథకాన్ని తిరిగి ప్రారంభించాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే సెటిల్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. లేకుంటే డ్రైవర్ల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి, ఈ అమానవీయ సర్కార్ మెడలు వంచుతామని కేటీఆర్ హెచ్చరించారు.

### తెలుగింటి ఆడపడుచులందరికీ

## వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు



**అమరావతి,(నినాదం):** ప్రతి సంవత్సరం, శ్రావణ మాసంలో వరమహాలక్ష్మి పండుగను జరుపుకుంటారు. ఈ రోజున మహిళలు ఉపవాసం ఉంటూ దీర్ఘకాలం సుమంగళిగా ఉండాలని వరలక్ష్మీ వ్రతం చేస్తారు. సిరుల తల్లి లక్ష్మీదేవిని భక్తితో పూజించడం వల్ల అష్టైశ్వర్యాలు లభిస్తాయని వారి నమ్మకం. ఈ పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగింటి ఆడపడుచులందరికీ వరలక్ష్మి వ్రతం శుభాకాంక్షలు తెలిపారు. ఆ మహాలక్ష్మి మీ ఇంటిల్లిపాదికీ అష్టైశ్వర్యాలు, ఆరోగ్య, ఆనందాలను అనుగ్రహించాలని కోరుకుంటున్నట్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఈ నేపథ్యంలోనే ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. లోకేశ్ ఎక్స్ లో స్పందిస్తూ.. వరలక్ష్మి వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైనదన్నారు. వరలక్ష్మీ దేవి అనుగ్రహం అందరికీ అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలుగ చేయాలని ఆకాంక్షించారు. అమ్మవారి కృపాకటాక్షాలు ప్రజలందరికీ కలగాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు తెలిపారు మంత్రి నారా లోకేశ్.

## పులివెందుల ఎన్నికపై జగన్ భయపడుతున్నాడు : మంత్రి సవిత



**కడప, (నినాదం):** పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని మంత్రి సవిత అన్నారు. ఆమె ఇవాళ(శుక్రవారం) మీడియాతో మాట్లాడారు. వైసీపీకి పులివెందుల జెడ్పీటీసీ ఓడిపోతామని భయం పట్టుకుం దని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు దేశం పార్టీ ఫ్లెక్సీలు చించడం వైసీపీ నాయకుల అవివేకానికి నిదర్శన మని మంత్రి సవిత విమర్శించారు. పోలీసులను అసభ్యకరంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయ కులు పులివెందుల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై జగన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పులివెందులలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నా రని ఆరోపించారు. వివేకానంద రెడ్డి జయంతికి కుటుంబ సభ్యులు రావాలన్న భయపడు తున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తామే గెలుస్తామని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

### అల్లూరి జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి

## రూ.45.02 కోట్లు మంజూరు

అమరావతి: అల్లూరి సీతారామరాజు జిల్లాలో పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సీఎం చంద్రబాబు హామీ మేరకు రూ.45.02 కోట్లు మంజూరు చేసింది. ఈ మొత్తంతో జిల్లాలోని 85 బడుల్లో 286 అదనపు గదులను నిర్మించనున్నారు. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు.

# షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద రూ.7557 కోట్లు ఖర్చు



ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటులోకి రానున్నాయి. పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ- పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ఎలాం తేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యా చరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు- చేయటంతో పాటు- ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్స రానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటు-ంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు- ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.

# బిజెపికి తొత్తుగా ఎన్నికల సంఘం



అంతేకాదు, కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లో కూడా ఇలాంటి మోసాలు జరుగుతున్నాయని ఆయన హెచ్చరించారు. ఈ క్రమంలో మీరు రాజ్యాంగాన్ని తాకాలని అనుకుంటే, ఒకసారి ఆలోచించాలని సూచించారు. ఈ విషయంలో మీరు ఎంత తెలివిగా దాక్కున్నా, మేము మిమ్మల్ని పట్టు కుంటామన్నారు. ఇందుకు కొంచెం సమయం పట్టొ-చ్చు, కానీ తప్పకుండా పట్టుకుంటామని రాహుల్ గాంధీ ఎన్నికల సంఘానికి వార్నింగ్ ఇచ్చారు. ఎన్నికలు దేశ గుండె చప్పుడని, అలాంటి క్రమంలో ఒక్క ఓటు- దొంగిలించబడినా అది జనాభా గొంతును నొక్కేయడమేనని వ్యాఖ్యానించారు. కర్ణాటకలో ఇలాంటి ఘటనలు జరిగితే, అది రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాదు, దేశ వ్యాప్తంగా డెమాక్రసీకి సవాల్‌గా మారుతుందన్నారు. నిజంగానే ఎన్నికల సంఘం ఎవరి పక్షం వైపు ఉందని ప్రశ్నలు పలువురిలో వచ్చే అవకాశం ఉంది. ఇది ఒక్క కర్ణాటక సమస్య మాత్రమే కాదు. దేశవ్యాప్తంగా ఎన్నికల సమగ్రత గురించి చర్చకు దారితీస్తుంది. కానీ, రాహుల్ గాంధీ ఇక్కడితో ఆగలేదు. ఆయన రాజ్యాంగాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాన్ని కాపాడటానికి తాము ఎంతకైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘానికి రాహుల్ గాంధీ ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచిపెడుతున్నారు?. సీసీ పుటేజీని ఎందుకుఎవరి ఆదేశాలతో తొలగిస్తున్నారు? నకిలీ ఓట్ల నమోదును ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. విపక్షాలను ఈసీ ఎందుకు భయపెడుతోంది. భాజపా ఏజెంట్‌గా ఈసీ మారిపోయిందా? అంటూ ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యం ఎంతో అమూల్యమైనదని ఈ సందర్భంగా రాహుల్ అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ స్థానంలోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో లక్ష కంటే ఎక్కువ దొంగ ఓట్లున్నాయి. ఎన్నికల సంఘం బిజెపితో కుమ్మక్కయ్యిందని రాహుల్ ఆరోపించారు. 40 మందితో కూడిన బృందం ఆరు నెలలపాటు నిర్వహిం చిన విశ్లేషణలో వేలాది నకిలీ ఎంట్రీలు, నకిలీ చిరునామాలు చెల్లని ఫొటోలు, అనుమానాస్పదఫారం 6 దరఖాస్తులు బయట పడ్డాయని రాహుల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్, సిఎం సిద్దరామయ్య, డిప్యూటీ సిఎం డికె శివకుమార్ తదితరులు పాల్గొ న్నారు. ఇదిలావుంటే రాహుల్ ఆరోపణలపై ఎన్నికల సంఘం స్పందించింది. తను చేసే వాదనలను ధృవీకరిస్తూ అధికారిక ప్రకటనపై సంతకం చేయాలి లేదా దేశానికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీకి ఎన్నికల సంఘం సవాల్ విసిరింది. రాహుల్ గాంధీ దగ్గర రెండు ఆప్షన్లే ఉన్నాయి. ఒకటి ఆయన చేసే ఆరోపణలు నిజమనుకుంటే.. డిక్లరేషన్‌పై సంతకం చేయడం లేదా.. ఇసిపై అసంబద్ధ ఆరోపణలు చేసినందుకు దేశానికి క్షమాపణలు చెప్పడం అని ఎన్నిక సంఘం వర్గాలు తెలిపాయి.

### షాంఘై సదస్సుకు హాజరుకానున్న మోడీ

## స్వాగతించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి

**న్యూఢిల్లీ:** ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు లో పాల్గొనేందుకు ప్రధాని మోదీ వెళ్లనున్నారని వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించి షెడ్యూల్ ఖరారైనట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై స్పందించిన బీజింగ్.. ప్రధాని మోదీ పర్యటనను స్వాగతించింది. ఈ శిఖరాగ్ర సమావేశం సభ్యదేశాల మధ్య సంఘీభావం, స్నేహం, ఫలవంతమైన ఫలితాలకు వేదిక కానుందని ఆశాభావం వ్యక్తం చేసింది. ద్వైపాక్షిక వార్షిక సదస్సులో భాగంగా ప్రధాని మోదీ ఆగస్టు 30న జపాన్‌లో పర్యటించనున్నారు. అనంతరం ఆగస్టు 31, సెప్టెంబర్ 1 తేదీల్లో షాంఘై సహకార సంస్థ సదస్సులో పాల్గొనేందుకు చైనా వెళ్లనున్నారు. ఇదే విషయంపై చైనా విదేశాంగ అధికార ప్రతినిధి గువా జియాకున్ స్పందిస్తూ.. ఎస్‌సీవో సభ్యదేశాలు సహా 20 దేశాల నేతలు, 10 అంతర్జాతీయ సంస్థల అధిపతులు ఇందుకు హాజరుకానున్నారని చెప్పారు. అయితే, ప్రధాని జపాన్, చైనా పర్యటనలకు సంబంధించి అధికారికంగా ఇప్పటివరకు ఎటువంటి ప్రకటన వెలువడలేదు. ప్రధాని మోదీ చైనాలో చివరిసారిగా 2018లో పర్యటించారు. అనంతరం చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ 2019లో భారత్‌లో పర్యటించారు. ఆ తర్వాత 2020లో లద్దాఖ్ సరిహద్దుల్లో భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వీటి పునరుద్ధరించేందుకు సైనిక, దౌత్యాధికారుల మధ్య అనేక దఫాల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే గతేడాది రష్యాలో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో చైనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ భేటీ- అయ్యారు. తాజాగా మోదీ షాంఘై సదస్సులో పాల్గొనడానికి వెళ్లనుండడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# ఏఐ వినియోగంలో భారత్ అమెరికాను దాటేస్తుంది:

### ఓపెన్‌ఏఐ సీఈవో

ఓపెన్ ఏఐ సంస్థ తాజాగా తన అత్యాధునిక మోడల్ జీపీటీ-5ను అధికారికంగా విడుదల చేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ భారత్‌లో ఏఐ వినియోగం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓపెన్‌ఏఐకి అమెరికా తర్వాత భారత్ అతిపెద్ద మార్కెట్ అన్నారు. భారత్‌లో ఏఐ వినియోగం అతి వేగంగా పెరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ వేగం చూస్తుంటే త్వరలో అమెరికాను కూడా అధిగమించగలదన్నారు. భారత్‌లో సాధారణ ప్రజల నుంచి వ్యాపార సంస్థల వరకు ఏఐ వినియోగం చూస్తే ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. ఏఐతో వారు చేస్తున్న వినూత్న ప్రయోగాలు గొప్పవంటూకొనియాడారు. ఓపెన్‌ఏఐ ఉత్పత్తులను భారత్‌లో మరింత అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీని కోసం స్థానిక భాగస్వాములతో కలిసి పనిచేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సెప్టెంబర్‌లో శామ్ ఆల్ట్‌మన్ భారత్ పర్యటనకు వచ్చే అవకాశం ఉంది.
ఈ అత్యంత అడ్వాన్స్‌డ్ ఏఐ మోడల్.. కోడింగ్, మ్యాథ్స్, రైటింగ్, హెల్త్‌కేర్ వంటి అనేక రంగాల్లో పీహెచ్‌డీ స్థాయిలో సమాధానాలను ఇవ్వగలదు. ఇది ఇప్పటివరకు తయారు చేసిన అత్యంత శక్తిమంతమైన మోడల్‌గా కంపెనీ పేర్కొంది. ముఖ్యంగా వేగం, విశ్లేషణ సామర్థ్యాల్లో మునుపటి మోడళ్ల కంటే మెరుగ్గా పనిచేస్తుందని తెలిపింది. ఏఐ రంగంలో జీపీటీ-5 ఓ పెద్ద ముందడుగు అని సంస్థ తెలిపింది. సాధారణ వినియోగదారులకు ఇది ఉచితంగా లభిస్తుండగా.. ప్లస్, ప్రో సబ్‌స్క్రైబర్లకు జీపీటీ-5 ప్రో వెర్షన్ అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా మరింత లోతైన, కచ్చితమైన సమాధానాలు పొందొచ్చు.

### గుంటూరు జైలు నుంచి

## తురకా కిషోర్ విడుదల

**గుంటూరు:** జిల్లా జైలు నుంచి వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాచర్ల మునిసిపాలిటీ మాజీ చైర్మన్ తురకా కిషోర్ శుక్రవారం విడుదలయ్యారు. 215 రోజుల నుంచి కిషోర్‌ను జైల్లో ఉంచిన కూటమి ప్రభుత్వం. ఆయనపై మొత్తం 12 అక్రమ కేసులు బనాయించింది. మొత్తం 12 కేసుల్లో 11 కేసులు హత్యయత్నం కేసులు, ఒక పీడీ యాక్ట్‌ను చంద్రబాబు సర్కార్ బనాయించింది. ఆరేళ్ల క్రితం జరిగిన ఘటనపై తాజాగా కిషోర్‌పై కేసు నమోదు చేసి పీటీ వారెంట్ ద్వారా అరెస్టు చూపించిన ప్రభుత్వం.. జైలు నుంచి బయటికి రానివ్వకుండా చేసింది. కిషోర్‌పై పోలీసులు నమోదు చేసిన అక్రమ కేసులపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెంట చింతల పోలీసులు నమోదు చేసిన కేసులో కిషోర్‌ది అక్రమ అరెస్టు అని హైకోర్టు తేల్చి చెప్పింది.తురకా కిషోర్‌పై కేసుల మీద కేసులు పెడుతూ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఎప్పుడో ఏడాదిన్నర క్రితం ఘటన జరిగితే ఇప్పుడు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన వ్యవహారంలో అటు పోలీసులు, ఇటు మేజిస్ట్రేట్ తీరును హైకోర్టు తప్పుపట్టింది. కిషోర్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. ఆయన అరెస్ట్ సీఆర్‌పీసీ, బీఎన్ఎస్ఎస్ నిబంధనలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలకు సైతం విరుద్ధమని తేల్చిచెప్పింది. ఇందులో ఎలాంటి సందేహం లేదంది.

### ఆ దేశాధ్యక్షుడిని అరెస్టు చేయిస్తే

## రూ.430 కోట్లు:

### అమెరికా ఆఫర్

ఓ దేశాధ్యక్షుడిని అరెస్టు చేసేందుకు సహకరిస్తే భారీగా సొమ్ము ముట్టజెబుతామని అగ్రరాజ్యం అమెరికా ఆఫర్‌ను ప్రకటించింది. కొన్నేళ్లుగా తమకు కొరకరాని కొయ్యగా మారిన వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను ఎలాగైనా దారికి తెచ్చుకోవాలని ట్రంప్ కార్యవర్గం భావిస్తోంది. మదురో అరెస్టుకు అవసరమైన సమాచారం ఇచ్చినవారికి ఏకంగా 50 మిలియన్ డాలర్లు (రూ.430 కోట్లు) ఇస్తామని పేర్కొంది. తాజాగా అమెరికా అటార్నీ జనరల్ పామ్‌బాండీ ఈమేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఓ వీడియోను పోస్టు చేశారు. "అమెరికాలో డ్రగ్స్ వ్యాప్తికి, హింసను ప్రేరేపించేందుకు నికోలస్ మదురో ట్రెన్ డె అరాగువా, సినలో, కార్టెల్ ఆఫ్ ది సన్స్ వంటి వాటిని వినియోగిస్తున్నారు" అని పేర్కొన్నారు. నికోలస్ మదురో, ఆయన సన్నిహితులకు సంబంధించిన 30 టన్నుల కొకైన్‌ను ఇప్పటివరకు తమ డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ సీజ్ చేసినట్లు బాండీ వెల్లడించారు. వీటిల్లో ఏడు టన్నులతో స్వయంగా మదురోకు సంబంధం ఉందని ఆరోపించారు. వెనుజువెలా, మెక్సికో కేంద్రంగా పనిచేసే డ్రగ్ సంస్థలకు ఇదే ప్రధాన ఆదాయ వనరుగా మారిందన్నారు. మదురోకు కేవలం కొకైనే కాకుండా ఫెంటనిల్ స్మగ్లింగ్‌తో కూడా సంబంధాలున్నాయని బాండీ పేర్కొన్నారు. ఇప్పటికే 2020 మార్చిలో ఆయనపై దక్షిణ న్యూయార్క్ డిస్ట్రిక్ట్‌లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ట్రంప్ నాయకత్వం నుంచి మదురో తప్పించుకోలేరని బాండీ పేర్కొన్నారు. వాస్తవానికి ట్రంప్ తొలిసారి అధికారంలోకి వచ్చినవేళ మదురోపై 15 మిలియన్ డాలర్ల రివార్డును ప్రకటించింది. తర్వాత బైడెన్ కార్యవర్గం దానిని 25 మిలియన్ డాలర్లకు పెంచింది. ఇప్పటికే అమెరికాలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ మదురోకు సంబంధించిన 700 మిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను సీజ్ చేసింది. వీటిల్లో ప్రైవేట్ జెట్‌లు, తొమ్మిది వాహనాలు ఉన్నాయి.

# అలీబాబా 40 దొంగలు

**హైదరాబాద్,(నినాదం):** తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అడ్డంగా దోచుకున్నారని కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మండిపడ్డారు. ఎంత దొరికితే అంత దోచుకున్నారని విమర్శించారు. అప్పులుల తెచ్చి అప్పుల్లోనూ కమిషన్లు దండుకున్న ఫ్యామిలీ వారిదని మండిపడ్డారు. శుక్రవారం గాంధీభవన్‌లో జగ్గారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఇంకా చెప్పాలంటే అంచనా వేయలేనంతగా రాష్ట్రాన్ని దోచి పడేశారని తెలిపారు. అవినీతి ఎలా చేయాలో అనే యూనివర్సిటీకి కేసీఆర్ ప్రొఫెసర్ అని అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల ఖజానా దోచుకోవడంలో కేసీఆర్ ఫ్యామిలీ దిట్ట అని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొని.. సుద్దపూసలాగా.. నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని కేసీఆర్ ఫ్యామిలీపై నిప్పులు చెరిగారు. అలీబాబా నలభై దొంగలు అనే -టైటిల్ కేసీఆర్ ఫ్యామిలీకి కరెక్ట్ సెట్ అవుతుందని స్పష్టం చేశారు. వారు స్థాపించిన పార్టీలోని కొత్త ప్రభాకర్ సుద్దపూసలాగా మాట్లాడుతున్నాడని చెప్పారు. ప్రజలకి ఏమైనా చేద్దామంటే ఖజానాలో మిగుల్చ కుండా దోచుకొని పోయారంటూ కేసీఆర్ ఫ్యామిలీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలావుంటే బీఆర్ఎస్ నేత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై జగ్గారెడ్డి మరోసారి నిప్పులు చెరిగారు. నువ్వు నా క్యారెక్టర్ అంచనా వేయలేవంటూ కొత్త ప్రభాకర్‌రెడ్డికి సూచించారు. రాష్ట్రంలో ఎవర్ని అడిగినా నా క్యారెక్టర్ గురించి చెబుతారన్నారు. నా క్యారెక్టర్‌కి, ప్రభాకర్ రెడ్డి క్యారెక్టర్‌కి చాలా తేడా ఉంటుందని పేర్కొన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఉన్నంత ఆస్తి నా వద్ద ఉంటే ప్రజలకి ఎప్పుడో పంచేసేవాడినని తెలిపారు. పంచే గుణం మా అమ్మానాన్న నాకు ఇచ్చిన ఆస్తి అని చెప్పారు. భవిష్యత్తులో నేను రూ.వేల కోట్లు సంపాదించినా వాటిని ప్రజలకే పంచుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. నా ఆస్తి నా పిల్లల కోసం కాదని.. ప్రజల కోసమని తెలిపారు. రూ. 1000 కోట్లు- కొన్ని గంటల్లోనే పంచేస్తానన్నారు. ప్రభాకర్ రెడ్డికి ఎలా పంచాలో కూడా తెలియదని ఆక్షేపించారు. నేను ఎలాంటి వాడినో కేసీఆర్, హరీష్ రావుని అడిగి తెలుసుకోవాలంటూ ప్రభాకర్ రెడ్డికి సూచించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి..నీవు మగాడవయితే నా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్ రెడ్డిది నాస్థాయి కాదన్నారు. కొన్ని విషయాల్లో ఎమోషనల్ కావ్వడం నా బలహీనత అని తెలిపారు. ప్రజల సమస్య వింటే వాళ్ళ కంటే ముందు నాకే ఏడుపు వస్తుందన్నారు. నా చుట్టూ పేదలు ఉంటారని.. నా వద్దకు క్యాన్సర్ పేషెంట్లు- సైతం వస్తారని చెప్పారు. నేనేమైనా ప్యాకేజీల లీడర్ నా అంటూ బీఆర్ఎస్ నేతలను ఈసందర్భంగా జగ్గారెడ్డి సూటిగా ప్రశ్నించారు. నేనేమి బీ ఫారంలు కొనుకొని రాలేదని వ్యంగ్యంగా అన్నారు. దొంగత నాలు మీరు చేసి.. మాపై నిందలు వేస్తారా? అంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మీలాగా ప్రైవేట్ కంపెనీనా? అని వారిని నిలదీశారు. ఇసుక దందాలలో మీరు సంపాదించింది ఎంత? అంటూ ఆ పార్టీ నేతలను ఆయన ప్రశ్నించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని భూములు, చెరువులు కబ్జా చేసింది బీఆర్ఎస్ నాయకులేనని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# అవి చూసి షాక్ అయ్యా: బండి సంజయ్

**హైదరాబాద్:** తన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి సిట్ అధికారులు అందించిన వివరాలు చూసి తాను షాక్ అయినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. తన ఫోన్, తన కుటుంబ సభ్యులతోపాటు తన ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్ ట్యాప్ అయినట్లు చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అవుతున్నట్లు తాను గుర్తించానని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ అధికారుల ముందు ఆయన హాజరయ్యారు.

అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో తన ఫోన్లు ఎక్కువ సార్లు ట్యాప్ చేశారని పేర్కొన్నారు. మావోయిస్టుల జాబితాలో తమ పేర్లు పెట్టి ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఆ జాబితాలో రేవంత్ రెడ్డి, హరీష్ రావు పేర్లూ సైతం ఉన్నాయన్నారు. తన ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు గతంలోనే తాను చెప్పానని గుర్తు చేశారు. పార్టీ కార్యకర్తల నుంచి రాష్ట్ర స్థాయి నాయకులతో తాను మాట్లాడిన అన్ని కాల్స్ ట్యాప్ చేశారని వివరించారు.

టీబీజేపీ చీఫ్‌గా ఉన్న సమయంలో తన చుట్టూ నిఘా పెట్టారని విమర్శించారు. వావివరసలు లేకుండా ఫోన్లు ట్యాప్ చేశారంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. తమ ఇంట్లో పని చేసే సిబ్బంది ఫోన్లూ సైతం ట్యాప్ చేశారన్నారు. కేసీఆర్ కుమార్తె కవిత ఫోన్లు కూడా ట్యాప్ చేశారని గుర్తు చేశారు. ఈ ఫోన్ల ట్యాపింగ్ వెనుక బీఆర్ఎస చీఫ్ కేసీఆర్ పాత్ర ఉందని కుండ బద్దలు కొట్టారు. కేసీఆర్ పాలనలో సామాన్యులు సైతం ఫోన్లు మాట్లాడ లేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో భార్యాభర్తల ఫోన్ సంభాషణలూ కూడా విన్నారంటూ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
అంతేకాదు టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీక్ కేసు విచారణ చేస్తున్న జడ్జి ఫ్యోన్ కూడా ట్యాప్ చేశారని పేర్కొన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా వ్యవహరించిన ప్రభాకర్ రావు, రాధాకిషన్ రావులకు ఉరిశిక్ష విధించాలని ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ నిందితులను రేవంత్ ప్రభుత్వం కాపాడుతోందని ఆరోపించారు. వ్యాపారస్తుల ఫోన్లు ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారన్నారు. గతంలో ఖమ్మం ఎంపీ దగ్గర పట్టుబడిన రూ.7 కోట్లు ఏమయ్యాయి? అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా సందేహం వ్యక్తం చేశారు.

ఎన్నికల సమయంలో దొరికిన నగదంతా కేసీఆర్ ఖాతాల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ఈ కేసును ఇంకా ఎంత కాలం సాగదీస్తారు? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఈ కేసులో ఇప్పటివరకు కేసీఆర్ కుటుంబంలో ఒక్కరినైనా అరెస్టు చేశారా? అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని బండి సంజయ్ నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

రెండు గంటలపాటు విచారణ..

ఫోన్ ట్యాపింగ్ కేసులో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని సిట్ కార్యాలయంలో అధికారుల విచారణకు కేంద్ర మంత్రి బండి సంజయ్ హాజరయ్యారు. దాదాపు రెండు గంటలపాటు బండి సంజయ్‌ను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో సాక్షిగా బండి సంజయ్ అందించిన వాంగ్మూలాన్ని వారు రికార్డు చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను సిట్ అధికారులకు బండి సంజయ్ అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనతోపాటు తన కుటుంబ సభ్యులు, ఓఎస్డీ, వ్యక్తిగత సిబ్బంది ఫోన్లు ట్యాప్ చేసినట్లు సిట్ అధికారులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ వాంగ్మూలం ఇచ్చారు.

డేటా అందించిన సిట్ అధికారులు..
తెలంగాణ బీజేపీ చీఫ్ అయినప్పటి నుంచి మీ ఫోన్ ట్యాప్ అయినట్లు బండి సంజయ్‌కు సిట్ అధికారులు వివరించారు. అలాగే ఎవరితో ఎంత సేపు మాట్లాడారన్న డేటాను సైతం ఆయనకు వారు సాక్ష్యాలతో సహా చూపించారు. మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో రాజకీయ నేతలతో బండి సంజయ్ మాట్లాడిన డేటాకు సంబంధించిన వివరాలను ఆయనకు సిట్ అధికారులు ఈ సందర్భంగా అందజేశారు.

### ఈసీ ప్రకటించిన

## పోలింగ్ బూత్ లిస్ట్ దారుం



వైఎస్సార్ జిల్లా: పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమి ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరలేపుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ ఎన్నికకు ఈసీ విడుదల చేసిన పోలింగ్ బూత్ లిస్ట్ చూస్తే దారుణంగా ఉందన్నారు. ' ఈ ప్రభుత్వం మరొక భారీ కుట్రకు తెరతీసింది. నల్లపురెడ్డిపల్లె వారు ఎర్రబెల్లి వెళ్ళి ఓటేయాలి అంటున్నారు. గతంలో ఏ గ్రామంలో ఉండే బూత్ లో వాళ్ళు ఓటేసుకున్నారు. ఇప్పుడు మార్చిన తీరు ప్రకారం 4 కిలో మీటర్ల దూరం వెళ్ళి ఓటు వేయాల్సి వస్తోంది.

దీనివల్ల పోలింగ్ శాతం భారీగా తగ్గే అవకాశం ఉంది. మొన్న నల్లగొండపల్లిలో ఎంత దాడికి దిగారో మీకు తెలుసు. మరి ఈ ఓటర్లు వేరే ఊరికి వెళ్లి ధైర్యంగా ఎలా ఓట్లు వేయగలరు. ఇది అర్ధరహితం. కేవలం పోలింగ్ శాతం తగ్గించాలి అనే టీడీపీ ఈ ప్రయత్నం చేస్తోందా..?, ఎన్నికల కమిషన్ అందరూ ఓటేసేలా చూడాల్సిన బాధ్యత ఉంది. 6 పోలింగ్ బూత్ లపై ఈ ప్రభావం ఉంది. 3,900 ఓట్లు 36 శాతం మందికి ఈ సమస్య తలెత్తింది. ఎప్పుడైతే బూత్ ల లిస్టు విడుదలైందో అప్పుడు టీడీపీ కుట్ర బయటపడుతుంది.

ఇప్పటికే దాడులు, బైండోవర్లు చేస్తూ ఉన్నారు. ఈ రోజు మరో ఘనకార్యం చేసారు...బూత్ లు షిఫ్ట్ కాకుండా ఓటర్లనే వేరే ఊరికి షిఫ్ట్ చేసారు. ఎట్టిపరిస్థితుల్లో ఏ ఊర్లో వాటిని అదే ఊర్లో ఓటేసి అవకాశం కల్పించాలి. ఎన్నికల కమిషన్ టీడీపీ ప్రభావం నుంచి బయటకు రావాలి. తప్పనిసరిగా పోలింగ్ బూత్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 2021లో ఏవిధంగా అయితే బూత్ లు ఉన్నాయో అలానే ఉంచాలని వినతి' అని ఎంపీ అవినాష్ స్పష్టం చేశారు.

### 10 లక్షల కోట్ల అప్పులున్నా..

అనంతపురం : ఏపీకి పది లక్షల కోట్ల అప్పు ఉండి, లక్ష కోట్ల బిల్లులున్నా ఉన్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, పెన్షన్ల పెంపు పథకాలన్నీ అమలు చేస్తున్నామని ఆర్థిక శాఖ మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్?అన్నారు. శుక్రవారం వజ్రకరూరు మండలం బొడిసానిపల్లి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు మాజీ ముఖ్యమంత్రి జగన్ ఉరవకొండకి వచ్చి అధికారంలోకి వస్తే 3నెలల్లో హంద్రీనీవా పనులు ప్రారంభిస్తామని చెప్పారని, అయితే ఐదేళ్లలో ఒక గంప మన్ను తీయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది లోపల ఆరు మోటర్ల నుంచి 12 మోటర్లకు వాడుకునేలా కాలువని రెండింతల సామర్థ్యానికి తీసుకువెళ్లడం జరిగిందని, అది తమ ప్రభుత్వానికి ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధి పట్ల ఉన్న చిత్తశుద్ధి అన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేయడంలో రూపాయి ఎలా తీసుకురావాలి, ఎలా ఖర్చు పెట్టాలో నేర్పించే మహిళలే తనకు స్ఫూర్తి అని అన్నారు. రైతులు, మహిళల జీవితాల్లో మార్పు రావాలని లక్ష్యంగా కృషిచేస్తున్నామని, చెప్పినటువంటి మాటను ఎంత కష్టమైనా నిలబెట్టుకుంటామన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో అభివృద్ధిని ఇప్పటికే పరుగులు పెట్టిస్తున్నామన్నారు.

# కమీషన్ల కోసమే కాళేశ్వరం : మంత్రి పొంగులేటి

హనుమకొండ: గత బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును కమీషన్ల కోసమే కట్టిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. జిల్లా కేంద్రంలో డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను ఆపేందుకు బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుట్రచేస్తున్నాయని విమర్శించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టిన కాళేశ్వరం కూలిపోయిందని మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్ట్ చూసి, బీఆర్ఎస్ నేతలను తెలంగాణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. అయినా కూడా బీఆర్ఎస్ నేతలు నిస్సిగ్గుగా తమపై ఎదురుదాడి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం పేదవాళ్లకు సక్రమంగా ఇల్లు ఇస్తే ఇవాళ ఇల్లు అడిగేవారు కాదని స్పష్టం చేశారు.

ప్రతి పథకంలో కమీషన్ కోసమే నాటి ప్రభుత్వం పని చేసిందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కులం, మతం, పార్టీలతో సంబంధం లేకుండా జిల్లా కేంద్రంలో 592 మందికి డబుల్ బెడ్రూం ఇళ్లు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం వచ్చిన 18 నెలలుగా సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా దూసుకుపోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారిణి రహీమున్నీసాబేగానికి తొలి పట్టా అందించినట్లు మంత్రి పొంగులేటి వెల్లడించారు.

**CHANGE OF NAME**
I, SRIRANGAM DEEPIKA, (Old Name), R/o: H.No.14-100108, Plot No.196, Balaji Nagar, Beeramguda, Sangareddy Dist - 502032, T.G, have changed my name from **SRIRANGAM DEEPIKA** to **TEDLA DEEPIKA** W/o. SRIRANGAM AVINASH for all future purposes.

### ముఖ్యమంత్రి సహాయ నిధి
## చెక్కుల పంపిణీ

**నాచారం, ఆగస్టు 8 ( నినాదం) :** ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు మల్లాపూర్ డివిజన్ కు చెందిన యనల నాగరాజు రెడ్డి 60,000 వేలు, వేముల పద్మ 27000 వేలు మంజూరైన ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను వార్డ్ కార్యాలయంలో లబ్ధిదారులకు అంద జేసిన కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాపోలు శ్రీనివాస్, మెండ రఘు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధే అంతిమ లక్ష్యం

నాణ్యతపైనే ప్రత్యేక దృష్టి
తిలోదకాలిస్తే ఉపేక్షించబోం
ప్రారంభానికి ముందే
వంతెన కుంగిపోయిద్దా?
కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు
జువ్వాడి కృష్ణారావు





**జగిత్యాల, ఆగస్టు8 (నినాదం) :** అభివృద్ధి పనుల్లో నాణ్యతపైనే ప్రత్యేక దృష్టిసారించాలని, నాణ్యతకు తిలోదకాలు ఇచ్చి నాసిరకంగా పనులు చేస్తే ఉపేక్షించేది లేదని, ప్రారంభానికి ముందే వంతెన కుంగుద్దా? అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అధికారులను ప్రశ్నించారు. కోరుట్ల మండలం సంగెం – ఎకిన్ పూర్ గ్రామాల మధ్య వాగుపై గత ప్రభుత్వం వంతెన నిర్మాణం పేర ప్రజాధనం దుర్వినియోగం చేసి నాసిరకం నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఆ క్రమంలో నాడు వెల్లడించారు. అసంపూర్తి నిర్మాణం చేస్తూ సమీపంలోనే అకాస్మిలేయంగా చెక్ డ్యాములు నిర్మించడంతో నిర్మాణం పూర్తి కాకుండానే పిల్లర్ కృంగిపోయి ఉందని, ఇక ముందు ఇలాంటి జరగకుండా చూడాలన్నారు. నాణ్య మైన పనులు జరిగేలా చూడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి కోసం కోట్లన్నర మంజూరు చేసిందని జువ్వాడి కృష్ణారావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం లాగా కాక అధికారులు, కాంట్రాక్టర్ అంకితభావంగా నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని, పది కాలాలపాటు పనులు ఉండేలా చూడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సూచించారు.

### రెండు లక్షల 50 వేల రూపాయల
## ఎల్ఓసీ అందజేసిన ఎమ్మెల్యే జీఎంఆర్



**జిన్నారం ఆగస్టు 8 (నినాదం) :** నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో సీఎం సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన టి. స్వప్న గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని శుక్రవారం క్యాంపు కార్యాలయంలో స్వప్న కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.

# దవాఖానాకు అదనపు గదులు కేటాయిస్తాం

సీజనల్ వ్యాధులపై వైద్యులు
అప్రమత్తంగా ఉండాలి
జెయసె ప్రాథమిక ఆరోగ్య
కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్
మిక్కిలినేని మనుచౌదరి



**జవహర్ నగర్, ఆగస్టు 8 (నినాదం):** జనాభాకు అనుగుణంగా దవాఖానాకు అదనపు గదులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని, హాస్పిటల్లు వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి వైద్యులకు సూచించారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మనుచౌదరి మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని వైద్యులు అప్రమత్తంగా ఉండాలని, మందులను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. వైద్యపరీక్షలకు రాని గర్భిణీలను గుర్తించి ఆశాకార్యకర్తలు కౌన్సిలింగ్ ఇవ్వాలని, సాధారణ ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించి, వైద్యులు సమయపాలన పాటించాలని తెలిపారు. అనంతరం హాస్పిటల్ భవనం చుట్టూ తిరిగి పరిశీలన చేశారు. మురుగునీరు దవాఖానాలోకి రాకుండా చర్యలు తీసుకుంటామని, భవన నిర్మాణానికి కావాల్సిన నిధులు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్వో ఉమాగౌరీ, జవహర్ నగర్ మెడికల్ ఆఫీసర్ శుష్మ, సిబ్బంది పాల్గొన్నారు.

### తీజ్ పండుగ వేడుకలో
## పాల్గొన్న కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్



**నాచారం, ఆగస్టు 8 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ లోని మారుతీ నగర్ కాలనీలో బంజారా సోదరుల ఆధ్వర్యం లో నిర్వహించిన తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న లిజీహెచ ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యు రాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏఎంసీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి, ప్రభుగౌడ్, బాల్ నర్సింహ, ప్రకాష్ రెడ్డి, బంజారా నాయకులు, కాలనీ వాసులు హనుమంత్ నాయక్, శ్రీను నాయక్, కిసాన్ నాయక్,శ్రీనివాస్ నాయక్, హీరాలాల్ నాయక్, నర్సింహ నాయక్, హరి నాయక్, పవన్ నాయక్, గోవింద్ నాయక్, దశరత్ నాయక్, రెడ్డి నాయక్, అరుణ, నిర్మల, మున్ని తదితరులు పాల్గొన్నారు.

### బాల రామారావును పరామర్శించిన
## మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



**దమ్మపేట, ఆగస్టు 8(నినాదం):** మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామానికి చెంది న బాల రామారావు ఇటీవల రోడ్డు ప్రమా దంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసు కుంటుం డగా ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పరామర్శించారు. అనంతరం నాయుడు పేట గ్రామంలో కూచిపూడి శ్రీనివాసరావు కుమారుడి రిసెప్షన్ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, పసుమర్తి రాంబద్రం, సాయిల రామారావు, దొడ్డ నాగేశ్వరరావు, లంక కృష్ణయ్య, మట్టా స్టాలిన్, దొడ్డ మాధవరావు, బాల భాస్కర్ రావు, నాగబాబు, బాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నార్ల సురేష్ ని సన్మానించిన నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ

**అల్వాల్, ఆగస్టు8 (నినాదం న్యూస్) :** సామాజిక సేవా కార్యక్రమం లో గత 22 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న నార్ల సురేష్ డాక్టరేట్ పొందడం ఎంతో సంతోషకరంగా ఉందని ఆలయ కమిటీ తెలిపారు. మచ్చ బొల్లారం డివిజన్లోని నల్ల పోచమ్మ దేవస్థానంలో వరలక్ష్మి దేవి వ్రతం ఘనంగా జరిపారు. ఈ పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ గ్రహీత నర్ల సురేష్ ని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నార్ల సురేష్ కి ఘనంగా సన్మానించారు . నార్ల సురేష్ మాట్లాడుతూ వరాలిచ్చే తల్లి వరలక్ష్మి దేవి అని హిందువులు ప్రతి ఏటా శ్రావణమాసంలో శుక్ల పౌర్ణమి కి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మి వ్రతం చేయడం ఆనవాయితీ ఈ మాసంలో వ్రతాన్ని ఆచరిస్తే అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జితేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ పొందిన నార్ల సురేష్ ని సన్మానించుకోవడం సంతోషాన్నిచ్చిందని మునుముందు ఇంకా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ముదిరాజ్, రవీందర్ ముదిరాజ్ ,మనోజ్, రాజేష్,



నాగేష్, అశోక్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA HOUSING FINANCE
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015
www.hindujahousingfinanace.com
CIN U65922TN2015PLC10093

అనుబంధము IV | స్వాధీనతా ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL)** వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు దిగువ తెలిపిన రుణగ్రహీతలకు/ హామీదారులకు డిమాండ్ నోటీసును జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్, 2002 లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించదమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియూ, ఒకవేళ జరిపినట్లయితే HHFL వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారుల పేరు / LAN నెం. | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనతా తేదీ |
|---|---|---|---|
| 1 | **1. శ్రీ ఒడ్డే నర్సయ్య ...రుణగ్రహీత 2. శ్రీమతి ఒడ్డే లక్ష్మి ...సహ-రుణగ్రహీత** ఇ.నెం. 15-85, ఒడ్డే కాలనీ, సిద్దిపేట రోడ్, ముస్తాబాద్, కరీంనగర్, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 505404. **మరియు శ్రీ ఒడ్డే నర్సయ్య, శ్రీమతి ఒడ్డే లక్ష్మి,** సర్వే నెం. 998/1001 ప్లాట్ నెం. 282, ఇ.నెం: 5-35/సి1, ఇంద్రమ్మ కాలనీ, ముస్తాబాద్, సిద్దిపేట తెలంగాణ, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 505404. **రుణ ఖాతా నెం.లు. AP/WGL/SDPH/A000000254** | 10.05.2025 రూ. 11,89,679/- (రూపాయలు పదకొండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 06.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం & సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, ముస్తాబాద్ గ్రామ పంచాయతీ పరిధిలో మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా, ముస్తాబాద్ మండలం & ఇందిరమ్మ కాలనీ గ్రామం వద్ద గల ప్లాట్ నెం. 282 మరియు సర్వే నెం. 998 & 1001లో 101.17 చ.మీ.లకు సమానమైన 121 చ.గ.ల మొత్తం విస్తీర్ణము (ప్లింత్ ఏరియా 1089 చ.అ.లు) ఖాళీ స్థలంతో గ్రామ పంచాయతీ నెం. 5-35/సి1 గల ఎఆర్సిసి భవనము. **సరిహద్దులు: తూర్పు:** ఒడ్డే లత యొక్క ఖాళీ స్థలం, **పడమర:** 18' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** 18' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** సూర యెల్లయ్య ఖాళీ ప్రదేశము. | | |
| 2 | **1. శ్రీ సల్వాజీ సతీష్ రావు ...రుణగ్రహీత 2. శ్రీమతి సల్వాజీ సరోజిన ...సహ రుణగ్రహీత,** 6-76, నగునూర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా-505415 **మరియు శ్రీ సల్వాజీ సతీష్ రావు, శ్రీమతి సల్వాజీ సరోజిన,** ఇ.నెం. 6-4-124, శివాజీ నగర్, కరీంనగర్ 505001, శివాజీ నగర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505001 **రుణ ఖాతా నెం.లు. AP/WGL/KRNR/A000000822** | 10.05.2025 రూ. 10,00,618/- (రూపాయలు పది లక్షల ఆరు వందల పద్దెనిమిది మాత్రమే) | 05.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా అధికార పరిధిలో మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శివాజీనగర్ టౌన్ లొకాలిటీ వద్ద గల 149.72 చ.గ.లు లేదా 125.21 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము, 616.00 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియుండి డోర్ నెం. 6-4-124 గల ఆర్సిసి రూఫ్డ్ ఇల్లు. **సరిహద్దులు: తూర్పు:** ఎస్. రాజేశ్వర్ రావు యొక్క ఖాళీ స్థలం, **పడమర:** ఇ. శంకరాచారి యొక్క ఇల్లు, **ఉత్తరం:** పడాల రాములు ఖాళీ స్థలం, **దక్షిణం:** 50 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 3 | **1. శ్రీ చెక్కబండి విద్యా సాగర్ రెడ్డి ...రుణగ్రహీత 2. శ్రీమతి చెక్కబండి రాణి ...సహ-రుణగ్రహీత** ఇ.నెం. 2-46/15, కూచనపల్లె, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505467 **మరియు శ్రీ చెక్కబండి విద్యా సాగర్ రెడ్డి, శ్రీమతి చెక్కబండి రాణి,** ఇ.నెం. 2-46ఎ1, కూచనపల్లె, హుస్నాబాద్, కరీంనగర్, 505467., కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505467. **రుణ ఖాతా నెం.లు. AP/WGL/KRNR/A000000748** | 10.05.2025 రూ. 15,56,208/- (రూపాయలు పదిహేను లక్షల యాభై ఆరు వేల రెండు వందల ఎనిమిది మాత్రమే) | 06.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మండలం, కూచనపల్లె గ్రామ & గ్రామపంచాయతీ వద్ద గల 784 చ.అ.ల ఆర్సిసి ప్లింత్ ఏరియా సర్వే నెం. 4358/2లో 280.00 చ.గ.ల లేదా 234.08 చ.మీ.ల విస్తీర్ణము గల భూమిలో ఇ.నెం. 2-46ఎ1 గల ఆర్సిసి గృహము యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** పందిల్ల - రేగొండ (పి.ఆర్) రోడ్, **పడమర:** చెక్కబండి మల్లా రెడ్డి ఇల్లు, **ఉత్తరం:** చెక్కబండి మణెమ్మ ఖాళీ స్థలం, **దక్షిణం:** చెక్కబండి మణెమ్మ ఖాళీ స్థలం. | | |
| 4 | **1. శ్రీ దాసరి శ్రీనివాస్ ...రుణగ్రహీత 2. శ్రీ దాసరి మీనాక్షి ...సహ-రుణగ్రహీత,** ఇ.నెం. 6-6-887/ఎ, అంబేద్కర్ నగర్, కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. **రుణ ఖాతా నెం.లు. AP/WGL/KRNR/A000000516 & AP/WGL/KRNR/A000000818** | 10.05.2025, రూ. 22,18,329/- (రూపాయలు ఇరవై రెండు లక్షల పద్దెనిమిది వేల మూడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) | 05.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ ప్రాపర్ యొక్క అంబేద్కర్ నగర్ లొకాలిటీ వద్ద గల 121.27 చ.గ.లు లేదా 101.86 చ.మీ.ల మొత్తం విస్తీర్ణముతో డోర్ నెం. 6-6-846 (పాత) 6-6-887/ఎ (కొత్త) గల గృహము యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 10 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** అమ్మకందారు యొక్క ఇంటి నెం: 6-6-887 మరియు మిగిలిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** మూల మాలతి యొక్క ఇంటి నెం: 6-6-886, **దక్షిణం:** అమ్మకందారు యొక్క ఇంటి నెం: 6-6-887 మరియు మిగిలిన ఖాళీ స్థలం. | | |
| 5 | **1. శ్రీ శ్రీనివాస్ కావలి ...రుణగ్రహీత 2. శ్రీమతి దొర సాయమ్మ ...సహ-రుణగ్రహీత 3. శ్రీమతి కావలి పద్మ ...సహ-రుణగ్రహీత-2,** 9-5-22/10/బి/1, వెంకట్రావు నగర్, వెంకట్రావు నగర్, సెమీ అర్బన్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా- 505301. **రుణ ఖాతా నెం.లు. AP/KRM/VMLD/A000000238** | 10.05.2025, రూ. 24,25,404/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల నాలుగు మాత్రమే) | 06.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం & సిరిసిల్ల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం & మున్సిపల్ కౌన్సిల్ పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల టౌన్ & మండలం & నెహ్రూనగర్/ సాయినగర్ వద్ద గల ప్లాట్ నెం. 2/సి & సర్వే నెం. 720లో జిఎఫ్ 823.05 చ.అ.లు & ఎఫ్ఎఫ్ 823.05 చ.అ.ల ప్లింత్ ఏరియాతో 90.71 చ.మీ.లకు సమానమైన మొత్తం 108.5 చ.గ.ల విస్తీర్ణము, ఖాళీ స్థలంతో మున్సిపల్ నెం. 9-5-22/10/బి/1 గల ఎఆర్సిసి భవనము. **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల ప్లాటు, **పడమర:** 100' రోడ్డు, **ఉత్తరం:** పి. తిరుపతి ప్లాట్, **దక్షిణం:** నారాయణ ప్లాట్. | | |
| 6 | **1. శ్రీ మల్లారం ప్రశాంత్ ...రుణగ్రహీత 2. శ్రీమతి మల్లారం రేణుక ...సహ-రుణగ్రహీత,** ఇ.నెం. 3-1/1, మల్లారం, వేములవాడ, మల్లారం, హనుమాన్ టెంపుల్ దగ్గర, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా - 505403 **మరియు శ్రీ మల్లారం ప్రశాంత్, శ్రీమతి మల్లారం రేణుక,** ఇ.నెం 3-1, మల్లారం, వేములవాడ, రాజన్న సిరిసిల్ల, వేములవాడ, అర్బన్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 505403, **రుణ ఖాతా నెం.లు. AP/WGL/SDPH/A000000225** | 25.04.2025 రూ. 9,76,093/- (రూపాయలు తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల తొంభై మూడు మాత్రమే) | 07.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** రాజన్న సిరిసిల్ల జిల్లా (టిఎస్), కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మల్లారం జిపి పరిధిలో రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం, మల్లారం గ్రామం వద్ద గల దిగువ సరిహద్దులతో ఆర్సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 492.56 చ.అ.లు, 129.83 చ.గ.లు (108.55 చ.మీ.లకు) సమానమైన విస్తీర్ణము గల ఆర్సిసి రూఫ్ ఇంటి నెం. 3-1. **సరిహద్దులు: తూర్పు:** సిసి రోడ్డు, **పడమర:** మల్లారం లచ్చయ్య యొక్క ఖాళీ స్థలంతో ఇల్లు, **ఉత్తరం:** మల్లారం లచ్చయ్య ఖాళీ స్థలం, **దక్షిణం:** మల్లారం లక్ష్మీరాజం ఖాళీ స్థలంతో ఇల్లు. | | |
| 7 | **1. శ్రీ అబ్దుల్లా బిన్ సయీద్ ...రుణగ్రహీత 2. శ్రీ అబ్దుల్లా బిన్ ముబారక్ ...సహ-రుణగ్రహీత 3. మిస్ అబ్దుల్లా ఫౌజియా .....సహ-రుణగ్రహీత-2,** ఇ.నెం. 12-3-122/3, ఖాదిర్పుర, సిద్దిపేట తెలంగాణ -502103, సిద్దిపేట తెలంగాణ, రిజిస్ట్రేషన్ ఆఫీస్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా-502103 **మరియు శ్రీ అబ్దుల్లా బిన్ సయీద్, శ్రీ అబ్దుల్లా బిన్ ముబారక్, మిస్ అబ్దుల్లా ఫౌజియా,** ఇ.నెం: 12-3-77/ఎ హాస్టల్ ప్రాంతం, సిద్దిపేట, తెలంగాణ -502103, సిద్దిపేట్ తెలంగాణ, బిసి హాస్పిటల్ దగ్గర, రూరల్, సిద్దిపేట, తెలంగాణ, ఇండియా- 502103. **రుణ ఖాతా నెం.లు. AP/WGL/SDPH/A000000074** | 10.05.2025 రూ. 26,53,678/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల యాభై మూడు వేల ఆరు వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) | 07.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** సిద్దిపేట జిల్లా, బిసి హాస్పిటల్ దగ్గర, హాస్టల్ ఏరియా వద్ద గల ఆర్సిసి ప్లింత్ ఏరియా 136 చ.గ.లు లేదా 131.63 చ.గ.ల మొత్తం విస్తీర్ణము, డోర్ నెం. 12-3-77/ఎ గల గృహము యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 18 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** అఫ్జల్ ఖాళీ స్థలం, **ఉత్తరం:** సౌద్ బిన్ ముబారక్ ఇల్లు మరియు ఖాళీస్థలం, **దక్షిణం:** సిద్దిక్ ముబారక్ ఇల్లు. | | |
| 8 | **1. శ్రీ సారంపల్లి అంజయ్య ...రుణగ్రహీత 2. శ్రీమతి సారంపల్లి అనిత ...సహ-రుణగ్రహీత,** 7-50, కౌరుపాక, బోయిన్పల్లి, రూరల్, బోయిన్పల్లె, తెలంగాణ, ఇండియా- 505402 **మరియు శ్రీ సారంపల్లి అంజయ్య, శ్రీమతి సారంపల్లి అనిత,** ఇ.నెం. 10-23, ప్లాట్ నెం: 923 సర్వే నెం: 326 కొదురుపాక, ఆర్&ఆర్ కాలనీ, కరీంనగర్, రూరల్, వేములవాడ, తెలంగాణ, ఇండియా- 505402. **రుణ ఖాతా నెం.లు. AP/WGL/KRNR/A000000804** | 25.04.2025 రూ. 11,08,719/- (రూపాయలు పదకొండు లక్షల ఎనిమిది వేల ఏడు వందల పంతొమ్మిది మాత్రమే) | 07.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** టిఎస్, రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయిన్పల్లి మండలం, కొదురుపాక రెవెన్యూ గ్రామం, కొదురుపాక ఆర్&ఆర్ కాలనీ వద్ద దిగువ సరిహద్దులతో 300.00 చ.అ.ల ఆర్సిసి ప్లింత్ ఏరియా & 202.34 చ.మీ.లకు సమానమైన 242 చ.గ.ల మొత్తం విస్తీర్ణము, సర్వే నెం. 326, ప్లాట్ నెం. 923, ఇ.నెం. 10-23 గల ఖాళీ స్థలంతో ఆర్సిసి రూఫ్డ్ ఇల్లు. **సరిహద్దులు: షెడ్యూలు: తూర్పు:** 924 యొక్క ఖాళీ ప్లాట్, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** ఓపెన్ ప్లాట్ నెం. 922, **దక్షిణం:** రోడ్డు. | | |
| 9 | **1. శ్రీ ముమ్మడి రవి ...రుణగ్రహీత 2. శ్రీ ముమ్మడి లహరి ...సహ రుణగ్రహీత** ఇ.నెం: 15-91/2 మెయిన్ రోడ్ కొడిమెయిల్ జగిత్యాల్ టిఎస్, కొడిమెయిల్, అర్బన్, జగిత్యాల్, తెలంగాణ, ఇండియా- 505501. **రుణ ఖాతా నెం.లు. AP/KRM/JGTL/A000000218 & CO/CPC/CPCO/A000000072** | 10.05.2025, రూ. 18,82,843/- (రూపాయలు పద్దెనిమిది లక్షల ఎనభై రెండు వేల ఎనిమిది వందల నలభై మూడు మాత్రమే) | 06.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు మల్యాల్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో మరియు జగిత్యాల జిల్లా, కొడిమ్యాల మండలం, కొడిమ్యాల శివారు, జిపి వద్ద గల 866.00 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ఆర్సిసి ప్లింత్ ఏరియా 232.00 చ.గ.లు లేదా 193.97 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము, సర్వే నెం. 1001లో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్సిసి రూఫ ఇ.నెం. 15-91/2 గల ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 12 అడుగుల వెడల్పు దారి & అల్లం రాజ్ కుమార్ యొక్క ఖాళీ స్థలం, **పడమర:** అల్లం నర్సయ్య & ఇతరుల ఖాళీ స్థలం, **ఉత్తరం:** గండి పరమేశ్వర్ యొక్క ఇల్లు, **దక్షిణం:** సూరంపేట నుండి కొడిమ్యాల్ రోడ్డు & అల్లం రాజ్ కుమార్ ఖాళీ స్థలం. | | |
| 10 | **1. శ్రీ అజ్మీరా బాబు ....రుణగ్రహీత 2. శ్రీమతి అజ్మీరా చమ్మీ .....సహ రుణగ్రహీత,** ఇ.నెం. 1-70, గోపసముద్రం తండా, నందిపహాడ్, మిర్యాలగూడ, నల్గొండ, తెలంగాణ - 508207. **రుణ ఖాతా నెం.లు. AP-HDB-SRPT-A000000261** | 21.12.2024, రూ. 10,80,002/- (రూపాయలు పది లక్షల ఎనభై వేల రెండు మాత్రమే | 05.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** నల్గొండ జిల్లా మరియు మిర్యాలగూడ మండలం, గోపసముద్రం తండా గ్రామం వద్ద గల 520.00 చ.గ.ల విస్తీర్ణము గల స్థలం, ఇ.నెం. 1-70 గల గృహము యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ఎ. ఫాథియా యొక్క స్థలం, **దక్షిణం:** ఆర్. చెన్ని యొక్క ఇల్లు, **తూర్పు:** ఎ. మాత్య యొక్క ఇల్లు, **పడమర:** ఎ. చిన్న యొక్క స్థలం | | |
| 11 | **1. శ్రీ మల్లేష్ పోశన్న పర్లపల్లి ...రుణగ్రహీత 2. శ్రీమతి సుధారాణి పర్లపల్లి (సహ-రుణగ్రహీత)** ఫ్లాట్ నెం 807, 8వ అంతస్తు, వివేకా, వివేకానంద్ CHS LTD, గోరెగాన్, మెట్రో, ముంబై, మహారాష్ట్ర, ఇండియా- 400104. **మరియు శ్రీ మల్లేష్ పోశన్న పర్లపల్లి, శ్రీమతి సుధారాణి పర్లపల్లి** సర్వే నెం. 1134 ప్లాట్ నెం 50 రాంనగర్, రాంనగర్ కరీంనగర్, అర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా- 505001. **రుణ ఖాతా నెం.లు. AP/WGL/KRNR/A000000717** | 10.05.2025 రూ. 13,12,279/- (రూపాయలు పదమూడు లక్షల పన్నెండు వేల రెండు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | 08.08.2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ. (స్థిరాస్తి):** కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా పరిధిలో మరియు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కరీంనగర్ టౌన్, రాంనగర్ లొకాలిటీ వద్ద గల సర్వే నెం. 1134లో ప్లాట్ నెం. 50 (భాగము)లో 121.00 చ.గ.లు లేదా 101.00 చ.మీ.ల విస్తీర్ణము, 935.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గల మొదటి అంతస్తు, 935.00 ప్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న కొత్తగా నిర్మించిన ఆర్సిసి రూఫ్ గల పాక్షికంగా పూర్తి అయిన ఇల్లు (ఇంటి నెంబర్ కేటాయించ లేదు). **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం. 48, **పడమర:** 50 అడుగుల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** పర్లపల్లి రమేష్ ప్లాట్ నెం. 50 (భాగం), **దక్షిణం:** ప్లాట్ నెం.51పై ఎ. నిర్మల యొక్క ఇంటి నెం. 10-1-169/1. | | |

**ప్రదేశము: తెలంగాణ, తేది: 09.08.2025** **(అధీకృత అధికారి) హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**


# అట్టహాసంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు



**అల్వాల్, ఆగస్టు 8( నినాదం న్యూస్) :** ఆనంద్ బాగ్ వెంకటే శ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు యజ్ఞం. సుదర్శన్ యాగం. మహా పూర్ణాహుతి. శిఖర సంప్రోక్షణ. చక్రస్థానం ప్రధాన అర్చకులు తులసి వెంకటరమణాచార్యులు. వేద పండి తులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో రవీందర్ రెడ్డి కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ నాయకులు లక్ష్మీకాంతరెడ్డి వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, గుండా నిరంజన్ డివిజన్ అధ్యక్షులు సంపత్ గౌడ్ వైనాల ప్రవీణ్ వినోద్ యాదవ్ సత్యమూర్తి, మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ సంతోష్ రాందాస్ ముదిరాజ్ బాబు సత్యనారాయణ ఆలయ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు సానాది శంకర్ కుమార్ గణేష్ సురేష్ సింగ్, చారి, ఇస్తారీ, దేవేందర్ బ్రహ్మయ్య, బాలరాజు యాదవ్ యాదగిరి రాము తదితరులు పాల్గొన్నారు

## త్వరగా కోలుకోవాలి.. ప్రజల్లోకి రావాలి : మంత్రి సీతక్క

**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం):** మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కాలికి గాయంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంత్రి ధనసరి సీతక్క గురువారం పరామర్శించారు. అసుపత్రికి చేరుకున్న మంత్రి సీతక్క, అక్కడి వైద్యులితో మాట్లాడి ప్రేమ్సాగర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే ఆయన పూర్తిగా కోలుకొని, మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి ప్రజాసేవలో చేరాలని ఆకాంక్షించారు.



## మేళ్లచేర్వు మండలం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నిక

### మండల అధ్యక్షులు గా కొమ్ము మహేష్

**హుజూర్ నగర్, ఆగస్టు8 (నినాదం) :** తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆమోదం మేరకు తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా కమిటీ తీర్మాణం మేరకు శుక్రవారం నాడు టి.జే.ఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు షేక్ సైదా అధ్యక్షతన మేళ్లచేర్వు మండల అధ్యక్షులు గా కొమ్ము మహేష్ ను నియమిస్తూ హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రం లోని జిల్లా కమిటీ ప్రెస్ క్లబ్ నందు ఉత్తర్వుల ప్రతిని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా షేక్ సైదా మాట్లాడుతూ మేళ్లచేర్వు మండలంలో టీజేఏ జర్నలిస్ట్ కమిటీలను వేయాలని,యూనియన్ కి సహకరిస్తూ యూనియన్ సమావేశాలకు హాజరవుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని జర్నలిస్ట్ ల ఎదుగుదల కు పాటుపడాలన్నారు. అనంతరం టి.జే.ఏ మేళ్లచేర్వు మండల నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో టీజేఏ మేళ్లచేర్వు మండల అధ్యక్షుడిగా నియమించిన సూర్యాపేట జిల్లా కమిటీ అధ్యక్షులు షేక్ సైదా కు, టీజేఏ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ కు టీజేఏ అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు కు,వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్



కర్ రాజేందర్ నాథ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్, సూర్యాపేట జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొల్లోజు నాగేంద్ర చారి, బయ్యారపు రవీంద్ర హుజూర్ నగర్ మండల అధ్యక్షులు కొండమీది నరసింహారావు పాల్గొన్నారు.

## అగ్నిపథ్, ఎన్ఎస్సీజీడీ పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థులకు ఉచిత గ్రౌండ్ శిక్షణ

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు8(నినాదం) :** అగ్నిపథ్, ఎన్.ఎస్.సి.జి.డి పరీక్షల్లో పాసైన జిల్లా అభ్యర్థు లకు ఉచిత గ్రౌండ్ శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష శుక్రవారం ఒక ప్రకట నలో తెలిపారు.జిల్లాలో అగ్నిపథ్,ఎస్ ఎస్ సి జి డి ఎగ్జామ్ పాస్ అయిన అభ్యర్థులకు ఆగస్టు 10 నుండి ఉచిత గ్రౌండ్ శిక్షణ ఇవ్వను న్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ శిక్షణలో భాగంగా అభ్యర్థులకు ఉచిత భోజనం,వసతి సౌకర్యాలు కల్పిస్తామని, 45 రోజులపాటు శిక్షణ ఉంటుందని అన్నారు.ల్లా అగ్నిపథ్ అభ్యర్థులకు 1600 మీటర్ల పరుగు పందానికి, ఎస్.ఎస్.సి.జిడి అభ్యర్థులకు 5 కిలోమీటర్ల పరుగు పందానికి సంబంధించిన శిక్షణ ఉంటుందని,ఈ శిక్షణ తీసుకున్న అభ్యర్థులు ఆర్మీ ఎస్.ఎస్.సి.జి.డి ఫిజికల్ టెస్ట్ లో పాసై మిలిటరీ పారామిలిటరీ ఫోర్సెస్ లోకి వెళ్లాలనేది లక్ష్యమని,ఈ శిక్షణ జిల్లాకు చెందిన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని మరిన్ని వివరాలకు 9949725997-8333044460 నెంబర్ లో నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజ సమస్యలు పరిష్కరించుటలో ముందుంటా

### తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య



**గోదావరిఖని అగస్ట్8 (నినాదం):** రామగిరి, ఆగస్టు 8. కష్టసుఖాల్లో ప్రజలతో మమేకమై వారి బాగోగులు చూసుకోవడమే తమ లక్ష్యం అని రామగిరి మండలం ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగ రాజు అన్నారు. ఈ మేరకు బుధవారం గ్రామంలోని రాంనగర్ లో బోరు మోటర్ పూర్తిగా కాలిపో వడంతో గ్రామస్తులు లావణ్య నాగరాజు ను కాలిపోయిన మోటార్స్ స్థానంలో నూతన మోటారు కొనివ్వాలని కోరడంతో నూతన మోటర్ తీసుకువచ్చి బిగింప చేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ ఏ రాత్రైనా పగలైనా విషయం తెలిస్తే వారిని ఆదుకునే బాధ్యత మాపై ఉందని అన్నారు. గ్రామ ప్రజలకు సేవ చేయడం మహా పుణ్యమని పేర్కొన్నారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉన్నచో తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. మోటార్ బిగించి నీటి సమస్యను తీర్చిన రామగిరి లావణ్య నాగరాజు లకు ఆ వాడ ప్రజలు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ప్రజలు పాల్గొన్నారు.

తెయూ పరిధిలోకి నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల

## డిగ్రీ, పీజీ కళాశాలలను తీసుకురావాలి

రిజిస్ట్రార్‌కు పిడిఎస్‌యూ వినతి




**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం) :** తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోకి నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న డిగ్రీ పీజీ కళాశాలలు తీసుకురావాలని పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కి పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల డిగ్రీ పీజీ విద్యార్థులు సర్టిఫికెట్లు ఇతర అవసరాలకోసం కాకతీయ యూనివర్సిటీ కి 200 కిలోమీటర్లకు పైగా వెళ్లవలసి వస్తుందని , పని కాకపోతే అక్కడే ఉండడానికి అనేక ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని, రెండు జిల్లాలకు తెలంగాణ యూనివర్సిటీ 100 కిలోమీటర్ల లోపు ఉంటుందని, మిగతా ఇంజనీరింగ్ కోర్సులు లతో పాటు యూనివర్సిటీ పరిధిని విస్తరించాలని కోరారు, తెయూ పరిధిలో ఉన్న డిగ్రీ పీజీ కోర్స్ ల ఫీజులను తగ్గించాలని , ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేయాలని, కోర్సు ఫీజుకు తగ్గట్టుగా ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ నాయకులు ప్రిన్స్,దేవిక, రాకేష్,లహరి, రాజేష్,వంశీ పాల్గొన్నారు.

ఇందూర్ ఫుట్‌బాల్ టోర్నమెంట్

## ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్‌పాల్



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం):** ఇందూర్ ఫుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో నగరంలోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో శుక్రవారం నిర్వహించిన ఫుట్ బాల్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూర్ జిల్లా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులకు పెట్టింది పేరన్నారు. క్రీడాలను ప్రోత్సాహించడం వల్ల విద్యార్థులు మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారన్నారు. జిల్లా కేంద్రంలో క్రీడాకారులకు సరైన సౌకర్యాలతో కూడిన మినీ స్టేడియం కావాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. త్వరలో స్టేడియం నిర్మాణం జరిగేలా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాల పట్ల ప్రత్యేక ద్రుష్టి పెట్టి క్రీడాకారులకు మౌలిక సౌకర్యాలతో పాటు కోచ్ లను నియమించాల న్నారు. ఇందూర్ బిడ్డలు జాతీయ, అంతర్జాతీయ, ఓలంపిక్స్ స్థాయిలో రానించి ఇందూర్ జిల్లాకు మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అందుకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 35 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎర్రం సుదీర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మినారాయణ, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సినీ అభిమానులు సేవా కార్యక్రమాల్లోనూ ముందుండాలి

రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన మాజీ ఏసిపి గణేష్



**ఖమ్మం,ఆగష్టు 08(నినాదం):** సినీ హీరోలపై అభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ వారి పేరు మీద పలు సేవా కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందని మాజీ ఏసీబీ గణేష్ అన్నారు. శుక్రవారం సినీ హీరో మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్త దాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ఏసీపీ గణేష్ , కూరపాటి ప్రదీప్ హాజరయ్యారు. జిల్లా గౌరవ అధ్యక్షులు తోట రంగారావు మాట్లాడుతూ రక్త దానం చేసిన అభిమా నులకు ధన్యవాదములు తెలిపారు. జిల్లా అధ్యక్షులు దేవభక్తిని కిషోర్ బాబు మాట్లా డుతూ మహేష్ బాబు మాకు అప్ప చెప్పిన బాధ్యతలు ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా నగర కమిటీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నాం నగర అధ్యక్షులు మునగాల బాలు మాట్లాడుతూ మహేష్ బాబు జన్మదినం సందర్భంగా తోట దమయంతి ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు చీరాల పంపిణి మధ్యాహ్నం 12గంటలకు గవర్నమెంట్ హాస్పిటల్ లో అన్నదానం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమం లో నగర కన్వీనర్ పులిపాటి సంపత్ కుమార్ ఉపాధ్యక్షులు బుర్రి మోహనరావు,జిల్లా ఉపాధ్యక్షులు గురుమూర్తి, వెంకన్న, సహాయ కార్యదర్శి గౌతమ్, నంద్యాల నర్సింహారావు, సుధాకర్, యాసం శివ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలి

జిల్లా ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి

ఖమ్మం జిల్లా ఆసుపత్రులపై అభివృద్ధి సొసైటీ సమావేశం నిర్వహించిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు08(నినాదం):** ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ సుడా క్రింద జిల్లా ఆసుపత్రిలో 13 అభివృద్ధి పనులు 25 కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. 23 కోట్ల 75 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ బ్లాక్ పెండింగ్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉపయోగపడే యంత్రాల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందించాలని, అవసరమైన నిధులను తప్పనిసరిగా మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం ఆసుపత్రి నందు పేషెంట్లకు ఉపయోగపడే విధంగా టాయిలెట్స్ మరమ్మత్తు పనులను వేగంగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న యంత్రాలు, వాటి ప్రస్తుత స్థితి గతులపై రిపోర్ట్ తయారు చేయాలని, మరమ్మత్తుకు గురైన యంత్రాలను బాగు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రికి అవసరమైన ఇన్ ఫ్రా సౌకర్యాలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని అన్నారు.ప్రజలలో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించేందుకు ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చాలా కీలకమని, మన ఆసుపత్రికి కార్పొరేట్ లుక్ తీసుకుని రావాలని అన్నారు. ఆసుపత్రి అంతర్గతంగా సిసి రోడ్ల నిర్మాణం చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని, డి.ఎం.ఎఫ్.టి. లేదా ఇతర నిధుల నుంచి మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వివిధ విభాగాల అధిపతులు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను

## తనిఖీచేసిన కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు08(నినాదం):** కలెక్టరేట్ ఆవరణలోని ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా జిల్లా కలెక్టర్ ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసి, గోడౌన్ రూం సీల్ ను పరిశీలించి, గోడౌన్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని ఆర్.అండ్ బి. అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా, గోడలలో నీరు ఇంకకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరాల పని తీరును పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి భద్రతా సిబ్బంది షిఫ్టుల వారీగా చేస్తున్న డ్యూటీలో ఖచ్చితంగా సమయపాలన పాటించాలని, భద్రతా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఏం. ఏ. రాజు, డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఈఈ లలిత, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

## గనుల్లో రక్షణ కొరకు సైంటిఫిక్ స్టడీ నిర్వహించాలి

రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలి

సింగరేణి ఉన్నత అధికారులు




**మణుగూరు ఆగస్టు 8 (నినాదం):** సింగరేణి కాలరీస్ గనుల్లో రక్షణ కొరకు సైంటిఫిక్ విధానాలను స్టడీ చేసి రక్షణతో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ ఉన్నత అధికారులు స్పష్టం చేశారు. శుక్రవారం మణుగూరు సింగరేణి కాలరీస్ కి చెందిన ఇల్లందు గెస్ట్ హౌస్ లో జరిగిన 18వ ఏరియా లెవెల్ త్రైపక్షిక రక్షణ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం సింగరేణి డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన నిర్వహించి సింగరేణిలో విధులు నిర్వహిస్తూ అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. అనంతరం రక్షణతో కూడిన ప్రతిజ్ఞతో సమావేశం ప్రారంభమైంది. సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉమేష్ యం సావర్కర్ ప్రసంగిస్తూ సింగరేణి కార్మికుల రక్షణ కోసం ప్రతి సంవత్సరం తప్పకుండా ఒక్కసారైనా రక్షణ సమావేశాలు నిర్మించాలని ఆయన సూచించారు. దేశంలో అత్యధిక ఉత్పత్తి అనగా సంవత్సరానికి 10 మిలియన్ల టన్నులు బొగ్గు ఉత్పత్తి సాధించడం పీకే ఓసి కే దక్కిందని అభినంది నియం తెలిపారు. మరింత రక్షణ కోసం కార్మికులు సైంటిఫిక్ స్టడీ నిర్వహించి రక్షణ పై ఉద్యోగులకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అలాగే కాంట్రాక్టర్లు మేనేజ్మెంట్ కు మధ్యలో సమాచార వ్యవస్థను మెరుగుపరచుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. రాత్రుల్లో సమయాల్లో లైటింగ్ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు సింగరేణి కార్మికులతో పాటు ఓబీలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు రక్షణ మరియు కాంట్రాక్టు కార్మికులు వేతనాలు చెల్లింపులు క్రమబద్ధంగా జరగాలని ఆయన సూచించారు. అనంతరం డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 2024 25 సంవత్సరంలో మణుగూరు ఏరియాలో 100% బొగ్గు ఉత్పత్తి సాధించినందుకు ఉద్యోగులందరికీ ముందుగా అభినందనలు తెలియజేశారు. ప్రతి ఉద్యోగి తప్పనిసరిగా తన రక్షణ పట్ల తానే బాధ్యత వహించవలసిందిగా కోరారు. ఎక్కువ శాతం ప్రమాదాలు నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని అలాగే మైనింగ్ యాక్సిడెంట్ కంటే రోడ్ యాక్సిడెంట్ ద్వారా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అని పేర్కొన్నారు. ఉద్యోగులు రక్షణ సూత్రాలు పాటించాలని దానికోసం సింగరేణి సంస్థ ఎంత ఖర్చైనా నిధులను హెచ్చిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే కోల్ ఇండియా కంటే సింగరేణి బొగ్గు గనుల ధరలు ఎక్కువగా ఉండటం వలన వినియోగదారులు సింగరేణి బొగ్గును కొనడానికి వెనకంజు వేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఉద్యోగి తప్పకుండా వృత్తి నైపుణ్యత శిక్షణ తీసుకొని పనిలో సామర్థ్యం పెంచుకోవాలని ఆయన సూచించారు. 2025 26 సంవత్సరానికి గాను 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించుటకు ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేయాలని అని పిలుపునిచ్చారు. అనంతరం మణుగూరు జీఎం దుర్గం రామచందర్ ప్రసంగిస్తూ ఏరియాలో ఉత్పత్తి ఉత్పాధిగతతో పాటు రక్షణ పట్ల పని ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాద రైతు ఉత్పత్తి కొరకు పటిష్టంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం శ్రీనివాస్ ఆచారి బి కే ఓ సి డి లక్ష్మీపతి గౌడ్ పాల్గొన్నారు.

# ధర్మస్థలి ఘటనలపై న్యాయ విచారణ జరిపించాలి

కారకులను కఠినంగా శిక్షించాలి

ఎన్ఎస్ఐడబ్ల్యూ ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం




**ఖమ్మం ప్రతినిధి (నినాదం):** కర్ణాటక రాష్ట్రంలోని ధర్మస్థలిలో జరిగిన అమానవీయ ఘటనలు, హత్యలపై కేంద్ర దర్యాప్తు సంస్థతో –విచారణ జరిపించాలని ఎన్ఎస్ఐడబ్ల్యూ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు – డిమాండ్ చేశారు. మతం మాటున మారణ హోమం జరుగుతుందని ధర్మస్థలి హత్యలపై సమగ్ర విచారణ జరిపించాలని –డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. పోటు కళావతి అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ ధర్మస్థలిలో అనేక మంది అమాయకుల ప్రాణాలను, మానాలను బలిగొన్నారని వారు ఆరోపించారు. మతం పేరుతో సుదీర్ఘ కాలం పాటు హత్యలు జరిగాయని ఇందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో మతం పేరుతో ప్రజల మధ్య విభజన తీసుకు రావడమే కాకుండా మతాన్ని అడ్డుపెట్టుకుని ఆగడాలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు. దీని వెనక ఉన్న ఏ స్థాయిలో ఉన్న వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఏపూరి లతాదేవి, – నాయకులు సిహెచ్ సీతామహాలక్ష్మి, ఏఐవైఎఫ్ నాయకులు నానబాల రామకృష్ణ, మద్దోజు శ్రవణ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇటికాల రామకృష్ణ, ఏఐటియుసి నాయకులు లక్ష్మి నారాయణ, ఐద్వా బాధ్యులు బండి పద్మ, మెరుగు రమణ, మాచర్ల లక్ష్మి, పెవోడబ్ల్యూ బాధ్యులు గోకినేపల్లి లలిత, బి. ఝాన్సీ, పి. లక్ష్మి, పిడిఎస్యు నాయకులు వెంకటేష్, యశ్వంత్, డివైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, నాయకులు చింతల రమేష్, సుభాష్ రెడ్డి, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఖమ్మం జిల్లా ప్రజలకు మంత్రి పొంగులేటి

## రాఖీ పండుగ శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి (నినాదం):** సోదరసోదరీ మణుల మధ్య బంధాన్ని మరింత బలపరిచే రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ సోదర సోదరీమణుల మధ్య స్నేహం, ప్రేమ, పరస్పర రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ విలువలు, ఆప్యాయతలు పెంపొం దించే ఈ పండుగ అందరికీ ఆనందం అందించాలని ఆకాంక్షించారు.

# ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుల ఏకగ్రీవం

సభ్యులుగా కే.రామ్ నారాయణ, నలజాల వెంకటరావు

జెడ్పిలో కన్నుల పండువగా నామినేషన్లు, ఎన్నికల పర్వం



**ఖమ్మం ప్రతినిధి (నినాదం):** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నిక గురువారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో ఏకగ్రీవంగా జరిగింది. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే (ఐ జే యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ , యూనియన్ సీనియర్ నాయకులు, ఆంధ్రజ్యోతి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో శుక్రవారం జరిగిన నామినేషన్ల కార్యక్రమంలో జిల్లా నుండి రెండు నామినేషన్లు దాఖలు కావడంతో ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఐజేయు నూతన సభ్యులను జెడ్పీ మీటింగ్ హాల్లో జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభా కార్యక్రమంలో సంఘ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్య లో పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ గారు మాట్లాడుతూ తమను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంఘాన్ని బలోపేతం చేయడం కోసం మరింతగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఐజేయు నూతన సభ్యులు నలజాల వెంకటరావు మాట్లాడుతూ జాతీయ కౌన్సిల్లో తనకు అవకాశం కలిగించడం పట్ల జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ నిర్మాణం కోసం, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జాతీయస్థాయిలో తన వాని వినిపిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైస పాపారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి జనతా శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల భూపాల్, పసునూరి మహేందర్, జిల్లా ఉపాధ్యక్షులు, ఖమ్మం జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఖమ్మం సిటీ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాసరావు, నంచర్ల జనార్ధన చారి , కోశాధికారి ఏలూరీ వేణుగోపాలరావు, వేదగిరి శ్రీనివాసరావు, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యద ర్శులు నామ పురుషోత్తం, శీలం శ్రీనివాస్, కోశాధికారి కళ్యాణ్, జిల్లా ఉపాధ్యక్షులు మోటపోతుల బాబురావు, డిడి రమేష్, రాజారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ పసుపులేటి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఆలస్యం అప్పారావు, చెరుకూరి గోపాలరావు, మేడి రమేష్, డెస్క్ జర్నలిస్టు నాయకులు పోటు శ్రీనివాస్, గోసుల నాగేశ్వరరావు, సాక్షి రామారావు, ఉపేందర్, సుమన్ టీవీ ఉమ్మడి జిల్లా బ్యూరో రామకృష్ణ, ఖమ్మం టీవీ శ్రీనివాస్, ఆంధ్రజ్యోతి నాగేశ్వరరావు, కుమార్, ఫోటో జర్నలిస్టు రవి తదితరులు పాల్గొన్నారు. ఐజేయు నూతన సభ్యులను శాలువాలతో సత్కరించి బొకేలతో అభినందనలు తెలిపారు.

# పాలస్తీనా ర్యాలీల వెనుక అసలైన అజెండా ఏంటీ?

విదేశీ సంఘటనలపై ర్యాలీలు - స్థానిక సమస్యలపై మౌనం ఎందుకు?

విద్యార్థులను రాజకీయ ఆయుధాలుగా మార్చే ప్రమాదకర దిశ

మానవతా విలువలు కాదు .. ఇది ఓ రాజకీయ నాటకమే

దేశ సేవ అంటే విదేశీ వాదనల కోసం కాదు - దేశ భద్రత కోసమే

బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి (నినాదం):** ఖమ్మం పట్టణంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు, విద్యా సంస్థల యజమానులు, డాక్టర్లు, లాయర్లు, వివిధ సంఘాలవారు కలిసి ఎంతో వైభవంగా పాలస్తీనా మద్దతుతో ఓ మానవతా సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. వీధులు నినాదాలతో మార్మోగాయి, విద్యార్థుల చేతుల్లో జెండాలు, పోస్టర్లు. మానవతా విలువల పేరుతో ఈ మహా ప్రదర్శన జరిగినా, ఇది నిజంగా మానవతా పరమార్థానికేనా? దేశానికి శత్రువుగా ఉన్న వారికి మద్దతు పలికే చర్య అని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రశ్నించారు.

**స్థానిక సమస్యలపై ఎందుకీ మౌనం?**

పాలస్తీనా గురించి మాట్లాడే నాయకులు, ఖమ్మం జిల్లా లోనూ, రాష్ట్రంలోనూ జరుగుతున్న వైద్య దోపిడీపై, డ్రగ్ మాఫియా గుట్టలపై, ప్రభుత్వ వైద్యం పతనంపై ఒక్క మాటైనా మాట్లాడారా? గ్రామీణ యువత డ్రగ్ మాఫియాల బలిగా మారుతున్నప్పుడు – ఎక్కడ ఉంది విద్యార్థి సంఘాల గళం? సొంత సమస్యలపై నోరు విప్పని వారు, విదేశీ ఇష్యూలపై మాత్రమే ఎందుకు నినాదాలు పెడుతున్నారు?

**విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నరా?**

ఈ ర్యాలీలో విద్యార్థులను ప్రైవేట్ స్కూళ్ల నుండి తీసుకురావడం, తల్లిదండ్రుల అనుమతికి భిన్నంగా వారికి జెండాలు పట్టించి ర్యాలీలో నడిపించడం – ఇదెంత దుర్మార్గం? విద్యార్థుల సమయాన్ని రాజకీయ ప్రయోజనాలకోసం తాకట్టు పెట్టడం, ఒక బాధ్యతాయుత సమాజానికి తగినదేనా? బాల్యంలోనే విదేశీ రాజకీయాల్లోకి లాగడం ఎంత ప్రమాదకరమో అంతగా గుర్తించడంలేదు.

**ఇది మానవతా ఉద్యమమా, మత రాజకీయమా?**

ఈ ర్యాలీలకు నాయకత్వం వహించిన పక్షాలు, హమాస్ ఉగ్రవాద దాడులను ఖండించలేక పోయారు. భారతదేశంపై విరోధాన్ని, ప్రధాన మంత్రిపై ద్వేషాన్ని ఎగబెట్టే వేదికగా పాలస్తీనా పేరు ను ఉపయోగించడమేగానీ, నిస్వార్థ మానవతా సంఘీభావం కనిపించలేదు. పాలస్తీనా గతంలో భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న పాకిస్తాన్‌కు మద్దతిచ్చినప్పుడు వీరు ఎక్కడ దాగి ఉన్నారు?

**ఇజ్రాయెల్ మద్దతు మరచిపోలేని స్నేహబంధం..**

1971లో బంగ్లాదేశ్ యుద్ధంలో, 1999 కార్గిల్ యుద్ధంలో, పుల్వామా దాడి తర్వాత – ఇజ్రాయెల్ మాత్రమే భారత్ పక్షంగా నిలిచింది. అత్యాధునిక సాంకేతికత, రక్షణ వ్యవస్థల్లో సహకరించింది. అదే సమయంలో పాలస్తీనా మాత్రం మౌనంగా ఉండి, పాకిస్తాన్‌కు పరోక్ష మద్దతు తెలిపింది. అలాంటి దేశం కోసం ర్యాలీ చేయడమే దేశభక్తిగా భావించాలా?

**నిజమైన మానవతా ఉద్యమానికి దారి అదే కాదు.**

జవాన్ల రక్త తర్పణాన్ని గుర్తుపెట్టుకుని, దేశ భద్రత కోసం పోరాడే సైనికుల సేవలను గుర్తు చేసుకోవడం, వారిని గౌరవించడం అదే నిజమైన మానవతా సంఘీభావం. విదేశీ దేశాల రాజకీయాలను మన దేశంలోని ప్రజలకు వినిపించడం ద్వారా ఓ మతపరమైన, రాజకీయ ప్రేరణతో నడిచే డ్రామాని మానవతా ఉద్యమంగా చిత్రీకరించడమంటే, నిజమైన విలువలను అపహాస్యం చేయడమే. అని నెల్లూరి ఆవేదన వ్యక్తం చేశారు.

# హాస్టల్ వార్డెన్ వైద్యానికి అసోసియేషన్ సహాయ సహకారాలు



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం):** ఎస్సీ సంక్షేమ శాఖలో కామారెడ్డి జిల్లా జుక్కల్ వసతి గృహాధికారిగా పనిచేస్తున్న రాజేందర్ ఈ నెల 6 ప్రమాదానికి గురై తలకు బలమైన గాయాలు కావడంతో నిజామాబాద్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలిసిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కు చెందిన వసతి గృహాధికారులు అందరు కలిసి రూ.80,000 ఆర్థిక సహాయాన్ని శుక్రవారం రాజేంధర్ కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా వసతి గృహ అధికారుల సంఘం అధ్యక్షులు సురేష్, రాష్ట్ర వసతి గృహ అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి మచ్చేంధర్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో హాస్పిటల్ కు వెళ్లి ఆయన ఆరోగ్యం గురించి వివరాలు సేకరించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెబుతూ నగదును వారి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో పి.స్వామి, నవీన్ ఇతర టీఎన్జీవోస్ సభ్యులు, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియుసి జెండా ఆవిష్కరణ



**ఖమ్మం, ఆగష్టు 08(నినాదం):** ఖమ్మం నగర కూరగాయల మార్కెట్ వద్ద ఐఎన్టియుసి నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐఎన్టియుసి జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొత్త సీతారాములు, స్థానిక 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ గ ఖమ్మం నగర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దీపక్ చౌదరి జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నర్సింహారావు మిక్కిలినేని నరేంద్ర చౌదరి జాకీర్ మహమ్మద్ , పోతగాని రమణ కుమార్ హాజరై కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం కొత్త సీతారాములు గారు జెండా ఆవిష్కరించి జరగబోయే రిటైల్ మార్కెట్ ఎన్నికలలో ఫజల్ ను మరియు అతని ప్యానల్ సభ్యులను తరపున అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని వ్యాపారస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ ,నగర ప్రధాన కార్యదర్శి సంగయ్య , ఎఫ్సీఐ రవి , ఆటో యూనియన్ జిల్లా ఏనగర నాయకులు బొడ్డు సైదులు కొండంమధు, జఉమారావు, ఆంజనేయులు రఫీ , ముల్లర్, దశరథ్ , పుల్లయ్య , వెంకటేష్ , గోపి ముదిగొండ మండల ఐఎన్టియుసి నాయకులు తదితర జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**పాడేరులో పెద్దఎత్తున గిరిజన సంక్షేమ కార్యక్రమాలు**

**హాజరువుతున్న సీఎం చంద్రబాబునాయుడు**

**గిరిజనుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**

**రూ.7557 కోట్లు షెడ్యూల్డ్ ట్రైబ్ కాంపోనెంట్ కింద ఖర్చు**



**అమరావతి, ఆగస్ట్8(నినాదం):** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తూనే గిరిజన ప్రాంతాల్లో నూతన అధ్యాయం ఆరంభమైంది. ఏజెన్సీ జిల్లాల్లోని ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యం కృషి చేస్తోంది. గతంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలను మైదాన ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరులో జరుగనున్న కార్యక్రమానికి హాజరు కానున్నారు. గిరిజనుల హక్కుల పరిరక్షణ- కృత్రిమ మేధస్సు, ఆదివాసీల భవిష్యత్తు అనే థీమ్ తో ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ గిరిజన దినోత్సవ నిర్వహణకు పిలుపునిచ్చింది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి జిల్లా పాడేరులో అంతర్జాతీయ గిరిజన దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. పాడేరు మండలం వంజంగి గ్రామంలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. తొలుత మోదకొండమ్మ ఆలయాన్ని దర్శించుకున్న అనంతరం స్థానిక గిరిజన సంప్రదాయ వేడుకలకు హాజరు అవుతారు. ఆదివాసీల ఇళ్లకు వెళ్లి వారి కష్టసుఖాలను ముఖ్యమంత్రి స్వయంగా తెలుసుకోనున్నారు. అనంతరం కాఫీ ప్లాంటేషన్ పెంపకందారులతో సీఎం మాట్లాడనున్నారు. ఆ తర్వాత లగిసపల్లె వద్ద ఏర్పాటు- చేసిన ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం అక్కడి నుంచే శంకుస్థాపన చేయనున్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో ప్రాజెక్టులకు సంబంధించిన అంశంపై సీఎం సమక్షంలో ఎంఓయూలను కుదుర్చుకోనున్నారు. అనంతరం కొద్దిసేపు పార్టీ శ్రేణులతోనూ ముఖ్యమంత్రి మాట్లాడనున్నారు. మారుమూల గిరిజన ప్రాంతాలు, ఆవాసాలను ఏజెన్సీలోని ప్రధాన కేంద్రాలు, ఇతర మైదాన ప్రాంతాలతో అనుసంధానించేలా ప్రభుత్వం రహదారుల నిర్మాణ ప్రాజెక్టుల్లో వేగం పెంచింది. గిరిజన ప్రాంతాల్లో రోడ్లు, వంతెనలు నిర్మాణంతో పాటు- ఆదివాసీల ప్రాంతాలు, నివాసాలకు కనెక్టివిటీ- కోసం రూ. 2404 కోట్లు- ఖర్చు చేయనుంది. వచ్చే ఐదేళ్లలో 2075కు పైగా గిరిజన గ్రామాలకు, నివాసాలను రోడ్లు, వంతెనలతో అనుసంధానించాలని నిర్ణయించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని రోడ్ల కారిడార్లను రూ.41 కోట్లతో చేపట్టనుంది. ఐటీ-డీఏ చింతూరులో కమ్యూనిటీ- హెల్త్ సెంటర్ ను 50 నుంచి 100 పడకల ఆస్పత్రికిగా మార్చడంతో పాటు- సీతంపేట, పార్వతీపురం, రంపచోడవరం, కేఆర్ పురం, శ్రీశైలం ఐటీ-డీఏ ప్రాంతాల్లో మల్టీ స్పెషాలిటీ- ఆస్పత్రుల నిర్మాణాల కోసం రూ.50 కోట్ల చొప్పున ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. త్వరలోనే నిర్మాణాలు పూర్తై ఆస్పత్రులు అందుబాటు-లోకి రానున్నాయి. పాడేరులో మేడికల్ కళాశాల నిర్మాణ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. అలాగే జల్ జీవన్ మిషన్ కింద గిరిజన ప్రాంతాల్లోని 13,816 ఆవాసాలకు మంచినీటి సరఫరా కోసం రూ. 2,373 కోట్లతో ప్రభుత్వం పనులు చేపట్టింది. 2026 నాటికి ఈ పనులు పూర్తి చేసి ఆదివాసీలు అందరికీ తాగునీరు అందుబాటు-లోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. డీఎస్సీ సహా వివిధ పోటీ- పరీక్షలకు గిరిజన యువతీ యువకులు సన్నద్ధం చేసేందుకు విశాఖ, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల్లో స్టడీ సర్కిళ్లను ప్రభుత్వం ఏర్పాటు-చేసింది. అలాగే గిరిజన ప్రాంతాల్లో రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చేందుకు రూ.150 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తోంది. 520కి పైగా రెసిడెన్షియల్ పాఠశాల భవనాలను వసతి గృహాలుగా మార్చటం కోసం రూ.150 కోట్లను కూడా ప్రభుత్వం మంజూరు చేసింది. 520కి పైగా పాఠశాల భవనాల నిర్మాణం కోసం రూ.64 కోట్లను కూడా ప్రభుత్వం వ్యయం చేస్తోంది. పార్వతీపురం మన్యంలో పూర్ణపాడు-కొమరాడ మధ్య నాగావళి నదిపై రూ.10 కోట్లతో హై లెవల్ వంతెనను కూడా చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మరోవైపు ప్రపంచ బ్రాండ్ గా మారిన అరకు కాఫీని మరింత విస్తరించేందుకు వీలుగా మన్యంలో ఎ÷-లాంటేషన్ను పెంచేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. కాఫీ పల్పింగ్, ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు- చేయటంతో పాటు- ప్లాంటేషన్ విస్తరణ కోసం రూ.202 కోట్లను ప్రభుత్వం వ్యయం చేయనుంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని యువతీ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా పర్యాటక ప్రాజెక్టులను చేపట్టనున్నారు. గిరిజనుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అధికారంలోకి వచ్చిన అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.7557 కోట్ల రూపాయల్ని షెడ్యూల్డ్ -ట్రైబ్ కాంపోనెంట్ కింద కూటమి ప్రభుత్వం వ్యయం చేసింది. అధికారంలోకి వస్తూనే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న 4.82 లక్షల మంది గిరిజన కుటు-ంబాలకు నెలకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ ను ప్రభుత్వం అందిస్తోంది. అలాగే త్వరలోనే సోలార్ రూఫ్ టాప్ ద్వారా ఇంటిపై సౌరఫలకాలను ఏర్పాటు-చేసేందుకు కూడా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 3,77,051 మంది గిరిజనులకు ప్రతి నెలా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ద్వారా ప్రభుత్వం రూ.1,595 కోట్లు-ఖర్చు చేస్తోంది. అలాగే తల్లికి వందనం పథకం ద్వారా 4,86,803 మంది గిరిజన విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.642 కోట్లను ప్రభుత్వం జమ చేసింది.


**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
HINDUJA HOUSING FINANCE
CIN U65922TN2015PLC100093,
హెడ్ ఆఫీస్: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015, తమిళనాడు, ఇండియా.
www.hindujahousingfinance.com


అనుబంధము-IV | స్వాధీనత ప్రకటన | (స్థిరాస్తి కొరకు)

[illegible]

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనత తేది |
| --- | --- | --- | --- |
| 1 | [illegible] రుణ ఖాతా నెం. (AP/NLR/TPTI/A000000108). | 20-03-2025, రూ. 7,59,931/- | 07.08.2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ: [illegible] | | |
| 2 | [illegible] (AP/NLR/TPTI/A000000097). | 20-03-2025, రూ. 8,03,686/- | 07.08.2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ: [illegible] | | |
| 3 | [illegible] రుణ ఖాతా నెం. (AP/CTR/CHTR/A000000050). | 27-03-2025, రూ. 2,24,741/- | 07.08.2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ: [illegible] | | |
| 4 | [illegible] రుణ ఖాతా నెం. (AP/NPT/NAID/A000000006). | 25-04-2025, రూ. 8,32,225/- | 08.08.2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ: [illegible] | | |
| 5 | [illegible] రుణ ఖాతా నెం. (AP/CTR/CHTR/A000000030). | 18-03-2025, రూ. 1,56,972/- | 07.08.2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ: [illegible] | | |
| 6 | [illegible] మం॥), చిత్తూరు జిల్లా-517424. రుణ ఖాతా నెం. (AP/MAD/GRMK/A000000152). | 26-03-2025, రూ. 25,87,747/- | 07.08.2025 |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూరిటీ ఆస్తుల వివరణ: చిత్తూరు జిల్లా, పలమనేర్ సబ్-రిజిస్ట్రార్, వి-కోట గ్రామం, వి-కోట గ్రామ పంచాయతీ, వి-కోట టౌన్, 1వ వార్డు, చౌడేపల్లి రోడ్డు, ఎస్.నెం. 176-2 పైకిలో 100.33 చ॥గ॥ల స్థలంఓ నిర్మించబడిన ఇంటి డి.నెం. 1/231 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఉపాధ్యాయుడు సుబ్రమణ్యంకు చెందిన ఇల్లు, దక్షిణం: కృష్ణయ్య శెట్టికి చెందిన స్థలం, పడమర: లోకనాథం కు చెందిన స్థలం, ఉత్తరం: రోడ్డు. సరిహద్దులతో కూడిన కొలతలు తూర్పు నుండి పడమర వరకు రెండు వైపులా 21 అడుగులు లేదా 6.401 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం వరకు రెండు వైపులా 43 అడుగులు లేదా 13.107 మీటర్లు, 100.33 చ॥గ॥లలోని ఆర్‌సిసి నిర్మాణ గృహం, తూర్పు నుండి పడమర వరకు రెండు వైపులా 21 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం వరకు రెండు వైపులా 43 అడుగులు, మొత్తం వైశాల్యం 903 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు మొదటి అంతస్తు, ఈ ఇంటికి స్థిర తలుపులు, డోర్ ఫ్రేమ్‌లు, కిటికీలు, సీలింగ్ మెటీరియల్స్, ఒక అడుగు స్థలం, హెచ్.ఎస్.సి. నెం. 5821500008990 మీటర్, సెక్యూరిటీ డిపాజిట్ మరియు దానిపై ఉన్న అన్ని సౌలభ్య హక్కులు మరియు అనుబంధంతో సహా. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 09.08.2025, (అధీకృత అధికారి) హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# సృష్టి ఫెర్టిలిటీ కేసులో ఆరుగురు అరెస్ట్



**విశాఖపట్నం, ఆగస్ట్8(నినాదం):** సృష్టి ఫెర్టిలిటీ కేసు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. శిశువుల అక్రమ రవాణా, మధ్యవర్తుల హస్తంతో నడిచిన ఈ అమానవీయ ఘటనలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. విశాఖ కేంద్రంగా జరిగిన ఈ స్కాంలో ఇప్పటి వరకూ ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా, హైదరాబాద్ పోలీసులు విచారణలో భాగంగా విశాఖలో ముగ్గురు మధ్యవర్తులు అయిన విజయ్, సరోజ, రత్నాను అరెస్టు చేశారు. ఈ మధ్యవర్తులు శిశువుల కొనుగోలు, అమ్మకాల్లో కీలకంగా వ్యవహరించినట్లు- ఆధారాలు లభించాయని సమాచారం. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వ్యవహారంలో నవజాత శిశువులను పేద కుటు-ంబాల నుంచి తీసుకొని దరఖాస్తు చేసుకున్న జంటలకు పెద్ద మొత్తాలకు విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితో నడిచిన శిశువుల అక్రమ ముఠాగా భావిస్తున్నారు. ఈ కేసులో మరొక షాకింగ్ విషయమేమిటంటే, డాక్టర్ నమ్రత స్నేహితులు అయిన డాక్టర్ రమ్య, డాక్టర్ రవిలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిద్దరూ శిశువుల అక్రమ రవాణా వ్యవహారంలో ప్రత్యక్ష, పరోక్షంగా భాగమయ్యారన్న ఆరోపణలపై అరెస్ట్ చేశారు. డాక్టర్ రవి, ప్రస్తుతం కేజీహెచ్ ఆసుపత్రిలో అనస్థీషియా విభాగంలో పని చేస్తున్నారు. ఇటు-వంటి బాధ్యత గల స్థాయిలో ఉన్న వైద్యులు కూడా అక్రమ కార్యకలాపాల్లో నిమగ్నమయ్యారన్న ఆరోపణలు ప్రస్తుతం చర్చనీయాంశ మవుతున్నాయి. ఈ కేసులో ఇంకా పలువురిపై అనుమానాలు ఉన్నాయని, వీరిలో కొంతమంది రాజకీయ, సామాజికంగా బలమైన వారిగా ఉన్నారని పోలీసులు భావిస్తున్నారు. విశాఖలో ఇంకా అరెస్టులు పెరిగే అవకాశం ఉందని పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## నలుగురు జడ్జిలకు

# పదోన్నతి

**అమరావతి, ఆగస్ట్8(నినాదం):** కేంద్ర ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. పలు హైకోర్టుల్లో అదనపు న్యాయమూర్తులుగా పనిచేస్తున్న 16 మందిని పూర్తికాలం న్యాయమూర్తులుగా నియమిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆంధ్రప్రదేశ్ సహా.. ఆరు రాష్ట్రాల్లో న్యాయమూర్తులకు పదోన్నతి ఇస్తూ.. కేంద్ర న్యాయశాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో భాగంగా ఏపీ హైకోర్టులో నలుగురు అదనపు న్యాయమూర్తులకు పదోన్నతి లభించింది. జస్టిస్ హరనాథ్ నూనెపల్లి, జస్టిస్ కిరణ్మయి, జస్టిస్ సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్‌లకు పూర్తి స్థాయి జడ్జిలుగా పదోన్నతి కల్పిస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు వెలువరించింది. 16 మంది హైకోర్టు జడ్జిలకు పదోన్నతి కల్పించాల్సిందిగా సుప్రీం కోర్టు కొలీజియం ఇటీవల సిఫార్సు చేసింది. అందుకు రాష్ట్రపతి ఆమోదం తెలపడంతో తాజాగా కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు విడుదల చేసింది.

# 14మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతి

**అమరావతి, ఆగస్ట్8(నినాదం):** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్ని-కై-నా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.

# సింహాచలం అప్పన్న ఆభరణాలపై వివాదం




**విశాఖపట్నం, ఆగస్ట్8(నినాదం):** సింహాచలం అప్పన్న ఆభరణాలపై వివాదం నెలకొంది. అప్పన్న ఆభరణాలు అపహరణకు గురయ్యాయంటూ గత ఏడాది విశాఖ జిల్లా కలెక్టర్‌కు ప్రభాకరాచారి ఫిర్యాదు చేశారు. ఆభరణాల విషయంలో వాస్తవాలు తేల్చేందుకు ఆలయ ఉన్నతాధికారులు కమిటీ వేశారు. కమిటీ ఎటువంటి విచారణ చేపట్టకపోవడంతో మరోసారి ప్రభాకరాచారి.. కలెక్టర్‌కు అర్జీ పెట్టారు. కమిటీ విచారణ చేస్తుందని ఆలయ అధికారులు ప్రకటించారు. కానీ నేడు కూడా కమిటీ సభ్యులు విచారణ చేయలేదు. భక్తులు ఇచ్చే బంగారు ఆభరణాల వివరాలు నమోదు చేసే రికార్డ్ కూడా మెయింటైన్ చేయడం లేదని ప్రభాకరాచారి ఆరోపిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగా అప్పన్న భక్తుల్లో ఆందోళన నెలకొంది.

**భైరవస్వామి హుండీలో నగదు చోరీ**

శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన భైరవవాకలోని భైరవస్వామి ఆలయంలో రెండు హుండీల తాళాలు విరగ్గొట్టి నగదు చోరీ చేసిన సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. దేవస్థానం అధికారుల ఫిర్యాదుతో గోపాలపట్నం క్రైమ్ పోలీసులు విచారిస్తున్నారు. వివరాలిలోకి వెళ్తే.. గురువారం ఉదయం 6 గంటలకు తొలి షిఫ్టులో పనిచేసే సెక్యూరిటీ గార్డుతో కలిసి వెళ్లి ఆలయ తలుపులు తెరచిన అర్చకుడు సంతోష్‌శర్మ ఆలయంలో ఉన్న రెండు స్టీల్ హుండీల తాళాలు విరగ్గొట్టి ఉండటాన్ని గమనించారు. పక్కనే త్రిశూలం పడి ఉండటాన్ని చూశారు. దీంతో దేవస్థానం అధికారులకు సమాచారం అందించారు. గోపాలపట్నం క్రైమ్ పోలీసులకు దేవస్థానం అధికారులు ఫిర్యాదు చేశారు. ఆలయం వద్దకు వచ్చిన క్రైమ్ ఎస్ఐ తేజేశ్వరరావు అంతా పరిశీలించారు. వేసిన ఆలయం తలుపులు వేసినట్టే ఉండటం, ఆలయంపై నుంచి ఎంతవరకు దొంగలు కిందకు దిగే అవకాశం ఉంది, త్రిశూలంతోనే హుండీల తాళాలు విరగకొట్టి ఉండవచ్చా.. తదితర విషయాలను పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గడిచిన రెండు నెలల నుంచి హుండీలను తెరవలేదు. హుండీల్లో రూ. 2 వేల వరకు ఉండవచ్చని భావిస్తున్నారు.

## జడ్పీటీసి ఓటమి భయంలో వైకాపా

**మండిపడ్డ మంత్రి సవిత**



**కడప, ఆగస్ట్8(నినాదం):** పోలీసులను అడ్డం పెట్టుకుని రాజకీయం చేయాల్సిన అవసరం తెలుగుదేశం పార్టీకి లేదని మంత్రి సవిత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం ఇలాంటి పనులు చేసిందని అన్నారు. ఆనాడు ఎంత దారుణంగా రాక్షస పాలన చేశారో ప్రజలకు తెలుసన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడారు. వైసీపీకి పులివెందుల జెడ్పీటీసీ ఓడిపోతామని భయం పట్టుకుందని ఆరోపించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరపడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలు చించడం వైసీపీ నాయకుల అవివేకానికి నిదర్శనమని మంత్రి సవిత విమర్శించారు. పోలీసులను అసభ్యకరంగా మాట్లాడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. వైసీపీ నాయకులు పులివెందుల ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు పేర్కొన్నారు. పోలీస్ డిపార్ట్‌మెంట్‌పై జగన్ దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పులివెందులలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. వివేకానంద రెడ్డి జయంతికి కుటు-ంబ సభ్యులు రావాలన్న భయపడుతున్న పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ ఎన్ని డైవర్షన్ పాలిటిక్స్ చేసినా ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తామే గెలుస్తామని మంత్రి సవిత ధీమా వ్యక్తం చేశారు.

# తిరుపతిలో ఆటోడ్రైవర్ దాష్టికం

**భక్తుడిపై దాడి చేసిన వీడియో వైరల్**

**తిరుమల, ఆగస్ట్8(నినాదం):** తిరుపతి రైల్వే స్టేషన్‌లో భక్తుడిపై ఆటో డ్రైవర్లు దాడికి దిగిన ఘటన భక్తుల్లో భయాందోళనలకు కారణమైంది. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల వెంకన్నను దర్శించుకోవడానికి వందల కిలోమీటర్లు ప్రయాణం చేసి భక్తులు తిరుమలకు వెళుతుంటారు. అలాంటి భక్తులపై శ్రీనివాస మంగాపురం, శ్రీవారి మెట్టుకు వెళ్లే ఫ్రీ బస్ స్టాప్ వద్ద ఆటోడ్రైవర్లు దాడికి దిగారు. దాడికి సంబంధించిన వీడియోని కొందరు సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. ఆటో డ్రైవర్ చెప్పిన రేటుకు భక్తుడు నిరాకరించడంతో అతడిపై తీవ్రంగా దాడి చేసి ఆటో డ్రైవర్లు గాయపరిచారు. తిరుపతి రైల్వే స్టేషన్ దగ్గర ఆటోవాలాల దందా రోజురోజుకు పెరిగిపోతుండటం గమనార్హం. తిరుపతి బస్టాండ్, రైల్వే స్టేషన్ల దగ్గర నుంచి శ్రీవారి మెట్టు- వరకు తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఉచిత బస్సులు ఏర్పాటు చేసింది. అయితే సమాచార లోపం కారణంగా భక్తుల్లో గందరగోళం నెలకొంది. ఉచిత బస్సుల -టైమింగ్ భక్తులకు తెలియకపోవడంతో శ్రీవారి మెట్టు-వరకు భక్తులు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా ఆటోవాలాలు భక్తులను నిలువు దోపిడీ చేస్తున్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



**విజయనగరం, ఆగస్ట్8(నినాదం):** వర్షాకాలం నేపథ్యంలో అపరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి సూచించారు. వర్షాకాలంలో తరచూ జలుబు, మలేరియా, టైఫాయిడ్, కామెర్లు, డెంగ్యూ, ఎలర్జీ, చికెన్‌గున్యా, ఆయాసం, శ్వాసకోశ వ్యాధులతో పాటు విరేచనాలు కూడా అవుతాయన్నారు. అలాగే ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటి వాటిని గుర్తించి తక్షణం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను సంప్రదించాలన్నారు. మలేరియా వస్తే చలి జ్వరం వస్తూ ఉంటుంది. డెంగ్యూ సోకితే అధిక ఉష్ణోగ్రత, తలనొప్పి, కడుపునొప్పి వంటి లక్షణాలు కనిపిస్తాయి. టైఫాయిడ్ వస్తే జ్వరం తగ్గదు. వాంతులు అవుతాయి. ఫంగల్ ఇన్‌ఫెక్షన్ వల్ల చంకలో, గజ్జల్లో తామర వస్తుందని అన్నారు. ఇలాంటి లక్షణాలు గుర్తిస్తే స్థానికంగా వైద్యుల సహకారం తీసుకుని మందులు వాడాలని అన్నారు. వ్యాధులు దరిచేరకుండా వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇంటితో పాటు పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి బొండాలు, టైర్లలో నీరు నిల్వ ఉండకుండా ఉంచుకోవాలి. నీరు నిల్వ ఉన్నచోట దోమల లార్వా ఉత్పత్తి అవుతుంది. ప్రతి ఒక్కరూ చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే రోగాలకు దూరం కావచ్చన్నారు.

## ఈసీ ప్రకటించిన పోలింగ్ బూత్ లిస్ట్ దారుణంగా ఉంది

**ఎంపీ అవినాష్‌రెడ్డి**



**వైఎస్సార్ జిల్లా, ఆగస్ట్8 (నినాదం):** పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికకు సంబంధించి కూటమి ప్రభుత్వం కొత్త కుట్రలకు తెరలేపుతోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఈ ఎన్నికకు ఈసీ విడుదల చేసిన పోలింగ్ బూత్ లిస్ట్ చూస్తే దారుణంగా ఉందన్నారు. ' ఈ ప్రభుత్వం మరొక భారీ కుట్రకు తెరతీసింది. నల్లపురెడ్డిపల్లె వారు ఎర్రబెల్లి వెళ్ళి ఓటేయాలి అంటున్నారు. గతంలో ఏ గ్రామంలో ఉండే బూత్ లో వాళ్ళు ఓటేసుకున్నారు. ఇప్పుడు మార్చిన తీరు ప్రకారం 4 కిలో మీటర్ల దూరం వెళ్ళి ఓటు వేయాల్సి వస్తోంది. దీనివల్ల పోలింగ్ శాతం భారీగా తగ్గే అవకాశం ఉంది. మొన్న నల్లగొండపల్లిలో ఎంత దాడికి దిగారో మీకు తెలుసు. మరి ఈ ఓటర్లు వేరే ఊరికి వెళ్లి ధైర్యంగా ఎలా ఓట్లు వేయగలరు. ఇది అర్థరహితం. కేవలం పోలింగ్ శాతం తగ్గించాలి అనే టీడీపీ ఈ ప్రయత్నం చేస్తోందా..?, ఎన్నికల కమిషన్ అందరూ ఓటేసేలా చూడాల్సిన బాధ్యత ఉంది. 6 పోలింగ్ బూత్ లపై ఈ ప్రభావం ఉంది. 3,900 ఓట్లు 36 శాతం మందికి ఈ సమస్య తలెత్తింది. ఎప్పుడైతే బూత్ ల లిస్టు విడుదలైందో అప్పుడు టీడీపీ కుట్ర బయటపడుతుంది. ఇప్పటికే దాడులు, బైండోవర్లు చేస్తూ ఉన్నారు. ఈ రోజు మరో ఘనకార్యం చేసారు...బూత్ లు షిఫ్ట్ కాకుండా ఓటర్లనే వేరే ఊరికి షిఫ్ట్ చేసారు. ఎట్టిపరిస్థితుల్లో ఏ ఊర్లో వాటిని అదే ఊర్లో ఓటేసే అవకాశం కల్పించాలి. ఎన్నికల కమిషన్ టీడీపీ ప్రభావం నుంచి బయటకు రావాలి. తప్పనిసరిగా పోలింగ్ బూత్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. 2021లో ఏవిధంగా అయితే బూత్ లు ఉన్నాయో అలానే ఉంచాలని వినతి' అని ఎంపీ అవినాష్ స్పష్టం చేశారు.

# దేశంలో ఎక్కడైనా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయా..?

**• ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి**




**తాడేపల్లి, ఆగస్ట్8(నినాదం):** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల అంఃశానికి సంబంధించి పోలీసులు పచ్చ చొక్కాలు వేసుకుని వైఎస్సార్‌సీపీ నేతలను ఇబ్బంది పెడుతున్నారని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి విమర్శించారు. ఈ రోజు(శుక్రవారం, ఆగస్టు 8వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన లేళ్ల అప్పిరెడ్డి.. 'ప్రజలను భయపెట్టి ఎన్నికలకు రాకుండా చేసి గెలవాలని చూస్తున్నారు.రెవిన్యూ యంత్రాంగం నిస్సిగ్గుగా టీడీపీ కోసం పని చేస్తుంది. దేశంలో ఎక్కడైనా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయా?, రెండు దశాబ్దాల క్రితం బిహార్‌లో ఉన్న పరిస్థితి టీడీపీ ప్రభుత్వం ఏపీలో తీసుకు వచ్చింది. కొంతమంది అధికారులు మితి మీరిన ఉత్సాహంతో పని చేస్తున్నారు. వ్యవస్థలను కాపాడాల్సిన బాధ్యత అధికారుల పై ఉంది. పులివెందుల ఎన్నికలతోనే రాష్ట్ర రాజకీయాలు తారుమారు అవుతాయా?, ఆరు పోలింగ్ కేంద్రాలను మార్చేశారు. చంద్రబాబు మీ నాయకుడే కదా...ప్రభుత్వం మీ చేతిలో ఉన్నది. ఇంకా అధికారులను కలవడం ఎందుకు?' అని ప్రశ్నించారు.

# ఏపీ పోలీసుల కోర్టు ధిక్కారం!

**తురకా కిషోర్‌పై**

**కొత్త కుట్ర**




**గుంటూరు, ఆగస్ట్8(నినాదం):** హైకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్‌ను జైలు అధికారులు విడుదల చేయలేదు. హైకోర్టు తక్షణమే విడుదల చేయమని ఆదేశాలు ఇచ్చినా జైలు అధికారులు కిషోర్‌ను విడుదల చేయకపోవడంపై కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తురకా కిషోర్ తరపున న్యాయవాది.. హైకోర్టు ఉత్తర్వులను గురువారం రాత్రి 12 గంటల సమయంలో జైలుకు అందించినప్పటికీ విడుదల చేయడం లేదు. కాగా, తమ పేరుతో రిలీజ్‌కు డైరెక్షన్ ఇవ్వలేదు కాబట్టి తాము విడుదల చేయలేమని జైలు అధికారులు వింతగా జవాబు ఇవ్వడం గమనార్హం. అంతకుముందు.. తురకా కిషోర్‌పై ఎప్పుడో ఏడాదిన్నర క్రితం ఘటన జరిగితే ఇప్పుడు కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన వ్యవహారంలో అటు పోలీసులు, ఇటు మేజిస్ట్రేట్ తీరును హైకోర్టు తప్పుపట్టింది. కిషోర్‌ను తక్షణమే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. ఆయన అరెస్ట్ సీఆర్‌పీసీ, బీఎన్ఎస్ఎస్ నిబంధనలతో పాటు సుప్రీంకోర్టు ఆదేశాలకు సైతం విరుద్ధమని తేల్చి చెప్పింది. ఇందులో ఎలాంటి సందేహం లేదంది. కిషోర్ రిమాండ్ విషయంలో మేజిస్ట్రేట్ మెదడు ఉపయోగించలేదని ఆక్షేపించింది. బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేయలేదు కాబట్టి, రిమాండ్ విధిస్తున్నట్లు పేర్కొన్న మేజిస్ట్రేట్, ఈ విషయంలో తన సంతృప్తిని ఎక్కడా రికార్డ్ చేయలేదని పేర్కొంది. కిషోర్ విడుదల ఈ వ్యాజ్యంలో తాము వెలువరించే తుది తీర్పునకు లోబడి ఉంటుందని స్పష్టం చేసింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ తూటా చంద్ర ధనశేఖర్‌తో కూడిన ధర్మాసనం గురువారం సంచలన ఉత్తర్వులు జారీ చేసింది.

# ట్రంపరితనంను ఎదురించాల్సిందే !

ఎడిటోరియల్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హద్దుమీరి ప్రవర్తిస్తున్న తీరు మరోమారు ప్రపంచ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఏ దేశం ఎవరితో దోస్తానా చేయాలో..ఎవరితో వాణిజ్యం చేయాలో అన్న ఆంక్షలు విధించే హక్కు ట్రంప్‌కు ఎక్కడిదని ప్రశ్నించాలి. ఈ విషయంలో మోడీ దేశ సార్వభౌమాధికారాన్ని నిలబెట్టాలి. ట్రంప్ ఆంక్షలను అంగీకరించేది లేదని గట్టిగానే చెప్పాలి. చర్చలు జరిపేది లేదంటున్న ట్రంప్‌తో మనం కూడా అంతే మొండి వైఖరితో ఉండాలి. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో చెప్పగలగాలి. ఒకవైపు మనపై వాణిజ్య ఆంక్షలు విధిస్తూ..మరోవైపు పాక్‌ను దువ్వుతున్న తీరు అమెరికా ద్వంద్వ నీతిని తెలియ చేస్తోంది. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై అమెరికా విధించిన అదనపు సుంకాలు తీవ్ర దుమారం రేపుతున్న వేళ ట్రంప్ ఏ మాత్రం తగ్గేది లేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంలో రెండు దేశాల మధ్య ఓ రకంగా విభేదాలు పొడసూపి నట్లుగానే భావించాలి. ట్రంప్ ఏకపక్ష నిర్ణయాలు భారత్‌కు పరీక్షగా మారాయి. ఈక్రమంలో మోడీ కూడా మనదేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకుంటూనే ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలను తమపై విధించడంతో భారత్ దీటుగా స్పందించింది. తమ దేశంలోని రైతులు, మత్స్యకారులు, పాల ఉత్పత్తుల రంగంలోని వారి ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేసింది. అవసరమైతే ఆ భారాన్ని తామే భరిస్తామని వెల్లడించింది. మరోవైపు భారత్‌పై మరిన్ని ఆంక్షలను విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఇక ఆయన విధించిన సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. దీనివల్ల అమెరికాలో కొన్నింటి ధరలు పెరగనున్నాయి. అయితే, అమెరికా అదనపు సుంకాల వల్ల రెండు దేశాల మధ్య తలెత్తిన వివాదం తాత్కాలికమేనని, త్వరలోనే సమసిపోతుందని ప్రవాస భారతీయ సంఘాలు అభిప్రాయపడుతున్నాయి. చర్చలు ఫలించి త్వరలో ఒప్పందం కుదరనుందనే ఆశాభావం వ్యక్తం చేశాయి. 50 లక్షల మంది ప్రవాస భారతీయులు అమెరికా అభివృద్ధిలో భాగస్వాములుగా ఉన్నారని పేర్కొన్నారు. భారతీయ ఉత్పత్తులపై 50శాతం సుంకాలను వేయడాన్ని ఇండియన్-అమెరికన్ల నేత, బైడెన్ మాజీ సలహాదారు అజయ్ భుటోరియా ఖండించారు. 'అమెరికాలో తక్కువ ధరలకు లభించే 50శాతం జనరిక్ మందులను భారత్ సరఫరా చేస్తోంది. ఈ సుంకాలు వాటి ధరలను పెంచుతాయి. దీనివల్ల అమెరికాలోని కుటుంబాలు, సీనియర్ సిటిజన్లు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడతారు. మసాలా దినుసులు, పప్పులు, దీపావళి దుస్తుల ధరలు పెరుగుతాయని పేర్కొన్నారు. దుస్తులు, పాదరక్షల ధరలు 37శాతం దాకా పెరగవచ్చని అభిప్రాయపడ్డారు. ఇది ఎలా ఉన్నా మనం కూడా తగ్గేదేలా లేదన్నట్లుగా వ్యవహ రించాలి. కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ ఇదే విషయాన్ని గుర్తుచేశారు.. ట్రంప్ విధించిన అదనపు సుంకాలపై ప్రధాని మోదీ గట్టిగా సమాధానమిచ్చారు. తమ రైతుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీ పడబోమని, దానికి ఎంత మూల్యమైనా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలే మాకు అత్యంత ముఖ్యం. రైతులు, మత్స్యకారులు, డెయిరీ ఉత్పత్తిదారుల ప్రయోజనాల విషయంలో భారత్ ఎప్పటికీ రాజీ పడబోదు. వారిని కాపాడటం కోసం సుంకాల భారాన్ని సొంతగా భరించడానికీ సిద్ధం అని ప్రధాని స్పష్టం చేశారు. రష్యా నుంచి చమురు కొంటుందన్న కారణంతో భారత్‌పై 50శాతం సుంకాలను విధించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. మరో బాంబు పేల్చారు. తదుపరి మరిన్ని ఆంక్షలను చూస్తారంటూ హెచ్చరించారు. శ్వేతసౌధంలోని ఓవల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'భారత్‌పై మేం 50శాతం సుంకాలను విధించిన విషయం మీకు తెలుసు. ఆ దేశం రష్యా నుంచి చమురు దిగుమతి చేసుకునే దేశాల్లో రెండో స్థానంలో ఉంది. తొలిస్థానంలో ఉన్న చైనాకు అతి దగ్గరగా ఉంది. అందుకే భవిష్యత్తులో మరిన్ని ఆంక్షలను చూడబోతున్నారని పేర్కొన్నారు.

ట్రంప్ తీరు చూస్తుంటే పిచ్చోడి చేతిలో రాయిలా ఉంది. తన వైఖరిని నెగ్గించుకోవడమే ఆయనకు ముఖ్యంగా ఉం ది. ఎలన్ మస్క్ లాంటి వారినే దూరం పెట్టిన ట్రంప్‌కు భారత్ ప్రయోజనాలు ముఖ్యం కాదు. ఇకపోతే ఆపరేషన్ సింధూర్ తరవాత భారత్ సైనికంగా బలపడడంతో కూడా ట్రంప్ తట్టుకోవడం లేదని తెలుస్తోంది. ఇది కూడా ట్రంప్ వైఖరికి కారణం కావచ్చని వశ్లేషిస్తున్నారు. భారత్‌పై గతం లో విధించిన 25శాతం సుంకాలు గురువారం నుంచి అమల్లోకి వచ్చాయి. అదనంగా విధించిన మరో 25శాతం ఈ నెల 27వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయి. మన దేశంతోపాటు అనేక దేశాలపై సుంకాలు గురువారం నుంచే అమల్లోకి వచ్చాయి. దీనివల్ల బిలియన్ల కొద్దీ డాలర్లు అమెరికాకు వస్తాయని ట్రంప్ ప్రకటించారు. ఈ సుంకాలు 10శాతం నుంచి 50శాతం దాకా ఉన్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన తరవాత గత పదకొండేళ్లుగా ఇలా ఎప్పుడూజరగలేదు. అవినీతిరహితంగా పాలన సాగుతుందన్న పేరు వచ్చిం ది. అలాగే సాహసోపేత నిర్ణయాలు కూడా తీసుకుని సత్తా చాటింది. అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తలాక్ విషాయల్లో సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారు. ఇటీవల ఆపరేషన్ సిందూర్ ద్వారా మన సైనిక సత్తా చాటాం. పాక్‌కు గట్టిగా బుద్ధి చెప్పాం. ప్రపంచవ్యాప్తంగా భారత్చర్యలకు గట్టి మద్దతు లభించింది. మోడీ సర్కార్ సాహస నిర్ణయాలకు వెనకాడదని రుజువు చేసుకుంది. సర్జికల్ స్ట్రయిక్స్ తరవాత, ఆపరేషన్ సిందూర్తరవాత కూడా పాక్ వైఖరిలో మార్పు రాలేదు. దాయాది దేశాన్ని ప్రపంచంలో దోషిగా నిలబెట్టిన ఘనత మోడీదే అని చెప్పక తప్పదు. ట్రంప్ విషయంలో ఏ నిర్ణయం తీసుకుంటారో అని దేశం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఈ క్రమంలో భారత్ తన సార్వభౌమాధికరం ముఖ్యమని చాటి చెప్పాలి.

# శ్రావణ పౌర్ణమియే రాఖీ పండగ

## ఇదేరోజు యజ్ఞోపవీత ధారణ

**తిరుమల,ఆగస్ట్8(నినాదం):** శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బులతో వెండికొండలను తలపిస్తుంటుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చి నట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాథుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్రదాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. వేదాధ్యయనం



చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుం దేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీతధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునేవారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి



శ్రావణ పౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించగలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.

# భారత్ వ్యూహాత్మక అడుగులు

## రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో అజిత్ ధోవల్ భేటీ

### తాజా పరిణామాలపై ఇరు నేతలుచర్చ

**మాస్కో,ఆగస్ట్8(నినాదం):** గత కొన్ని రోజులుగా భారత్, రష్యా, అమెరికా మధ్య ఆసక్తికంమైన పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. రష్యాతో భారత్ తన స్నేహాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇదే సమయంలో అమెరికా నుంచి వస్తున్న ఒత్తిడిని కూడా ఎదుర్కొం టోంది. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, మన జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌తో మాస్కోలో గురువారం సమావేశమయ్యారు. ఈసమావేశంలో భారత్-రష్యా మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యం మరింత బలపడింది. ఒక రోజు ముందు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత్ నుంచి వచ్చే ఉత్పత్తులపై 25 శాతం అదనపు సుంకం విధిస్తూ ఆదేశాలు జారీ చేసిన తర్వాత ఈ మీటింగ్ జరిగింది. దీంతో భారత్ ఉత్పత్తులపై మొత్తం సుంకం 50 శాతానికి చేరింది. ఎందుకంటే, రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం. ఈ సుంకాల విషయంలో అమెరికా ఒక షరతు కూడా పెట్టింది. రష్యా-ఉక్రెయిన్



యుద్ధం, ఇప్పుడు నాలుగో ఏడాదిలోకి అడుగుపెడుతోంది. ఈ యుద్ధాన్ని శుక్రవారం నాటికి రష్యా ఆపకపోతే రష్యా చమురు కొనే దేశాలపై ఆంక్షలు డబుల్ చేస్తామని అమెరికా హెచ్చరించింది. ఈ కొత్త సుంకాలు రెండు దశల్లో అమల్లోకి వస్తాయి. మొదటి 25 శాతం ఆగస్టు 7 నుంచి, మరో 25 శాతం 21 రోజుల తర్వాత. అయితే, చర్చల ద్వారా ఏదైనా మార్పు వస్తే మాత్రం ఈ పరిస్థితి మారే అవకాశం ఉంది. అమెరికా ఈ నిర్ణయంతో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తత మరింత పెరిగింది. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్, ఈ సుంకాలను అన్యాయం, ఆమోదయోగ్యం కాదని విమర్శిం చారు. భారత ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడటానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉంటే, అమెరికా కూడా రష్యా నుంచి యురేనియం, పల్లాడియం, ఎరువులు దిగుమతి చేసుకుంటు-ందని, దీన్ని డబుల్ స్టాండర్ట్స్ అనకూడదా? అని విమర్శించారు. మరోవైపు అజిత్ దోవల్, రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ సెర్గీ షోయిగుతో సమావేశంలో పుతిన్ ఈ ఏడాది భారత్‌కు రానున్నారని, తేదీ త్వరలో ఖరారు అవుతుం దన్నారు. ఈ సందర్శన గురించి భారత్ చాలా ఉత్సాహంగా ఉందని, గతంలో జరిగిన భారత్-రష్యా సమావేశాలు రెండు దేశాల సంబంధాల్లో కీలకమైనవని దోవల్ అన్నారు. 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన తర్వాత పుతిన్ భారత్‌కు రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

# మాటల్లేవు..

## మాట్లాడుకోవడాలు లేవు

### భారత్‌పై సుంకాల విషయంలో ట్రంప్ మంకుపట్టు



**వాషింగ్టన్,ఆగస్ట్8 (నినాదం):** భారీ సుంకాలతో భారత్‌పై అన్యాయంగా కాలుదువ్వుతున్న ట్రంప్ తాజాగా మరో బాంబు పేల్చారు. భారత్‌తో వాణిజ్య చర్చలు ఉండవని స్పష్టం చేశారు. దీంతో, భారత్- అమెరికా సంబంధాలు మునుపెన్నడూ చూడని స్థాయిలో పతనమై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. భారత్‌పై సుంకాల విధింపు అనంతరం చర్చలు కొనసాగుతాయా? అన్న మీడియా ప్రశ్నకు ట్రంప్ ఉండవని తెలిపారు. 'విషయం కొలిక్కి వచ్చేంత వరకూ చర్చలు ఉండవు' అని స్పష్టం చేశారు. అంతకు ముందు కూడా భారత్‌పై ట్రంప్ రెచ్చి పోయారు. రష్యాతో వాణిజ్యం నెరపే దేశాలపై మరిన్ని సుంకాలు ఉంటాయని హెచ్చరించారు. ఇతర దేశాలూ రష్యాతో వాణిజ్యం జరుపుతుండగా భారత్‌పైనే అక్కసు ఎందుకని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ మేరకు సమాధానం ఇచ్చారు. భారతీయ ఉత్పత్తులపై అమెరికా ఇప్పటికే 25 శాతం సుంకం విధిస్తోంది. అదనంగా మరో 25 శాతం సుంకం విధిస్తూ ట్రంప్ బుధవారం ఆదేశాలు జారీ చేశారు. కొత్త సుంకాలు ఆగస్టు 27 నుంచి అమ ల్లోకి రానున్నాయి. దీంతో, భారత్‌పై మొత్తం సుంకం 50 శాతానికి చేరుకుంది. అమెరికా చర్యలను భారత్ ఖండించింది. సుంకాల విధింపు అన్యాయం, నిర్హేతుకర, చట్టపరంగా సమర్థనీయం కాదని తేల్చి చెప్పింది. జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు తాము అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. ఈ విషయంలో మా వైఖరిని ముందే స్పష్టం చేశాం. మా దిగుమతులన్నీ మార్కెట్ పరిస్థితులు, 1.4 బిలియన్‌ల భారతీయులకు ఇంధన భద్రత అందించడంపై ఆధారపడి ఉంటాయి' అని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. అమెరికా సుంకాలపై ప్రధాని మోదీ కూడా ఘాటుగా స్పందించారు. గురువారం ఎమ్ఎస్ స్వామినాథన్ సెంటెనరీ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించిన ప్రధాని.. దేశ ప్రయోజనాల కోసం తాను వ్యక్తిగతంగా ఎంతటి మూల్యం చెల్లించుకునేందుకైనా సిద్ధమేనని అన్నారు. ప్రభుత్వానికి దేశ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. రైతులు, మత్స్యకారులు, డెయిరీ రంగం విషయంలో భారత్ రాజీ పడదని స్పష్టం చేశారు. అమెరికా అనుసరిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను కూడా భారత్ ఎండగట్టింది. రష్యా చమురును కొనుగోలు చేస్తున్న చైనా, టర్కీపై సుంకాలు ఎందుకు విధించట్లేదని ప్రశ్నిం చింది. ఇక చైనా ఉత్పత్తులపై గతంలో ప్రకటించిన 145 శాతం సుంకాలను అమెరికా ఇప్పటికీ అమలు చేయని విషయాన్ని కూడా భారత్ ప్రస్తావించింది.

# అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట

## నిషేధిత ఉత్తర్వులను వెనక్కి తీసుకున్న సుప్రీం

**న్యూఢిల్లీ, ఆగస్ట్8 (నినాదం):** అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తికి ఊరట దక్కింది. గంతలో విధించిన నిషేధ ఉత్తర్వులను సుప్రీం వెనక్కు తీసుకుంది. హైకోర్టు జడ్జిపై ఆంక్షల విషయంలో గతంలో వెలువరించిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు ఉపసంహరించుకుంది. అలహాబాద్‌హైకోర్టుకు చెందిన ఓన్యాయమూర్తి రిటైరయ్యేంతవరకూ ఆయనకు క్రిమినల్ కేసులు అప్పగించకూడదని ఆంక్షలు విధిస్తూ ఈనెల 4న వెలువరించిన ఉత్తర్వులను ఉప సంహరించుకుంటున్నట్లు పేర్కొంది. సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభ్యర్థన మేరకు న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దీనిని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ కేసు విషయంలో తీర్పును పునఃపరిశీలించాలని కోరుతూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ నుంచి తమకు లేఖ అందిందని ధర్మాసనం పేర్కొంది. సంబంధిత న్యాయమూర్తికి ఇబ్బందులు కలిగించడం తమ ఉద్దేశం కాదని.. అయితే కొన్ని విషయాల్లో పరిమితులు దాటినప్పుడు న్యాయవ్యవస్థ గౌరవాన్ని కాపాడటమే కోర్టు పనిచేస్తుందని జస్టిస్ పార్దీవాలా పేర్కొన్నారు. అంతకుముందు ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకున్నప్పటికీ అలహాబాద్ హైకోర్టు తీర్పు చట్టవిరుద్ధమని ఆందోళన వ్యక్తంచేశారు. న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఆదేశాలను విస్మరించలేమని స్పష్టం చేశారు. ఒక సివిల్ వివాదంలో క్రిమినల్ చర్యలకు అనుమతినిస్తూ అలహాబాద్ హైకోర్టుకు చెందిన ఓ న్యాయమూర్తి ఇటీవల జారీచేసిన ఆదేశాలకు సంబంధించిన కేసులో రిటైరయ్యేంత వరకూ ఆయనకు ఎలాంటి క్రిమినల్ కేసులు అప్పగించవద్దని ఈనెల 4న సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. ఈ వ్యవహా రంలో సుప్రీంకోర్టు ఆదేశంలోని కొన్ని అంశాలు అమలుకాకుండా నిరోధిం



చేందుకు ఫుల్ కోర్టును సమావేశపరచాలని అలహాబాద్ హైకో ర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు గురువారం అలహాబాద్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి ఒకలేఖ రాశారు. హైకోర్టులపై పాలనాపరమైన పర్య వేక్షణ అధికారం సుప్రీంకోర్టుకు లేదని, అందుకే ఆగస్టు 4నాటి సుప్రీం ఆదేశాల్లో 24వ, 26వ పేరాల్లోని నిర్దేశాలను అమలుచేయరాదని ఫుల్‌కోర్టు తీర్మానించాలని జడ్జీలు కోరారు. ఈ నేపథ్యంలో 'సుప్రీం' తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

# దేశాన్ని ఊపేసిన నినాదం అది

## క్విట్ ఇండియా నినాద సృష్టికర్త యూసుఫ్ మెహరల్లీ

## నేడు క్విట్ ఇండియా డే'



భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రధాన ఘట్టం, అనాడు దేశాన్ని ఊపేసిన నినాద మైన ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని సూచించింది నాటి ముంబై మేయర్ మెహరల్లీ. సోషలిస్టు నాయకుడైన ఆయన దేశస్వాతంత్ర్యోద్యమంలో 8సార్లుజైలు కెళ్లారు. ఉద్యమం నాటికి ముంబై మేయ రిగా పనిచేస్తున్న 39ఏళ్ల యూసుఫ్ మెహరల్లీ. మేయర్ పదవికి ఎన్నికైన తొలి సోషలిస్ట్ మెహరల్లీ. ఆయన స్వాతంత్ర్యోద్యమానికి ఊపునిచ్చిన 'క్విట్ ఇండియా' అనే పదం ఎలా పుట్టుకొచ్చిందో కే.గోపాలస్వామి రాసిన 'గాంధీ అండ్ బాంబే' పుస్తకంలో వివరించారు. దేశ స్వాతంత్ర్యోద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు వ్యూహరచన చేస్తున్న మహాత్మాగాంధీ తన సహచరులతో ముంబైలో సమావేశమైనపుడు స్వాతంత్ర్య పోరాటానికి పనికి వచ్చే మంచి నినాదాలను సూచించాల్సిందిగా వారిని కోరారు. అందుకు 'గెటవుట్' అని ఎవరో సూచించారు. అదంత మర్యాదగ లేదని గాంధీ తిరస్కరించారు. 'రిట్రీట్ ఆర్ విత్ డ్రా' అన్న పదాన్ని రాజగోపాలచారి సూచించారు. అక్కడే ఉన్న యూసుఫ్ మెహరల్లీ 'క్విట్ ఇండియా' పదాన్ని సూచించారు. బాగుందని గాంధీజీ మెచ్చుకున్న వెంటనే ఆ పదాన్ని ఆమోదించారు.

1942 ఆగస్టు 8న ముంబయిలోని గోవాలియా బ్యాంక్ మైదానంలో జరిగిన సభలో ఆయన ఈ నినాదాన్ని ఇచ్చారు. 'క్విట్ ఇండియా' నినాదం భారత స్వాతంత్ర్య సమరాన్ని కొత్తపుంతలు తొక్కించింది. గాంధీజీ పిలుపు మేరకు ఆగస్టు 9 నుంచి 'క్విట్ ఇండియా' ఉద్యమం దేశవ్యాప్తంగా ఆరంభమైంది. గాంధీజీ దక్షిణాఫ్రికా నుండి భారత్ వచ్చాక దేశవ్యాప్తంగా స్వాతంత్ర్య ఉద్యమం పలు రూపాల్లో విస్తరించింది. స్వపరిపాలన హోదా ఇవ్వకుంటే సత్యాగ్రహంఉధృతం చేస్తామన్న తీర్మానాలు, రాజకీయ అసంతృప్తి, లాహోర్లో జరిగిన చారిత్రాత్మక సమావేశంలో సంపూర్ణ స్వతంత్ర సాధన పిలుపునకు క్రమానుగత హేతువులయ్యాయి. 1930 జనవరి 26న దేశం మొత్తం 'సంపూర్ణ స్వాతంత్ర్య దినంగా పాటించాలని నిర్ణ యం జరిగింది. అనంతర పరిణామాలతో దశాబ్దకాలం పాటు కొనసాగిన వివిధ ఆందోళనలు సత్యాగ్రహాలు, నిరసనలు, బాంబు దాడులు, విధ్వంసం క్రమంలో- 'క్విట్ ఇండియా' (భారత్ ను వీడిపోండి' అనే నినాదాన్ని గాంధీజీ ఇచ్చారు. క్విట్ ఇండియా' నినాదాన్ని సూచించింది. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రకటించడానికి ఒక నెలకు ముందుగానే 1942 జూలై 14వ తేదీ నుంచి అఖిల భారత కాంగ్రెస్ సమావేశం పూర్తి స్వాతంత్ర్యం లభించాలని తీర్మానం చేసింది. 1942 ఆగస్టు ఎనిమిదో తేదీ ముంబైలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టాలని తీర్మానించింది. 1942 ఆగస్టు 8 న, బొంబాయిలో గోవాలియా ట్యాంక్ మైదానంలో చేసిన క్విట్ ఇండియా ప్రసంగంలో గాంధీ "డూ ఆర్ డై" కి పిలుపునిచ్చాడు. గాంధీ ప్రసంగించిన గంటల్లోనే భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం మొత్తాన్నీ విచారణనేది లేకుండా జైల్లో వేసింది. వీళ్ళలో చాలా మంది జైలులోనే, ప్రజలతో సంబంధం లేకుండా గడిపారు. ఆల్ ఇండియా ముస్లిం లీగ్, రాచరిక సంస్థానాలు, ఇండియన్ ఇంపీరియల్ పోలీస్, బ్రిటిష ఇండియన్ ఆర్మీ, హిందూ మహాసభ, ఇండియన్ సివిల్ సర్వీస్, వైస్రాయ్ కౌన్సిల్ (ఇందులో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారు) లు బ్రిటిష వారికి మద్దతుగా నిలిచాయి.

1942 ఆగస్టు 9 నుండి 1942 సెప్టెంబరు 21 వరకు, క్విట్ ఇండియా ఉద్యమంలో స్థానిక నిర్ణయాల మేరకు 550 పోస్టాఫీసులు, 250 రైల్వే స్టేషన్లపై దాడి చేసారు. అనేక రైలు మార్గాలను దెబ్బతీసారు. 70 పోలీస్ స్టేషన్లను ధ్వంసం చేసారు. 85 ఇతర ప్రభుత్వ భవనాలను తగలబెట్టడమో, ధ్వంసం చెయ్యడమో చేసారు. టెలిగ్రాఫ్ వైర్లు కత్తిరించిన సందర్భాలు సుమారు 2,500 ఉన్నాయి. బీహార్‌లో అత్యధిక స్థాయిలో హింస జరిగింది. శాంతి భద్రతలను పునరుద్ధరించడానికి భారత ప్రభుత్వం 57 బెటాలియన్ బ్రిటిష దళాలను మోహరించింది. ఇలాంటి సంఘటనలకు ఆందోళన చెందిన బ్రిటిష వారు వెంటనే స్పందించి గాంధీని, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జాతీయ నాయకత్వం) సభ్యులందరినీ జైలులో పెట్టగా, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీని బ్రిటిష ప్రభుత్వం నిషేధించింది. గాంధీ అహింసాయుత సిద్దాంతాలకు వ్యతిరేకంగా 1943 వ సంవత్సరానికి క్విట్-ఇండియా ఉద్యమం నీరసించింది. అయితే క్విట్ ఇండియా ఉద్యమం యొక్క స్వర్ణోత్సవానికి గుర్తుగా 1992 లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1 రూపాయి స్మారక నాణెం జారీ చేసింది. ఏదిఏమైనప్పటికీ కోట్లాది ప్రజలు, చరిత్రలో అపూర్వమైన విధంగా, ఒక త్రాటిపై నిలచి, ఏకకంఠంతో స్వాతంత్ర్యమే ఏకైక లక్ష్యమని ప్రకటించడమే స్వాతంత్ర్య సాధనకు ముఖ్యకారణమని విస్మరించరాదు.

రామకిష్టయ్య సంగనభట్ల...
9440595494

# రక్షాబంధన్ - అనుబంధాల ఆణిముత్యం..

భారతీయ సంస్కృతిలో ప్రేమ, అనురాగం, బాధ్యతలకు ప్రతీకగా నిలిచిన పవిత్ర పండుగ రక్షాబంధన్. ఇది సోదరుడు - సోదరిలో ప్రేమను, రక్షణను, విశ్వాసాన్ని పటిష్టం చేసే రోజుగా భావిస్తారు. శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకునే ఈ పండుగకు వెనుక చారిత్రక విశిష్టతతో పాటు పురాణ గాథలు కూడా ఉన్నాయి. పౌరాణిక కథ ప్రకారం..




దేవాసుర సంగ్రామ సమయంలో ఇంద్రుడు రాక్షసుడైన వృత్రాసురుడితో యుద్ధం చేస్తున్నాడు. ఆ సమయంలో ఇంద్రుణ్ని రక్షించేందుకు ఆయన భార్య శచిదేవి (ఇంద్రాణి) తులసి దారంతో రక్షాసూత్రం కట్టి, యుద్ధానికి పంపింది. ఆ రాఖీ అతనికి శక్తిని, ధైర్యాన్ని ఇచ్చింది. ఆ యుద్ధంలో ఇంద్రుడు విజయం సాధించాడు. అప్పటి నుండి శుభ ముహూర్తంలో రాఖీ కట్టే సంప్రదాయం మొదలైంది. ఈ గాథ ఆధారంగా రక్షాబంధన్ పవిత్రమైన రక్షణ బంధంగా రూపుదిద్దుకుంది. అప్పటి నుంచి ఇది కేవలం ధర్మపరమైన సంప్రదాయం కాదు భావోద్వేగాల్ని కలిపే ఆధ్యాత్మిక ఘట్టంగా మారింది. ఈ రోజు సోదరీలు తమ సోదరుల కీళ్లపై రాఖీ కట్టి, వారి దీర్ఘాయుష్షు కోసం ప్రార్థిస్తారు. సోదరులు ఆ ప్రేమకు ప్రతిఫలంగా జీవితాంతం రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తారు. రాఖీ అనేది కేవలం దారం కాదు అది ప్రేమ, బాధ్యత, బంధం అనే విలువల ప్రతీక. చరిత్రలో కూడా రాఖీ పలు రాజకీయ పరిమాణాల్ని సృష్టించింది. కర్ణావతీ రాణి మొఘల్ చక్రవర్తి హుమాయూన్‌కు రాఖీ పంపి తనను రక్షించమని కోరిన కథ ప్రసిద్ధమైనది. నేటి కాలంలో ఈ పండుగను రక్తసంబంధం ఉన్నవారితో పాటు, మనసులు కలిసినవారూ జరుపుకుంటున్నారు. దూరదూరాల్లో ఉన్న సోదరీలు పోస్టల్ రాఖీలు, డిజిటల్ రాఖీలతో తమ ప్రేమను తెలియజేస్తున్నారు. ఈ రాఖీ పండుగ మనకెన్నో విలువలు నేర్పుతుంది. అది మన అనుబంధాలకు బలాన్ని ఇస్తుంది. చిన్న చిన్న తగాదాల్ని మరిపించి, మనసులు కలిపే రోజు ఇది. ప్రతి రాఖీ పండుగ ఒక కొత్త సంబరాన్ని తెస్తుంది. సోదరి కళ్లలో ముద్దు ప్రేమ మెరుపులు, సోదరుడి చేతుల్లో రక్షణ హామీ ఇవే ఈ పండుగ సారములు. ఈ రక్షాబంధన్ మన బంధాలను మరింత బలపరచాలి. మనం ఎక్కడున్నా, బంధం మాత్రం మన గుండెల్లో ఉండాలి. అదే రాఖీ యొక్క నిజమైన అర్థం.

- రక్షాబంధన్ శుభాకాంక్షలతో..
'గారల తేజస్వి,తార్నాక'
9182638676

# నవ్వుల పూలంగి రేలంగి

కమెడియన్‌గా, విలన్‌గా, క్యారెక్టర్ నటు డిగా, తన ప్రతిభను అన్ని కోణాల్లో ఆవిష్క రించిన హాస్య చక్రవర్తి రేలంగి. తెలుగు సినీ హాస్యనటుల్లో తొలి పద్మశ్రీ పురస్కా రం అందుకున్న కామెడీ కింగ్. తెలుగు సినీ హాస్య సామ్రాజ్యాన్ని దాదాపు రెండు దశాబ్దాలు ఏకఛత్రాధిపత్యంగా ఏలిన హాస్యపు రారాజు రేలంగి.



తెలుగు ప్రజల ఆదరాన్ని చూరగొన్నారు. 'మా రేలంగోడు' అని అభిమానంగా పిలి పించుకున్నా రు. చెప్పులు లేకుండా నడచిన పాండీ బజారులో ఏనుగు అంబారీమీద ఊరేగాడు. పుట్టి పెరిగిన నేలమీద ఆయన గజారోహణం చేయించు కున్నా రు. అసా ధ్యాలను సాధ్యాలుగా మలుచుకున్నారు. అగ్రశ్రేణి హీరో రామారావు చేత బావా' ' అని ప్రేమతో, ఆదరంగా పిలిపించు కున్నా రు. నటీన టుల చేత, జర్నలిస్టుల చేత సత్కారాలు పొందారు. దేశాధ్యక్షుని చేతిమీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకొని తొలి హాస్య నటుడిగా చరిత్ర పుటల కెక్కారు... పుట్టిన నేల తల్లిని మరవకుండా చివరి దశలో అక్కడే తనువు చాలించారు. అంతటి గొప్ప పాత తరం నటుడైన రేలంగి వెంకట రామయ్య (9 ఆగస్టు 1910 - 26 నవంబర్ 1975) జయంతి సందర్భంగా ఆయన జీవన ప్రస్థానంలో ప్రత్యేకతల గురించి తెలిపే చిరు ప్రయత్నం ఇది. రేలంగి వెంకట్రామయ్య తూర్పు గోదావరి జిల్లా, కాకినాడ సమీపంలోని రావులపాడులో 1910, ఆగస్టు 9వ తేదీన జన్మించారు. తొలి రోజుల్లో తనపాటలు తనే పాడుకునేవారు. 'పాతాళభైరవి'లో 'వినవే బాలా నా ప్రేమ గోలా', 'తాళలేనే నే తాళలేనే అమ్మలారా ఓయమ్మలారా', పాటలుబీ విప్రనారాయణ సినిమాలో 'ఆడది అంటే లయం లయం ఆ నీడంటేనే భయం భయం' పాటబీ మిస్సమ్మ సినిమాలో 'ధర్మం చెయ్ బాబూ కాణీ ధర్మం చెయ్ బాబూ', ' సీతారాం సీతారాం, సీతారాం జై సీతారాం'బీ ఎత్తుకు పైఎత్తు చిత్రంలో 'ఎవడను కున్నావు' పాటలు వాటిలో కొన్ని మాత్రమే. సినిమాలన్నిటిలోనూ వైవిధ్యమైన పాత్రలు పోషిస్తూ, పాత్రోచితంగా సంభాషణలు నొక్కి వక్కాణించడం హాస్యనటుడిగా ఒక్క రేలంగికే సాధ్యమైంది. అందుకే హీరోతో సమాన ప్రాధాన్యంగా ఉండేలా రచయితలు రేలంగి పాత్రలను తీర్చిదిద్దారు. ఒక హీరో మరియు హీరోయిన్‌కు లభించే జీతం వలె రేలంగి వెంకట రామయ్యకు భారీ మొత్తాన్ని అందించారు. జెమినీ వారు నిర్మించిన 'బాలనాగమ్మ' (1942) చిత్రంలో తలారి రాముడు పాత్ర పోషించిన రేలంగి మళ్ళీ పదిహేడు సంవత్సరాల తరువాత శ్రీవేంకటరామణా వారు నిర్మించిన 'బాలనాగమ్మ' (1959) చిత్రంలో అదే పాత్రను పోషించడం విశేషం. అలాగే 'గొల్లభామ' (1947) చిత్రంలో ధరించిన విదూషకుడి పాత్రనే ఇరవై ఏళ్ల తరవాత 'భామా విజయం' (1967) చిత్రంలో తిరిగి పోషించారు. రేలంగి పోషించిన ఏ పాత్రైనా కథలో ప్రధాన భాగంగా ఉండేదే కానీ, అతికించినట్లు వుండేది కాదు. 'చెంచులక్ష్మి' చిత్రంలో నారదునిగా 'నీలగగన ఘన శ్యామా దేవా' అనే హరినామ కీర్తన చేస్తూ నటిస్తుంటే ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టారు. రేలంగి కోసం 'సరదా సరదా సిగిరెట్టు ఇది దొరల్ తాగు బల్ సిగిరెట్టు' (సిరి సంపదలు), 'అయ్యయ్యో చేతిలో డబ్బులు పోయెనే' (కులగోత్రాలు), 'హరి గోవింద గోవింద' (వెలుగు నీడలు), 'ఇంగ్లీషులోన మ్యారేజి' (ఆరాధన), 'గనగజా తనయం సహృదయం' (వాగ్దానం), 'చెక్కిలి మీద చెయ్యి జేర్చి చిన్నదానా' (మాంగల్య బలం), 'ఆ దేవుడు మనిషిగ పుట్టాలిరా' (అంతస్తులు), 'నీసోకు చూడకుండ నవనీతమ్మో' (తోడి కోడళ్ళు), 'భలేచాన్సులే బలేచాన్సులే' (ఇల్లరికం) వంటి ఎన్నో సరదా పాటలు ఆరోజుల్లో సినిమాల్లో పెడితే ప్రేక్షకులు ఎంతబాగా ఆదరించారో చెప్పాల్సిన పనే లేదు. రేలంగి నటించిన చివరి సినిమా ఎన్టీఆర్ నటించిన 'నిప్పులాంటి మనిషి.

1970లో భారత ప్రభుత్వం రేలంగికి 'పద్మశ్రీ' అవార్డు ఇచ్చి సత్కరించింది. పద్మ పురస్కారం అందుకున్న తొలి హాస్య నటుడు రేలంగి కావడం విశేషం. శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయానికి రేలంగి సెనేట్ సభ్యుడుగా వ్యవహరించారు. ఆంధ్రనాటక కళాపరిషత్తు, హైదరాబాదు వారు 1955లో రేలంగికి ఘనసత్కారం చేశారు.

నాటి అగ్ర కథా నాయకులు

రామారావు, నాగేశ్వరరావు కన్నా ముందే చిత్రసీమలో అడుగు పెట్టినవాడు కావడంతో ఇద్దరూ రేలంగిని ఎంతగానో గౌరవించేవారు. వరవిక్రయం' సినిమాలో భానుమతి నటించడానికి కారకులు రేలంగి. అలాగే అంజలీదేవి 'గొల్లభామ'లో నటించడానికి ఆమెను పుల్లయ్యకు పరిచయం చేసిన వ్యక్తి రేలంగి.

రేలంగి కాస్టింగ్ ఏజంటుగా పనిచేస్తుండడంతో కృష్ణవేణి, పుష్పవల్లి, హైమవతి, భానుమతి, అంజలీదేవి వంటి నటీమణుల్ని సినిమాల్లో పరిచయం చేసే గొప్ప అవకాశం రేలంగికి దక్కింది. 1910లో జన్మించి, 65 వ ఏట 1975 సంవత్సరంలో మరణించిన రేలంగి తెలుగు సినిమా మనగలిగినంత కాలం హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494





# ఆత్మీయ బంధం...
# రక్షా బంధన్



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

**అమ్మానాన్న ప్రసాదించిన అపురూపం అక్క...చెల్లి మధుర జ్ఞాపకాలు మదిలో అనుక్షణం ప్రేమ పిలుపు అందించేది బంధం.... రక్తసంబంధాన్ని మించిన అనుబంధం మరేది లేదంటారు. అమ్మలోని ప్రేమను నాన్నలోని బాధ్యతను స్వీకరించే సోదరులకి చెల్లెళ్ళు, అక్కలు కట్టే కంకణమే రక్షాబంధన్.... కాలం మారినా మారని మనుషులు.... స్వార్థం పెరిగిన నిస్వార్థం పలకరింపులు జీవితానికి అనురాగ రంజితం కల్మష మెరుగని మనస్తత్వానికి ప్రతీక బంధమే రక్షాబంధన్...అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల మధ్య విడదీయలేని ఆత్మీయ అనుబంధం ఒకరి క్షేమాన్ని మరొకరు ఆకాంక్షిస్తూ ఏడాదికోసారి జరుపుకునే సంబరమే రాఖీ పౌర్ణమి. అనుబంధాల దారిలో అభిమానం దారం చుట్టి బంధానికి శ్రీకారం పలికేది రక్షాబంధన్. సోదరీమణులను జీవితాంతం కనిపెట్టుకుని, ఆపదల్లో ఆనందంలో తోడుండాలని కోరుతూ సోదరీమణులు తమ సోదరుల కుడిచేతి మణికట్టుకు కంకణం కడుతుంది. దీన్నే రాఖీ బంధం, రక్షాబంధన్ అని పిలుస్తారు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడడానికి మన జాతీయ నేతలు ఈ రక్షాబంధన్ను ఒక అస్త్రంగా ఉపయోగించేవారు. యుద్ధాలను నివారించిన ఘనత కూడా ఈ రక్షాబంధన్‌కు ఉందనే చెప్పచ్చు.**

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక

## జన్మ జన్మలా అనుబంధమే రాఖీ

## నేడు రాఖీ పౌర్ణమి వేడుక

**పుట్టింట్లో సందడే..సందడి..**
రాఖీ పండుగతో ఏడాదికోసారి ఆడబిడ్డలకు పుట్టింటికి వచ్చే అవకాశం కలుగుతుంది. జ్ఞాపకాలను నెమరు వేసుకునే వీలు చిక్కుతుంది. ఎంత తిట్టుకున్నా..ఎంత కొట్టుకున్నా చిట్టి చెల్లెల్లంటే ఎవరికైనా ప్రేమే.. కసురుకున్నా.. కోపగించుకున్నా అక్కంటే ఏ తమ్ముడికైనా రాఖీ పండుగ తోబుట్టువుల మధ్య జరిగే అపురూపమైన వేడుక ఇది. ఒక చిన్న తాడు (రాఖీ) రక్తం పంచుకుని పుట్టిన ఇద్దరి మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుంది. ప్రతి ఇంట్లో జరిగే ఇంద్రజాలం. ప్రతి కుటుంబంలో జరిగే పండుగ రాఖీ. రాఖీ కట్టేందుకు వచ్చిన అక్కలు చెల్లెళ్లతో పుట్టింట్లో సందడే సందడి నెలకొంటుంది. మిఠాయిలు పాయసంతో నోరుతీపి చేసుకోవడం ఆనవాయితీ. తోబుట్టువులకే కాకుండా సోదర వాత్సల్యంతో ప్రతి ఒక్కరికి రాఖీలు కట్టవచ్చు.

**పల్లెల్లో పండుగ వాతావరణం..**
రాఖీ సందర్భంగా సోదరుడు సోదరికి బట్టలు పెట్టడం, కానుకలు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. రాఖీ పండుగ రోజున అక్క చెల్లెళ్ళు కచ్చితంగా పుట్టింటికి చేరుతారు. అన్నదమ్ములకు రాఖీ కట్టి మిఠాయి తినిపిస్తారు. సోదరులు తమకు తోచినంతలో అక్కాచెల్లెళ్లకు కట్నకానుకలు పెడతారు. ఎంత ఇచ్చిన అదే మహాభాగ్యం స్వీకరించి ఆడపడుచులు లక్షల కోట్ల విలువైన ఆశీర్వచనాలు ఇస్తారు అన్నదమ్ములతో తమ కష్టసుఖాలు చెప్పుకుంటారు. దీంతో పల్లెలతో పాటు పట్టణాల్లో కూడా పండుగ వాతావరణం నెలకొంటోంది.

**రాఖీ పండుగ నేపథ్యం**
రాఖీ పండుగ గురించి పురాణాల్లో కొన్ని కథలున్నాయి. భాగవతం.. భవిష్య పురాణంలో కూడా కొన్ని కీలక ఘట్టాలున్నాయని పండితులు చెబుతున్నారు. మహాభారత యుద్ధంలో జరిగిన ఓ సంఘటన నుంచి రాఖీ పండుగ పుట్టిందని పురాణాల ద్వారా తెలుస్తుంది. ఆ తరువాత దేవుళ్లు కూడా రక్షాబంధనాన్ని జరుపుకున్నారని పండితులు చెబుతున్నారు. భారతంలో శ్రీకృష్ణుడు శిశుపాలుడిని వధించాల్సిన సమయంలో సుదర్శన చక్రాన్ని ప్రయోగిస్తారు. అప్పుడు కృష్ణుడి చేతికి గాయమవుతుంది. ఆ గాయాన్ని చూసిన వెంటనే పంచపాండవుల భార్య అయిన ద్రౌపది... తన చీర కొంగును చించి శ్రీకృష్ణుడి వేలుకి రక్షగా చుడుతుంది. అప్పుడు కృష్ణుడు... నీకు ఎటువంటి సమయంలోనైనా ఎలాంటి ప్రమాదం వచ్చినా నన్ను తలుచుకో కాపాడతాను' అని అభయమిస్తాడు. తర్వాత దుర్యోధనుడి సోదరుడు దుశ్శాసనుడు నిండుసభలో ద్రౌపది చీరను లాగి అవమానించినప్పుడు శ్రీకృష్ణుడు చీరలు అందించి ఆదుకున్నాడు. అలా ద్రౌపది గౌరవమర్యాదలను కాపాడటానికి రాఖీ కారణమైంది. ఈ సంఘటనే రక్షాబంధనానికి నాందిగా నిలిచిందని చెప్తారు. బలి చక్రవర్తి కోరిక మేరకు శ్రీ మహావిష్ణువు అతనతో పాటు పాతాళంలో ఉండిపోతాడు. అప్పుడు శ్రీమహాలక్ష్మి వెళ్లి బలిచక్రవర్తికి రక్షాబంధనం కట్టి, తన భర్తను వైకుంఠానికి తీసుకువస్తుంది. అందుకే రక్షా బంధానికి ఇంత ప్రాధాన్యత ఏర్పడిందని పురాణాలు చెబుతున్నాయి.

**యజ్ఞోపవీతం..**
శ్రావణ పూర్ణిమనే జంధ్యాల పూర్ణిమగా జరుపుకుంటారు. యజ్ఞోపవీతధారణ అధికారం ఉన్న శ్రావణ పూర్ణిమ రోజు మార్చుకుంటారు. ఇదే సందర్భంగా ఉపనయనం అయిన బ్రాహ్మణ వైశ్య పద్మశాలి ఇతర కులస్తులు యజ్ఞోపవీతాలను మార్చుకుంటారు. పాతవాటి స్థానంలో కొత్తవాటిని ధరిస్తారు. పద్మశాలీలు ఉదయాన్నే జంధ్యాలను మార్చుకుని సాయంత్రం వేళ మార్కండేయ స్వామి రథోత్సవం నిర్వహిస్తారు. ఎడ్లబండిపై లేదా వాహనంపై మగ్గాన్ని నిలిపి బట్టలు వేస్తూ పట్ట వీధుల్లో రథాన్ని నడిపిస్తారు. రథోత్సవంలో నేసిన బట్టను మార్కండేయునికి సమర్పించుకుంటారు.

**ఆన్‌లైన్‌లలో రాఖీల కొనుగోలు..**
ఉద్యోగాలు, వివాహాలు, పాశ్చాత్య సంస్కృతి ఇలాంటి కారణాలు ఏమైనా ప్రస్తుతం కుటుంబ సభ్యులంతా ఒక చోట ఉండే పరిస్థితులు లేకుండా పోయాయి. ఇందులో భాగంగానే సోదర సోదరీమణులు వేర్వేరు ప్రాంతాల్లో దూరంగా నివసిస్తున్నారు. వారంతా రాఖీ పండుగను ఆన్లైన్ ద్వారా నిర్వహించుకుంటున్నారు. దూరప్రాంతాల్లో ఉంటున్నవారు ఒకప్పుడు రాఖీ కొనుగోలు చేసి కొరియర్, పోస్టల్ సర్వీసుల ద్వారా నాలుగైదు రోజుల ముందుగానే పంపేవారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరిగిపోవడంతో ఆన్లైన్ షాపింగ్లో నచ్చిన రాఖ్ని కొనుగోలు చేసి అడ్రస్కు సోదరులు ఉండే చిరునామాకు నమోదు చేస్తున్నారు. రెండు మూడు రోజుల ముందుగానే ఇలా బుక్ చేస్తుండటంతో పండుగ రోజు కల్లా సోదరుడికి రాఖీ చేరుతుంది. దీంతో పాటు సోషల్ మీడియా ద్వారా రక్షాబంధన్ శుభాకాంక్షలు చెప్పుకుంటూ వారి మధ్య ఉన్న అనుబంధాన్ని పంచుకుంటున్నారు.



# పీఎఫ్‌తో రూ.5కోట్లు

## మీ జీతంతో ఈ అద్భుతాన్ని ఎలా సృష్టించాలో తెలుసా..?




ఉద్యోగికి పీఎఫ్ అనేది అత్యవసర సమయంలో ఆదుకునే బంగారు నిధి లాంటిది. ఉద్యోగి జీతం నుంచి కట్ చేసిన డబ్బుకు సమానంగా కంపెనీ కూడా పీఎఫ్ కడుతుంది. కష్టకాలంలో పీఎఫ్ ఎంతో ఉపయోగపడుతుంది.రిటైర్మెంట్ తర్వాత పెన్షన్ వంటి సౌకర్యాలను అందిస్తుంది. అకౌంట్ ఓపెన్ చేసిన 6నెలల తర్వాత నుంచి ఎప్పుడు కావాలంటే అప్పుడు పీఎఫ్ విత్ డ్రా చేసుకోవచ్చు. ఒకవేళ మీ జీతం రూ.50 వేలు అయితే.. మీరు పీఎఫ్ ద్వారా రూ.5కోట్లు అందుకోవచ్చు. అది ఎలాగో ఈ స్టోరీలో తెలుసుకుందాం..
పీఎఫ్ పథకం కింద.. ఉద్యోగులు, యజమానులు ఇద్దరూ ప్రతి నెలా ప్రాథమిక జీతంలో 12శాతం కంట్రిబ్యూషన్ చేస్తారు. ఎంప్లాయ్ జీతం నుండి కట్ అయిన 12శాతం పూర్తిగా మీ ఈపీఎఫ్ ఖాతాలోకి వెళుతుంది. యజమాని నుంచి జమ చేసింది మాత్రం భాగాలుగా విభజించారు. 8.33శాతం పెన్షన్‌కు, 3.67శాతం ఈపీఎఫ్ ఖాతాకు వెళుతుంది. దీనిపై వడ్డీ కూడా వస్తుంది.

**PF పై వడ్డీ..**
గతంలో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ పీఎఫ్‌పై వార్షిక వడ్డీని 8.15 శాతం అందించేది. దీనిని ఇప్పుడు ఆ శాఖ 8.25 శాతానికి పెంచింది.


**ఇలా అయితే..**
మీరు 20 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో పనిచేస్తుంటే.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఆ కంపెనీ పీఎఫ్ కడుతుంది. మీ జీతం నెలకు రూ. 50 వేలు అని అనుకుంటే.. మీరు 30 ఏళ్ల వయస్సులో కంపెనీలో జాయిన్ అయితే.. నిబంధనల ప్రకారం, కంపెనీ మీ జీతంలో 12 శాతం పీఎఫ్‌లో జమ చేస్తుంది. అంతే మొత్తాన్ని కంపెనీ కూడా జమ చేస్తుంది. దీంతో పాటు జీతం ఏటా 10 శాతం పెరిగితే, పదవీ విరమణ తర్వాత అంటే 58 ఏళ్ల తర్వాత 8.25 శాతం వడ్డీ ప్రకారం, మీ అకౌంట్‌లో రూ. 5 కోట్ల కంటే ఎక్కువ ఉంటుంది. మీ మొత్తం నిధి రూ. 5,13,74,057 అవుతుంది. ఇలా పీఎఫ్ ద్వారా రూ.5 కోట్ల నిధిని జమ చేయవచ్చు.
ప్రభుత్వ బాండ్లు -సెక్యూరిటీలు: కాగా పీఎఫ్ డబ్బును ఈపీఎఫ్వో తన వద్దే ఉంచుకోకుండా సురక్షితమైన పథకాలలో పెట్టుబడి పెడుతుంది. తన నిధులలో 15శాతం స్టాక్ మార్కెట్‌తో అనుసంధానించబడిన ETFలలో పెట్టుబడి పెడుతుంది. పెన్షన్, బీమా ప్రయోజనాలు కూడా అందుబాటులో ఉన్నాయి. యజమాని EPSలో జమ చేసిన 8.33శాతం మీ పదవీ విరమణ తర్వాత నెలవారీ పెన్షన్‌కు ఆధారం అవుతుంది. మీరు 10 ఏళ్లు %జూఖీ% పథకానికి నిరంతరం డబ్బు కడుతుంటే, మీరు 58ఏళ్ల తర్వాత పెన్షన్ పొందుతారు. దీనితో పాటు %జుణూ×% పథకం కింద, ఉద్యోగి అకాల మరణంపై కుటుంబానికి బీమా ప్రయోజనం కూడా లభిస్తుంది.

## ప్రభుత్వం గ్రీన్ ఇంధన విధానాన్ని విస్తరించడానికి ప్రయత్నాలు

ప్రభుత్వం గ్రీన్ ఇంధన విధానాన్ని విస్తరించడానికి అన్ని ప్రయత్నాలు చేస్తోంది. దేశంలో ఇథనాల్-మిశ్రమ పెట్రోల్ వాడకం వేగంగా పెరగడం ప్రారంభమైంది. ప్రభుత్వ గ్రీన్ ఫ్యూయల్ పాలసీని, రోడ్లపై ఇంధనంతో నడిచే వాహనాల లక్ష్యాన్ని నెరవేర్చడానికి కంపెనీలు పెద్ద అడుగు వేసినప్పటికీ..ప్రజలు 20 ఇంధనంపై ఆందోళన వ్యక్తం చేయడం చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో ఇథనాల్ గురించి పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. E20 పెట్రోల్‌ను 20 శాతం ఇథనాల్‌తో కలిపితే మైలేజ్‌లో భారీ తగ్గుదల ఉంటుందని పలువురు చెబుతున్నారు. ముఖ్యంగా ఇథనాల్ మిశ్రమ ఇంధనం వాహనాల ఇంధన ట్యాంక్, ఇంజిన్‌కు నష్టం కలిగిస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఆందోళనల నేపథ్యంలో కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. అటువంటి ఆరోపణలు కరెక్ట్ కాదని తెలిపింది. ఇంధన సామర్థ్యంపై ఈ20 ప్రభావం చాలా తక్కువ స్పష్టం చేసింది. మైలేజ్ 1 నుండి 2 శాతం తగ్గవచ్చని తెలియజేసింది. మెరుగైన ఇంజిన్ ట్యూనింగ్ మరియు E20 అనుకూల భాగాలను ఉపయోగించడం ద్వారా ఈ తగ్గుదలను తగ్గించవచ్చు

## మలబద్ధకం, జీర్ణ సమస్యలకు
# బాబా రామ్‌దేవ్ చెప్పిన చక్కటి పరిష్కారం!

**మలబద్ధకం, జీర్ణ సమస్యలకు బాబా రామ్‌దేవ్ చెప్పిన చక్కటి పరిష్కారం!**



నేటి బిజీ జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు చాలా సాధారణం అవుతున్నాయి. ఇందులో కడుపు సంబంధిత సమస్యలు కూడా ఉన్నాయి. జంక్ ఫుడ్, ప్యాక్ చేసిన ఆహారం, నూనె, కారంగా ఉండే ఆహారాలు రోజూ తింటే జీర్ణక్రియపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. ఈ రోజుల్లో కడుపులో గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం సమస్య సర్వసాధారణంగా మారుతోంది. దీనిని వదిలించుకోవడానికి చాలా మంది మందులు కూడా వాడుతుంటారు.మలబద్ధకం సమస్యను నియంత్రించడానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. దీనితో పాటు దాని నుండి ఉపశమనం పొందడానికి సహాయపడే కొన్ని కూరగాయలు, పండ్లు కూడా ఉన్నాయి వాటిని ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇటీవల పతంజలి వ్యవస్థాపకుడు, యోగా గురువు బాబా రామ్‌దేవ్ తన సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక పోస్ట్‌ను పంచుకున్నారు. దీనిలో మలబద్ధకం సమస్యను తగ్గించడం గురించి ఆయన చెప్పారు.

**రెడ్ డ్రాగన్ ఫ్రూట్స్**
పతంజలి వ్యవస్థాపకుడు, యోగా గురువు బాబా రాందేవ్ మాట్లాడుతూ ఎర్ర డ్రాగన్ ఫ్రూట్ కడుపుకు చాలా ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఇది రక్తాన్ని పెంచడంలో కూడా సహాయపడుతుంది. మలబద్ధకం సమస్యను తగ్గించడంలో ఎర్ర డ్రాగన్ ఫ్రూట్ చాలా ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన వీడియోలో పేర్కొన్నారు. దీనితో పాటు దీనిని తినడం వల్ల చర్మం మెరుస్తూ ఉంటుంది. శరీరంలో శక్తిని నిలుపుకుంటుంది. మలబద్ధకానికి ఇది ఒక అద్భుతమైన ఔషధంగా ఆయన అభివర్ణించారు.

**గుల్కండ్ ప్రయోజనకరమైనది**
మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడానికి ఇంటి నివారణల గురించి బాబా రామ్ దేవ్ వివరించారు. దీని కోసం అతను గులాబీ పువ్వు చాలా ప్రయోజనకరంగా ఉందని వర్ణించాడు. గులాబీ మెదడు, కడుపు, ఆమ్లతకు ఔషధమని అతను చెప్పాడు. ఇందులో అతను గులాబీతో తయారు చేసిన గుల్కంద్ గురించి చెప్పాడు.దీన్ని తయారు చేయడానికి గులాబీ రేకులను తీసుకొని వాటిని సరిగ్గా శుభ్రం చేయండి. దానిని ఒక గిన్నెలోకి తీసుకోండి. ఇప్పుడు దానికి చక్కెర మిఠాయిని వేసి బాగా రుబ్బుకోండి. దీని తర్వాత, దానికి కొద్దిగా తేనె జోడించండి. ఇప్పుడు అది రుచికరంగా, బాగా జీర్ణం కావడానికి, దానికి కొద్దిగా నల్ల మిరియాలు వేసి బాగా రుబ్బుకోండి. దానికి కొద్దిగా ఏలకులు వేసి బాగా కలపండి. ఇప్పుడు దానిని ఒక గాజు పాత్రలో వేసి ఎండలో ఉంచండి. మలబద్ధకం, ఆమ్లత్వం లేదా గ్యాస్ సమస్యలు ఉన్నవారికి, గులాబీ గుల్కండ్ ఒక ఔషధం లాంటిది. ఇది పెద్దప్రేగు శోథ సమస్యలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు దీన్ని తాజాగా తయారు చేసి తింటే, అది మంచిది.

## మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులకు
# పట్టంగట్టిన భారతీయులు

**రాఖీ సందర్భంగా 17 వేల కోట్ల వ్యాపారం జరుగుతుందని అంచనా**

సోదరులు , సోదరీమణులు ప్రేమతో జరుపుకునే అతిపెద్ద పండుగ రాఖీకి కేవలం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉంది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీ నుంచి గల్లీ వరకూ మార్కెట్లలో షాపింగ్ చేయడానికి జనం భారీగా తరలివస్తున్నారు.మన దేశంలో వ్యాపారుల సంస్థ అయిన కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ ఈ పండుగకు సంబంధించి ఒక అంచనా వేసింది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా రాఖీ పండగ సందర్భంగా జరిగిన వ్యాపారం దాదాపు రూ.17,000 కోట్లు ఉంటుందని అంచనా వేసింది.దీనితో పాటు స్వీట్లు, పండ్లు, బహుమతుల కోసం దాదాపు రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తున్నారని అంచనా. ఈసారి మార్కెట్లో లభించే రాఖీలు చాలా ప్రత్యేకంగా ఉన్నాయి. రాఖీలలో కూడా అనేక కొత్త డిజైన్లు, థీమ్‌లు కనిపిస్తున్నాయి.

**మార్కెట్లలో కనిపించే స్వావలంబన**
ప్రత్యేకత ఏమిటంటే ఈసారి చైనాలో తయారు చేసిన రాఖీ లేదా పండుగ వస్తువులు మార్కెట్లో అస్సలు అందుబాటులో లేవు. ఈ సంవత్సరం రాఖీ పండుగ అన్నదమ్ముల, అక్కాచెల్లెల ప్రేమకు మాత్రమే కాదు, దేశభక్తి, స్వావలంబన భారతదేశం స్ఫూర్తిని కూడా కలిగి ఉంది. ఆపరేషన్ సిందూర్ సందర్భంగా దేశ సైన్యం తన ధైర్యాన్ని ప్రదర్శించింది. క్విట్ ఇండియా ఉద్యమం కూడా ఆగస్టు 9న జరుపుకుంటారు. ఈ ఏడాది రాఖీ పండుగ కూడా అదే రోజున జరుపుకోనున్నారు. అందువల్ల ఈసారి రాఖీ పట్ల మార్కెట్లలో భిన్నమైన ఉత్సాహం, దేశభక్తి భావన కనిపిస్తుంది.ఈసారి రాఖీ దేశభక్తికి, సోదర సోదరీమణుల ప్రేమకు ప్రతీకగా ఉంటుందని చాందినీ చౌక్ ఎంపీ, అఖిల భారత వర్తకుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ అన్నారు. ముఖ్యంగా సైనికులకు అంకితం చేసిన రాఖీలకు డిమాండ్ కూడా బాగా పెరిగింది. ప్రతి నగరంలో సైనికులకు రాఖీ కట్టి వారిని సత్కరిస్తున్నారు. ఈసారి మార్కెట్లో అనేక కొత్త , ప్రత్యేకమైన డిజైన్ల రాఖీలు కనిపిస్తున్నాయి. సాంప్రదాయ రాఖీలతో పాటు, వోకల్ ఫర్ లోకల్, డిజిటల్ రాఖీ, మోడీ రాఖీ, ఆత్మనిర్భర్ భారత్ రాఖీ, జై హింద్ రాఖీ, వందేమాతరం రాఖీ వంటి అనేక థీమ్ ఆధారిత రాఖీలు బాగా అమ్ముడవుతున్నాయి.



## ఫ్రీ క్రెడిట్ కార్డ్ తీసుకుంటే
# లాభమా? నష్టమా?

**-పూర్తిగా తెలుసుకుంటే బతికిపోతారు..**



హలో సార్.. క్రెడిట్ కార్డ్ తీసుకోండి, మంచి లిమిట్‌తో వస్తుంది అంటూ కొంతమంది ఫోన్లు చేసి క్రెడిట్ కార్డులు అండగడుతుంటారు. ఫ్రీగానే వస్తుందంటూ కొంతమంది అలాంటి ఫ్రీ క్రెడిట్ కార్డులు తీసుకుంటారు.కార్డు అయితే ఫ్రీగానే ఇస్తారు కానీ, దాని వెనుక కనిపించని హైడింగ్ ఛార్జీలు బాగానే ఉంటారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.. అధిక వడ్డీ రేట్లు.. యానువల్ ఫీజు లేనప్పటికీ, ఈ కార్డులు అధిక వడ్డీ రేట్లను కలిగి ఉండవచ్చు. తద్వారా మీ కార్డు వాడకం మరింత ఖరీదైనదిగా మారుతుంది. 'లైఫ్ టైమ్ ఫ్రీ' క్రెడిట్ కార్డు కోసం దరఖాస్తు చేసేటప్పుడు ఈ విషయాన్ని గమనించండి. విదేశీ లావాదేవీ మార్పిడి ఫీజు.. వార్షిక ఫీజు లేనప్పటికీ, ఈ కార్డులకు ఫారెక్స్ మార్క్-అప్ ఫీజు (2 నుండి 4 శాతం మధ్య) ఉండవచ్చు. ఇది యూఎస్ డాలర్ లేదా బ్రిటిష్ పౌండ్లు వంటి విదేశీ కరెన్సీలో ఏదైనా ఉత్పత్తి లేదా సర్వీస్ కోసం చెల్లింపు సమయంలో వసూలు చేస్తారు. ఓవర్ లిమిట్ ఫీజు.. మీరు నగదు ఉపసంహరణను ఎంచుకున్నప్పుడు లేదా క్రెడిట్ లిమిట్ దాటి కార్డును ఉపయోగించినప్పుడు, బ్యాంకు దానిపై ఓవర్ లిమిట్ ఫీజును విధించవచ్చు. ఇది గుర్తుంచుకోవలసిన మరొక అంశం. ఆలస్య చెల్లింపు పెనాల్టీలు.. కార్డు జీవితకాలం ఉచితం అయినప్పటికీ క్రెడిట్ కార్డు బిల్లును సకాలంలో చెల్లించనప్పుడు ఆలస్య చెల్లింపు పెనాల్టీలు ఉండవచ్చు. ఇది ఇతర కార్డుల కంటే ఎంత ఎక్కువగా ఉందో చూసుకోవాలి. ఇనాక్టివిటీ ఫీజులు.. కొంత మంది కార్డును తరచుగా ఉపయోగించరు. దీనికిగానూ కొన్ని కార్డు ప్రొవైడర్ సంస్థలు ఫీజు విధించవచ్చు. మునుపటి సంవత్సరంలో మొత్తం ఖర్చు ఒక పరిమితిని దాటినప్పుడు మాత్రమే బ్యాంకులు కొన్ని కార్డులకు వార్షిక రుసుమును మాఫీ చేస్తాయి. ప్రాసెసింగ్ ఫీజు.. ఇది బ్యాంకులు విధించే సాధారణ ఫీజు కానప్పటికీ, ప్రాసెసింగ్ లేదా నిర్వహణ ఖర్చుల కోసమంటూ దీన్ని బ్యాంకులు చేస్తాయి. ఇది మీ కార్డుకు సాధారణంగానే ఉందా లేదా మరీ ఎక్కువగా ఉందా అన్న అన్న విషయాన్ని గమనించాలి.

## పెరుగుతున్న బంగారం ధర..

బంగారం ధరలు అనేవి రోజు రోజుకు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. మన దేశంలో బంగారానికి ఉన్న డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.చాలా మంది ఎక్కువగా కొనడానికి ఇష్టపడే దాంట్లో బంగారమే ముందుంటుంది. కానీ ప్రస్తుతం గోల్డ్ రేట్స్ అనేవి ఆకాశాన్నంటుతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి. ఇప్పటికే గోల్డ్ రేట్స్ లక్షమార్క్ దాటిన విషయం తెలిసిందే. కాగా, నేడు శుక్ర వారం అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం.ఆగస్టు 8, 2025న 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,560 గా ఉండగా,22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.94,010గా ఉంది.ఆగస్టు 07, 2025 శుక్రవారం (నిన్న)24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,02,550గా ఉండగా,నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.102,560గా ఉంది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర నిన్న రూ.94,000గా ఉండగా, నేడు రూ.10 పెరగడంతో గోల్డ్ రేట్ రూ.94,010గా ఉంది.ప్రముఖ నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే.. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,02,560ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.94,010 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,27,000లుగా ఉంది.

## భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను
# పరిశీలించిన కార్పొరేటర్



నాచారం, ఆగస్టు 8 ( నినాదం) : నాచారం డివిజన్ స్నేహపురి కాలనీ లో ఐదు లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పరిశీలించారు. చాలా కాలంగా ఉన్న సమస్యను పరిష్కరిస్తున్నందుకు కాలనీవాసులు కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. డ్రైనేజీ నిర్మాణం తరువాత సిమెంటు రోడ్డు వేయాలని కోరడం జరిగింది దానికి కార్పొరేటర్ ప్రతిపాదనలు పంపడం జరిగిందని తొందర్లోనే నిధులు మంజూరు చేయించి రోడ్లు కూడా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె జె యన్ రెడ్డి, భూపాల్ రెడ్డి, వెంకటస్వామి, భూమయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సీవరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరూ కల్యాణలక్ష్మీ
# పథకాన్ని వినియోగించుకోవాలి

### కొలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ శ్రీ రామ్ నగర్ బేకారి గడ్డ వాసులు మధుపతి ప్రభు లింగం కుమార్తె మధుపతి సంగీతకు రూ. 1,00 116/- ల కల్యాణ లక్ష్మి చెక్కును నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి అందజేశారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ అర్హులైన వారందరూ కల్యాణ లక్ష్మీ పథకాన్ని వినియోగించుకోవాలని, పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గఫార్, ఖలీమ్, అసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## యాప్రాల్, కందిగూడలో శ్రావణమాస బోనాల ఉత్సవాలు

### విశిష్ట అతిథిగా బండార దత్తాత్రేయ



జవహర్ నగర్/ యాప్రాల్ ఆగస్టు8 (నినాదం): పండగలు ఐక్యతకు చిహ్నాలని అవి మన సంస్కృతి సాంప్రదాయాలకు ఆభరణాలని యాప్రాల్, కందిగూడా సీనియర్ బిజెపి నేత సంగోజి పరమేష్ పేర్కొన్నారు. శ్రావణ మాస బోనాల పండగ సందర్భంగా యాప్రాల్, కందిగుడలో ఉన్న తోట మైసమ్మ, మహంకాళి, నల్ల పోచమ్మ, రేణుక ఎల్లమ్మ ల ఆలయాలకు ఆదివారం జరగబోయే బోనాల ఉత్సవాల సందర్భంగా శుక్రవారం స్థానిక బిజెపి నేతలు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయకు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా పరమేష్ మాట్లాడుతూ పండుగలు ఐక్యతకు చిహ్నాలని అమ్మవార్ల దయ ఉంటేనే భక్తులు సుఖ సంతోషాలతో వర్ధిల్లుతారని ఆ అమ్మ వాళ్ళ అనుగ్రహం ప్రజలపై ఉండాలని అమ్మ వాళ్ళ బోనాల ఉత్సవాలకు విశిష్ట అతిథిగా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆహ్వానించామని తెలిపారు. ఈ బోనాల ఉత్సవాలకు గౌరవ అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ ,మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ సైదయ్యలు విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ దేవి
# ఆలయంలో రక్షా బంధన్ మహోత్సవం

### రక్షాబంధన్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు



కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహదేవపురంలోని శ్రీ మాతా యోగాన్నపూర్ణేశ్వరి' దేవాలయ ప్రాంగణంలో ఘనంగా రక్షా బంధన్ ఉత్సవం నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ సంఘ్ కార్యకర్తలు, బిజెపి నాయకులు గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొని రక్షలు కట్టుకున్నారు.నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మనందరం దేశానికీ, ధర్మానికీ రక్ష అంటూ ఒకరికొకరు రక్షా బంధనాలు కట్టుకున్నారు. తదనంతరం సంఘ ప్రార్థన చేశారు.ఈ కార్యక్రమంలో సత్య కాటేపల్లి, పరమేశ్వర్, రచ్చ చక్రధర్, డా. ఎమ్ఆర్ఎస్ రాజు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన రుచికరమైన పదార్థాలను
# వినియోగ దారులకు అందించాలి

### మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు



అల్వాల్. ఆగస్టు 8( నినాదం న్యూస్) : నాణ్యమైన రుచికరమైన పదార్థాలను వినియోగ దారులకు ప్రజలకు అందించి మన్న లను పొందినప్పుడే వ్యాపారం సజావుగా సాగి అభివృద్ధి చెందుతారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు.అల్వాల్ డివిజన్ కిష్టమ్మ ఎన్క్లేవ్ నాగిరెడ్డి కాలనీ చౌరస్తాలో ఏ ఆర్ కె టిఫిన్స్ మరియు క్యాటరింగ్ ను నిర్వాహకులు ఆకుల కొండల్ తో కలిసి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హను మంత రావు. ఆయన మాట్లాడుతూ సూచి శుభ్రత, శ్రేష్టత మరియు వినియోగదారుని సంతృప్తి పొందే విధంగా ఆహార పదార్థాలను అందించాలని నిర్వాహకులకు సూచించారు. కాంగ్రెస్ నాయకులు కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, ప్రేమ్ కుమార్ , లక్ష్మీకాంతరెడ్డి ,సూర్యకిర ణ్, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, సంతోష్ రెడ్డి, ఉదయ్, దేవేందర్, అశోక్, మధు, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, గాయత్రి, భవత, శశికళ, సత్యనారాయణ, కిషోర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

### ఏఎన్‌సీ కేసులపై ఆరా, వర్షకాలం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందికి సూచనలు చేసిన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి



మేడ్చల్ మల్కాజిగిరి,ప్రతినిధి, ఆగస్టు8,(నినాదం): కాప్రా మండలం జవహర్‌నగర్ పి హెచ్ సి సెంటర్ ను జిల్లా కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేసారు. పరిసరాలాలను పరిశీలించారు. సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఎన్ సి ఎన్ని కేసులు మిస్ అవుతున్నాయని, పరీక్షలకు రానివారిని ఏవిధంగా గుర్తిస్తున్నారని గైనకాలజిస్టు డాక్టరును అడిగి తెలుసుకున్నారు. ఎఎన్ సి పరీక్షలకు రానివారిని గుర్తించి ఆశావర్కర్లు, ఎఎంసిల ద్వారా వారికి కౌన్సిలింగ్ ఇప్పించాలని కలెక్టరు తెలిపారు. సి సెక్షన్ వరకు వెళ్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకునేలా పేషంట్లకు జాగ్రత్తలు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు ల్యాబరేటరీని పరిశీలించిరోజుకు ఎన్ని పరీక్షలు చేస్తున్నారని,ఇక్కడ ఎన్ని పరీక్షలు అందుబాటులో ఉన్నాయని, ఇక్కడ లేని పరీక్షలు ఎక్కడ చేయిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. . ఓపి పేషంట్ల నమోదు రిజిస్ట్రేషన్ హిస్టరీ అప్ డేట్ అవుతుందా అని కలెక్టర్ ఆరా తీసారు. కలెక్టర్ ఆసుపత్రి మొత్తం కలియ తిరిగి పరిశీలించి, అవసరమైన మరమ్మత్తులకు ఎస్టిమేషన్స్ వేసి తనకు పంపాలని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ కు సూచించారు. రోగులకు అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, పరిశీలించి వైద్య సిబ్బందికి తగు సూచనలు చేశారు. పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం వైద్య శాఖను బలోపేతం చేస్తూ పటిష్ట కార్యచరణ ద్వారా ముందుకు పోతుందని దానికి అనుగుణంగా వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉందని, జిల్లాలోని ఆరోగ్య కేంద్రాలను పటిష్టంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన, మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ ఉమా గౌరీ , మెడికల్ ఆఫీసర్ సుష్మ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనం
# చేసిన అసిస్టెంట్ కలెక్టర్



కొడంగల్, ఆగస్టు,08 (నినాదం) : కొడంగల్ పట్టణం లోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాలలో వికారాబాద్ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హర్షచౌదరి విద్యార్థుల తో కలిసి భోజనం చేశారు. పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, విద్యార్థుల తో కలిసి భోజనం చేసి, వంటకాలను పరిశీలించారు. అనంతరం తరగతి గదులు, డార్మెటరీ గదులను పరిశీలించి, ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం తోపాటు అన్ని రకాల వసతులు కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె.నగేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలకు పసుపు బొట్టు, చీరల పంపిణీ

### జేఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ సతీమణి రెడ్డి శెట్టి నాగరాణి



జవహర్ నగర్, ఆగస్టు 8 (నినాదం) : శ్రావణ మహాలక్ష్మిని భక్తిశ్రద్ధలతో ఎవరైతే పూజిస్తారో వారి అందరి కోరికలు తీర్చే కల్పవల్లి ఆ మహాతల్లి వరమహాలక్ష్మి అని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ సతీమణి రెడ్డి శెట్టి నాగరాణి పేర్కొన్నారు. శుక్రవారం శ్రావణమాస వరలక్ష్మి వ్రతం సందర్భంగా కార్పొరేషన్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు మహిళలకు పసుపు బొట్టు చీరలను పంపిణీ చేసిన సందర్భంగా రెడ్డి శెట్టి నాగరాణి మాట్లాడుతూ తల్లి వర మహాలక్ష్మిని ఎవరైతే భక్తి శ్రద్ధలతో పూజిస్తారో వారి అందరి కోరికలను తీర్చే కల్పవల్లి అని సాక్షాత్తు శ్రీ మహా విష్ణువు సహధర్మచారిని అని అన్నారు. కార్పొరేషన్ పరిధి .లోని ఉన్న మహిళలు వరలక్ష్మి అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని వరలక్ష్మీ అమ్మవారి దయతో కార్పొరేషన్ పరిధిలో ఉన్న మహిళలందరూ అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నారని తెలిపారు. శుక్రవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్లోని అంగన్వాడి స్కూల్ వద్ద శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని 100 మంది గర్భిణీ స్త్రీలకు పసుపు బొట్టు చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రెడ్డి శెట్టి శ్రీనివాస్ రెడ్డి శెట్టి నాగరాణి మాట్లాడుతూ మహిళలు దీర్ఘకాలం సుమంగళిగా ఉండేందుకు ఈ వ్రతం నిర్వహించామని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరము కూడా పసుపు బొట్టు చీరలను అందజేస్తున్నానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కమిటీ సభ్యులు, బుడిగే సవిత గౌడ్, మౌనిక రెడ్డి, రజిత, వసంత, మౌనిక, అంగన్ వాడి టీచర్స్ బాలామని, డివిజన్ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



కొడంగల్, ఆగస్టు8 (నినాదం): కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జీ, ముఖ్యమంత్రి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి జన్మదినం వేడుకలు కొడంగల్ లో ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అరబ్, రేమేష్, దస్తప్ప, అశోక్, వెంకటేష్, ప్రవీణ్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాది పేదల సంక్షేమం ప్రభుత్వం

### కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, ఆగస్టు8 (నినాదం): కంటోన్మెంట్ నియోజ కవర్గంలో 62 మంది లబ్ధిదారులకు మంజూరు అయిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పికెట్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో అధికారులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, పేద కుటుంబాలు ఆడపిల్లల పెళ్లిళ్లు చేసి అప్పుల పాలు కావద్దు అనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం ద్వారా 1,16,000 /- రూపాయలను అందిస్తుందని, ఈరోజు 62 కుటుంబాలకు చెక్కుల పంపిణీ చేయడం ఆనందంగా ఉందని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని అధికారులతో నిరంతరం పర్యవేక్షించి చెక్కుల పంపిణీ ఆలస్యం కాకుండా చూస్తున్నారని, అధికారులు కూడా నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలిపారు.

# వర్షాకాలంలో ముంపు నివారణ చర్యలు



అల్వాల్, ఆగస్టు 8 (నినాదం న్యూస్) : వర్షాకాలంలో ముంపు నివారణకు చర్యలు చేపడుతున్నామని హైడ్రాధికారులు మరియు బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మీర్జాలగూడ, చిన్మయి మార్గ్ తదితర ప్రాంతాలలో వరద నీరు పొంగిపొర్లి లోతట్టు ప్రాంతాలు జలమయ మయ్యాయి. మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు విషయం తెలుసుకున్న స్థానిక బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్ నేతృత్వంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని సమస్య నివారణకు సహాయక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి హైడ్రా సిబ్బందితోపాటు స్థానిక నాయకులు చిన్మయి మార్గ్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## నాణ్యత ప్రమాణాలతో సీసీ రోడ్లు
# సకాలంలో పూర్తి చేయాలి

### కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ



కుత్బుల్లాపూర్, ఆగస్టు 8 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సూరారం 129 డివిజన్ శ్రీకృష్ణ నగర్ లో సుమారు 20 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్లను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు గుత్తేదారుకు సూచించారు. గత 9 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో డివిజన్ లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో కూడా సూరారం డివిజన్ మరింత అభివృద్ధి చేస్తానని, అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ నగర్ అధ్యక్షులు దారం శివ గుప్తా, మాజీ అధ్యక్షులు బషీరుద్దిన్, సత్యనారయణ గుప్తా, రైల్వే బషీర్, నిరంజన్, శివ నాయక్, సునీల్, లతా రెడ్డి, సంధ్య, మల్లేష్, కృష్ణ రెడ్డి,ముకుంద రావు, తాటి రవి కుమార్, డేవిడ్, లక్మణ్, గణేష్, శేకర్, కమిటీ సభ్యులు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

### భూ భారతి ఫిర్యాదులు తీసుకున్న చర్యలపై ఆరా తీసిన అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి



మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి,ఆగస్టు8,(నినాదం): భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా మూడు చింతలపల్లి తహసీల్దారు కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని మూడు చింతలపల్లి తహసిల్దారును అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఆన్ లైన్ లో మ్యానువల్ గా పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు.

## దోమల నియంత్రణకు
# రసాయన మందు పిచికారి



కొడంగల్, ఆగస్టు 08 (నినాదం) : వర్షాకాలం కారణంగా దోమల నివారణకు రసాయనిక మందులను పిచికారీ చేయించినట్లు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కె.నగేష్ తెలిపారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ లలితా దేవీ మరియు జిల్లా కీటక జనిత నియంత్రనా అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ ల ఆదేశాల మేరకు కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్. పకీరప్ప కోడంగల్ పట్టణ కేంద్రంలో గల మహాత్మ జోతి రావు పూలె పాఠశాలను దర్శించి పాఠశాలలోని అన్ని తరగతి గదులు,విశ్రాంతి గదులల్లో బాత్రూమ్స్,లెట్రీన్లల్లో ఎ సి. ఎమ్ అనే దోమల నియంత్రనా మందును పిచికారి చేయించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులతో సమావే శామై విద్యార్థులకు ఏ.సీ ఎమ్. ప్రాధాన్యత గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు కీటక జనిత వ్యాదులు మలేరియా, డెంగు, చికెన్ గునియా, మెదడువాపు, మరియు ఫైలేరియా. మరియు ఇతర వ్యాధులు, వాటి పై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహనా కల్పించి ప్రతిఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను తప్పనిస రిగా పాటించాలన్నారు. పరిశుభ్రతను పాటించి ఎవరైతే ఆరోగ్యంగా ఉంటారో వారికీ విద్యాభ్యాసానికి తగిన జ్ఞాపకశక్తి ఉంటుందని సూచించారు.ఈకార్యక్రమంలో అసిస్టెంట్ ప్రిన్సిపాల్ బసునాయక్, డీపుటీ వార్డెన్ చంద్రమౌళి, జూనియర్ టీచర్ ఎం.కాశప్ప, హెల్త్ సూపర్ వైజర్ రేణుక,తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాభివృద్ధి, శిక్షణలే ఉపాధికి బాటలు

### గీతం అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలలో స్పష్టీకరించిన ప్రభుత్వ అధికారులు



జిన్నారం ఆగస్టు 8 (నినాదం) : నైపుణ్యాభివృద్ధితో పాటు ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా మంచి ఉపాధి అవకాశాలను పొందవచ్చని కేంద్ర ప్రభుత్వ అధికారులు స్పష్టీకరించారు. హైదరాబాదు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని కెరీర్ గైడెన్స్ కేంద్రం (సీజీసీ), ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సహకారంతో శుక్రవారం ఒకరోజు అప్రెంటిస్ షిప్ అవగాహన కార్యశాలను నిర్వహించాయి. విద్యార్థులకు అప్రెంటిస్ షిప్ అవకాశాలను పరిచయం చేయడంతో పాటు పరిశ్రమ యొక్క డిమాండ్లకు అనుగుణంగా వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా సాగిన ఈ కార్యశాలలో కేంద్ర ప్రభుత్వంలోని పలు విభాగాల అధికారులు పాల్గొని, తగిన మార్గదర్శనం చేశారు. తెలంగాణ ప్రాంతీయ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ (ఆర్డీఎస్డీఈ) అధికారి వి.వి. సతీష్ రెడ్డి జాతీయ అప్రెంటిస్ షిప్ శిక్షణా పథకం (ఎన్ఏటీఎస్) గురించి పలు వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమం నిర్మాణాత్మక, ఆచరణాత్మక పారిశ్రామిక శిక్షణ ద్వారా ఉపాధిని పెంచడంపై దృష్టి పెడుతుందని చెప్పారు. ఈ శిక్షణ విద్యా పరిజ్ఞానం, కార్యాలయ అవసరాల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందని రెడ్డి వివరించారు. తాజా పట్టభద్రులు, డిప్లొమా పూర్తిచేసిన వారిని ఉద్యోగానికి సిద్ధం చేసేలా తగిన నైపుణ్యాలను అందిస్తుందని, స్వయంగా వ్యవస్థాపకులుగా ఎదిగేలా కూడా దోహదపడుతుందని చెప్పారు. ప్రాథమిక, ఉద్యోగ శిక్షణ వంటి రెండు విధాలుగా సాగే ఈ కార్యక్రమంలో ముందస్తు నైపుణ్య శిక్షణ లేని వారితో పాటు నిర్దిష్ట సాధనాలు, యంత్రాలు, పరికరాలను నిర్వహించడంలో నైపుణ్యాన్ని పెంపొందిస్తామన్నారు. నైపుణ్యం కలిగి శ్రామిక శక్తిని నిర్మించడంలో అప్రెంటిస్ షిప్ పాత్రను వివరించడంతో పాటు, దానికి ఆన్ లైన్ ద్వారా ఎలా దరఖాస్తు చేయాలో మార్గదర్శనం చేసే వీడియోను జాతీయ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ (ఎన్ఎస్డీసీ) సమన్వయకర్త పూనమ్ వర్మ ప్రదర్శించారు. ఫుడ్ ఇండస్ట్రీ కెపాసిటీ అండ్ స్కిల్ ఇనిషియేటివ్ (ఎఫ్ఐసీఎస్ఐ) సీనియర్ మేనేజర్ పుష్పితా రాణా తమ కార్పొరేషన్ చేపడుతున్న పలు కార్యక్రమాలు, కోర్సుల వివరాలను వెల్లడించడంతో పాటు వివిధ అప్రెంటిస్ షిప్ నమూనాలను విడమరచి చెప్పారు. ఆహార రంగంలో ఆహార భద్రత నిర్వహణ వ్యవస్థలు (ఎఫ్ఎస్ఎంఎస్) శిక్షణ అవకాశాలను కూడా చర్చించారు. విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో, కెరీర్ మార్గాలు, పరిశ్రమ అంచనాలు, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై లోతైన అవగాహనను ఆ అధికారులు కల్పించారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ (సీజీసీ) డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రమాకాంత బాల్ స్వాగతోపన్యాసంతో ఆరంభమైన ఈ కార్యక్రమం, లైఫ్ సైన్సెస్ విభాగం (ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ) సమన్వయకర్త డాక్టర్ జి. నిహారిక వందన సమర్పణతో ముగిసింది. సీజీసీ డైరెక్టర్ డాక్టర్ కె. మమతా రెడ్డి, ఫుడ్ సైన్స్ విద్యార్థులు, పలువురు అధ్యాపకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కార్మికులకు చీరల పంపిణీ అభినందనీయం

**మున్సిపల్ కమిషనర్ అయాజ్**



**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదరి సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మధిర రవీందర్ తల్లి కీర్తిశేషులు మదిరే రామమ్మ రెండవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపల్ కార్మికులకు చీరలు పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు సేవలు మరువలేని వని కార్మికుల వల్లే పట్టణం కాలనీలు సుందరంగా ఉంటాయన్నారు బార్డర్లో జవాన్లు దేశం కోసం పోరాటం చేస్తుంటే మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యం బాగుండేందుకు వారు అనేక కష్టనష్టాలు ఓర్చుకొని పనిచేస్తుంటారని అలాంటి కార్మికులను గుర్తించుకొని చీరలు పంపిణీ చేస్తున్న మధిర రవీందర్ ను కమిషనర్ అభినందించారు కార్మికులను ప్రజలు గౌరవించినప్పుడే పట్టణం మరింత సుందరంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్ తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను సత్వరమే పూర్తిచేయాలి

**బీట్ బజార్ మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేయాలి**

**పురపాలక సమీక్షలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 8(నినాదం) :** జగిత్యాల పట్టణ పరిధిలో ప్రజల సౌకర్యానికై చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి సత్వరమే పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టరెట్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జగిత్యాల మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. ఎస్ లతతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల పట్టణంలో మంజూరైన రోడ్ల పనులలో వేగం పెంచి తొందరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. పట్టణ పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలని, తడి పొడి చెత్త ను వేరుగా ఇచ్చేలా మున్సిపల్ అధికారులు, వార్డు అధికారులు ప్రజలకు అవగాహనా కల్పించాలని సూచించారు. మున్సిపల్ రెవిన్యూ, శానిటరీ విభాగాలు సమన్వయంతో, చిత్తశుద్ధి తో పనిచేయాలని అన్నారు. కొత్త భవనాల నిర్మాణాల పై లే అవుట్, మున్సిపల్ నిబంధన ల ప్రకారం నిర్మాణాలు చేపట్టేలా పర్యవేక్షణ చేయాలన్నారు. బీట్ బజార్లో 4 కోట్ల 50 లక్షలతో నిర్మించిన వెజ్ నాన్వెజ్ మార్కెట్ పెండింగ్ పనులను పూర్తి చేయించి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన, డి.ఈ ఆనంద్, మెప్మా ఎ.వో శ్రీనివాస్, ఏఈ లు శరన్, అనిల్, రెవెన్యూ, ఇంజనీర్ అధికారులు, శానిటరీ విభాగం, టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అనుచరులపై కఠిన చర్యలు తీసుకోండి

**డీఎస్పీని కోరిన మాజీ మంత్రి ఈశ్వర్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 8( నినాదం) :** గొల్లపల్లి కి చెందిన బిఆర్ఎస్ నాయకుడు దండ్ల శ్రీనివాస్ పై దాడి చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనుచరులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిఎస్పీ రఘు చందర్ ను కోరారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయానికి వెళ్లగా ఎస్పీ అందుబాటులో లేకపోవడం తో మాజీ మంత్రి ఈశ్వర్ జగిత్యాల డిఎస్పీని కలిసి ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం తన ఇంట్లో భర్త్ డే వేడుకలు చేసుకొంటున్న శ్రీనివాస్ పై మంత్రి అనుచరులు దాడి చేయడం దుర్మార్గమన్నారు. దాడి ఘటన పై వెంటనే విచారణ చేపట్టాలని దాడి వెనుక ఉన్న నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పూర్తిగా అరాచక పాలన నడుస్తోందన్నారు. ఈ సంఘటన వెనుక ఉన్న నిందితులకు ఇదివరకే నేరచరిత్ర ఉందని, వీరిని ఓ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాపాడుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వివరించారు. అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనివాస్ ను మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, మాజీ జెడ్పీటీసీ, పార్టీ అధ్యక్షుడు గొస్కుల జలంధర్, మాజీ వైస్ ఎంపిపి ఆవుల సత్యం, పిఎసిఎస్ చైర్మన్ వెంకట మాధవ రావు, మాజీ సర్పంచ్ రవిందర్, మాజీ ఉప సర్పంచ్ మారం శేఖర్, అశోక్ రావు, మండల యూత్ అధ్యక్షులు చెవుల రవిందర్, బాలబత్తుల కిషన్, బిఆర్ ఎస్వీ మండల అధ్యక్షులు ఆవారి చందు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అమ్మవారికి చీరే సారే సమర్పించిన భక్తులు





**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** జమ్మికుంట పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆల యంలో వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అమ్మవారికి వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా సారే చీరే సమర్పించి ఓడి బియ్యం పోసిన వాసవి క్లబ్స్ కుటుంబ సభ్యులు. జమ్మికుంట వాసవి వనిత క్లబ్ వాసవి క్లబ్ వికేసి క్లబ్స్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి చీరే సారే ఓడి బియ్యం పోశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అయితు రమేష్ గుడివాడ వెంకట సతీష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు స్వామి శెట్టి అఖి లాండం నూక సంధ్యారాణి తోపాటు వీకేఎస్పి క్లబ్ అధ్యక్షులు అయిత శ్రీనివాస్ గుండా రాజేం ద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం రాఖీ పండుగను పురస్కరించుకొని క్లబ్ సభ్యులకు వనితా క్లబ్ సభ్యులు రాఖీలు కట్టి శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ కోశాధికారి దోమకొండ జ్యోతి వాసవి క్లబ్ కోశాధికారి రేణిగుంట్ల రాజు తోపాటు జోనల్ చైర్మన్ అయిత రమాదేవి పాల్గొన్నారు.

## దేవాలయంలో చోరీకి పాల్పడిన దొంగను పట్టుకుని శిక్షించండి



**నాచారం, ఆగస్టు 8 ( నినాదం న్యూస్ ) :** నాచారం లోని శ్రీ మహాకాళేశ్వర సహిత మహం కాళి దేవాలయం లో జరిగిన హుండీ దోపిడీ గురించి నాచారం పోలీస్ స్టేషన్ సిఐని నాచారం బీజేపీ నాయకులు కలిసి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. హిందూ దేవాలయాలపై నిత్యం జరుగుతున్న దాడులపై ఖండించి త్వరగా చర్య తీసుకొని ఆ యొక్క ఆగంతకుడిని వెంటనే పట్టుకోవాల్సిందిగా సిఐని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు కొమ్మగల్ల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవినాయక్, బీజేపీ సీనియర్ నాయకులు వై సత్యనారాయణ రావు, రాగిరి మోహన్ రెడ్డి, రవికాంత్, అభిషేక్ గౌడ్, దయాగౌడ్, సాయి గౌడ్, వెంకటేశ్వర్లు, సత్తయ్య నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**కరీంనగర్ డీసీపీ వెంకటరమణ**

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**హుజురాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి**

**మడిపల్లిలో కార్డన్ సెర్చ్**





**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అక్రమ కార్యకలాపాలు అరికట్టడానికి కార్డాన్ సెర్చ్ లాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని కరీంనగర్ అడిషనల్ డిసిపి వెంకటరమణ అన్నారు.జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో శుక్రవారం వేకువ జామున ఇంటింటి సోదాలు నిర్వహించారు పోలీసులు అనుమానితులు కనబడితే వారి వివరాలు అడిగి తెలుసు కోవడం తో పాటు సరైన ధృవ పత్రాలు లేనీ 59 ద్విచక్ర వాహనాలు సీజ్ చేశారు. అదేవిధంగా గ్రామం నుండి అక్రమం గా తరలిస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్ ను పట్టుకున్నారు. అనంతరం కరీంనగర్ డిసిపి వెంకటరమణ హుజురాబాద్ ఏసిపి మాధవి మాట్లాడుతూ వివిధ కంపెనీల పేరిట డబ్బులు వచ్చాయంటూ కొంతమంది సైబర్ నేరస్తులు మాయమాటలు చెప్పి అమాయక ప్రజల నుండి డబ్బులు కాజేస్తున్నారని వీటి పై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పోలీస్ శాఖకు సమాచారం అందించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలోని విద్యార్థులు ఎక్కువగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడి వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని వారు సూచించారు. అదేవిధంగా గంజాయి లాంటి మత్తు పదార్థాలు గ్రామాలలో విక్రయించి నట్లయితే వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాలని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. గ్రామాలలో మహిళలకు భరోసాగా నిలిచే కార్యక్రమాలను నిర్వహించి వారికి సముచిత స్థానం కల్పించడంతోపాటు తగిన గౌరవం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహాయ సహకారాలు అందించాలని పోలీసులు సైతం బాధితుల పట్ల అండగా నిలిచి తగిన న్యాయం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జమ్మికుంట పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ తోపాటు ముగ్గురు సి ఐ లు, ఆరుగురు ఎస్సై లు, డాగ్స్ స్క్వాడ్, షీ టీమ్స్, ఆంటీ నార్కోటిక్ విభాగం , తోపాటు 89 మంది సిబ్బంది పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యంతోనే ఆర్థిక సాధికారత

**శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**






**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 8 (నినాదం):** మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే ఆర్థిక సాధికారత సాధ్యమవుతుందని, అందుకే మహిళలు ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మానకొండూరు మండలం అన్నారం గ్రామపంచాయతీలో మహిళాభివ ద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన కలెక్టర్ ముందుగా శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి పూజలు నిర్వహించారు. అనంతరం సభలో పలువురు మహిళలు "శుక్రవారం సభ"పై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభ అన్నారం గ్రామ మహిళల్లో ఎంతో చైతన్యం నింపిం దని అన్నారు. మిగతా గ్రామ మహిళలకు అన్నారం మహిళలు ఆదర్శనీయమని తెలిపారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలి పారు. అన్నారంలో 1544 మంది మహిళలకు 1200 మంది ఆరోగ్య మహిళ పరీక్షలు చేయించుకోవడం సంతోషదాయకమని చెప్పారు. అంగన్వాడీల్లో ఎంతో బలవర్ధకమైన ఆహారం అందుతుం దని అంగన్వాడీల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. అనంతరం పలువురు గర్భిణీలకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## మహిళా సమస్యలకు పరిష్కారం 'శుక్రవారం సభ'



**కరీంనగర్ బ్యూరో ఆగస్టు 8 (నినాదం):** మహిళా సమస్యలన్నింటికీ శుక్రవారం సభ ఒక పరిష్కార వేదికగా నిలుస్తుందని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మహిళా అభివ ద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండల్ కాశ్మీరగడ్డ ఒకటో అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సమస్యలు ఏవైనా శుక్రవారం సభలో విన్నవించుకోవచ్చని.. ప్రతి మహిళా, గర్భిణ బాలింత శుక్రవారం సభకు తప్పక హాజరు కావాలని సూచించారు. సీడీపీఓ సవితా మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ప్రాథమిక విద్యతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా పిల్లలు స జనాత్మకతను పెంపొందించే ఎన్నో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. మెడికల్ ఆఫీసర్ సఫిర్ హుస్సేన్ మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో జిల్లాలో మహిళలందరికీ సుమారు 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని వీటిని ప్రతి మహిళా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అర్బన సీడీపీఓ సవిత,అసిస్టెంట్ కమీషనర్ దిలీప్, మెప్మా శ్రీవాణి ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వప్న, సతీష్, గర్భిణీలు, బాలింతలు కిశోర బాలికలు అంగన్వాడి టీచర్,ఆశా పాల్గొన్నారు.

## ఆలయాల్లో శ్రావణ సందడి

**భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు**



**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** శ్రావణమాసం వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ఆలయాలన్నీ మహిళలతో నిండిపోయాయి. శ్రావణ మాసంలోని రెండో శుక్రవారం ప్రతి సంవత్సరం వరలక్ష్మి శుక్రవారంగా భావించి మహిళలు అధిక సంఖ్యలో వ్రతాలను చేపడతారు. ఉదయం వేళనే ఇంటిని శుద్ధి చేసు కుని వరలక్ష్మి మాతకు వివిధ రకాల నైవేద్యాలను సిద్ధం చేసుకుని ధూప దీప నైవేద్యాలతో వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకుంటారు. ఏ కోరికలు లేకుండా ప్రతి మహిళ తన ఇంటిలో వరలక్ష్మీ వ్రతం చేసుకోవడం ద్వారా వారి భర్తలు నిండు నూరేళ్లు ఆయుష్షుతో ఉండడంతో పాటు పిల్లలు సుఖసంతోషాలతో ఉన్నత విద్యను అభ్యసించేలా కోరుకుంటూ ఉంటారు. వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని శివాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయం, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం గీతా మందిర్ రామాలయం లలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. దేవతామూర్తులకు ఓడి బియ్యం సమర్పించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దేవాలయ ప్రాంగణమంతా మహిళలతో కిటకిటలాడింది. ప్రతి ఇంటిలో ఉన్న మహిళ వయనాలు ఇచ్చుకుంటూ ఆశీర్వాదం తీసుకున్నారు.

## జమ్మికుంట పోలీస్ స్టేషన్‌లో ముందస్తు రాఖీ సంబురాలు

**ప్రయాణాలు చేసేటప్పుడు మహిళలు జాగ్రత్తగా ఉండాలి**

**జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్**



**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది సిఐ రామకృష్ణ కు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్నా చెల్లెల ఆత్మీయ బంధానికి ప్రతీక రక్షాబంధన్ అని అన్నారు. ధనిక పేద తేడా లేకుండా కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్క ఆడపడుచు తన తోబుట్టువులకు సోదర సమానులకు ఆత్మీయతతో రాఖీ కట్టి వారి ఆశీర్వాదం తీసుకుంటూ వారిని ఆశీర్వదిస్తారు. అలాంటి రాఖీ పండుగను జమ్మికుంట పట్టణ మండల ప్రజలు ప్రశాంతమైన వాతావరణం లో సంతోషంగా జరుపుకోవాలని సిఐ సూచించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా చాలా మంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రాంతాలకు ప్రయాణం చేస్తారని ఆ సమయంలో జాగ్రత్తగా వెళ్లాలని ముఖ్యంగా వర్షాకాలం కాబట్టి వాహనాలు అదుపుతప్పి అవకాశం ఎక్కువగా ఉంటుందని అన్ని జాగ్రత్తలు పాటిస్తూ గమ్యస్థానం చేరుకోవాలని తెలిపారు. అంతేకాకుండా పండగల సందర్భంగా ఆర్టీసీ బస్సులలో రైళ్లల్లో అధిక జనం ప్రయాణం చేస్తున్నారని దొంగల బెడద కూడా ఎక్కువగా ఉంటుందని మీ వద్ద ఉన్న విలువైన ఆభరణాలను డబ్బులను జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూ కబ్జాదారుల నుండి మమ్మల్ని కాపాడండి

**సమస్య పరిష్కరించకుంటే ఆత్మహత్యే శరణ్యం**

**మీడియాను ఆశ్రయించిన బాధితుడు**



**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** జమ్మికుంటలో భూకబ్జాదారుల నుండి ప్రాణభయం ఉందని కబ్జా దారులకే పోలీసుల అండదండలు ఉంటున్నాయని నా సమస్య పరిష్కరించకుంటే ఆత్మహత్యే శరణ్యమని-బాధితుడు సురేష్ ఆవేదన వ్యక్తం చేశారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లెకు చెందిన పురేళ్ల సురేష్ అనే యువకుడు తన కుటుంబానికి భూ కబ్జాదారుల నుండి ప్రాణహాని ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. తన భూమికి అన్ని రకాల అనుమతులు ఉన్నప్పటికీ ఇంటి నిర్మాణం అడ్డుకుంటున్నారని ఆరోపించాడు. దీని వెనుక స్థానిక రాజకీయ నాయకులు, పోలీసుల అండ ఉందని సురేష్ ఆందోళన వ్యక్తం చేశాడు. జమ్మికుంటలో శుక్రవారం మీడి యాతో మాట్లాడుతూ, 2012లో తన తండ్రి పురేళ్ల భద్రయ్య, పెదనాన్న పురేళ్ల రాజయ్య వద్ద మూడు గుంటల భూమిని కొనుగోలు చేశారని సురేష్ తెలిపాడు. ఈ భూమికి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, నాలా కన్వర్షన్, మున్సిపల్ పర్మిషన్, రెవెన్యూ పత్రాలు అన్నీ తమ పేరు పై ఉన్నాయని చెప్పాడు. అయినప్పటికీ, కౌటం ప్రమీల, పార్వతి సుమన్ అనే వ్యక్తులు ఇంటి నిర్మాణం చేయకుండా అడ్డుకుంటున్నారని, దౌర్జన్యానికి పాల్పడు తున్నారని ఆరోపిం చాడు. ?ఈ విషయమై జమ్మికుంట సీఐ రామకృష్ణ గౌడ్‌కి నాలుగు సార్లు ఫిర్యాదు చేసినా, అది సివిల్ తగాదా అని చెప్పి తన దరఖాస్తును పట్టించుకోవడం లేదని సురేష్ వాపోయాడు. సీపీకి ఫిర్యాదు చేసినా, సీఐ తప్పుదోవ పట్టించి తనపైనే కేసు నమోదు చేయించేలా తమ వ్యతిరే కులను పురమాయిస్తున్నాడని ఆరోపించాడు. దీంతో సురేష్ హ్యూమన్ రైట్స్ కమిషన్‌ను ఆశ్రయించగా, సీఐపై విచార ణకు ఆదేశాలు జారీ చేసినట్లుతెలిపాడు. అధికారులు, పోలీ సులు తన భూమిలో ఇల్లు నిర్మించు కోవడానికి సహకరించాలని సురేష్ కోరాడు. తనకు, తన కుటుంబానికి న్యా యం జరగకపోతే ఆత్మహత్యే శరణ్యమని హెచ్చరించాడు.

## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ

**ప్రత్యేక పూజ కార్యక్రమాలు, పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులు**



**జమ్మికుంట, ఆగస్టు 8 (నినాదం) :** హుజూరాబాద్ పట్టణంలోని కేసీ క్యాంపులో గల వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, సుదర్శన నారసింహ ఉత్సవ మూర్తి ప్రతిష్ఠాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కాగా నూతన ఉత్సవ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు నిఖిలాచార్యులు, నందకిశోరాచార్యులు, శ్రీహర్షచార్యులు, సుదర్శనా చార్యులు, రామాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ విగ్రహాలను గూడూరు ప్రభాకర్ రెడ్డి సుమావాణి, ఊరడి సుధాకర్ రెడ్డి-సుగుణ, పీవీ నరేష్, సారయ్య- సుజాత, చందా నగేష్- జ్యోతి, రాజు, సురేందర్, గణపతిరెడ్డి బహూకరించారు. కాగా శుక్రవారం ఆలయంలో ప్రాయశ్చిత్త హోమం, మహా పూర్ణాహుతి, ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాల తో పాటు, నేత్రోన్మలనం, కుంభప్రోక్షణ, ద్రిష్టి కుంభ, శాంతి కళ్యాణం, ఋత్విక్ గరణం, మహదాశీర్వచనం, తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మోహన్ రెడ్డి దంపతులతో పాటు, ఉపాసి సురేందర్ దంపతులు తోపాటు భక్తులు పాల్గొన్నారు.

## ప్రజాసేవతోనే రాజకీయాల్లో గుర్తింపు

**203 కోట్ల వ్యయంతో 230 పడకల ఆసుపత్రి మంజూరు**

**రాష్ట్రంలోనే అత్యధిక పల్లె దావాఖానాలు జగిత్యాలలోనే**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 8(నినాదం) :** నిస్వార్థమైన రాజకీయ సేవతోనే రాజకీయాల్లో మంచి గుర్తింపు ఉంటుందని అందుకే ముఖ్య మంత్రి అడిగినవన్నీ ఇస్తున్నాడని 203 కోట్ల వ్యయంతో 230 పడకల మరో ఆసుపత్రి ని మంజూరు చేశాడని ఇప్పటికే అత్యధిక పల్లె దావాఖానాలను కలిగిన జగిత్యాల గా రాష్ట్రంలో గుర్తింపు వచ్చిందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మోతే పార్టీ ఆఫీస్ లో జగిత్యాల పట్టణ, అర్బన్, రూరల్ మండలాలకు చెందిన 88 మంది లబ్దిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైనా 36 లక్షల 66 వేల రూపాయలు చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా జీవితంలోకి వచ్చాక నిస్వార్థమైన ప్రజా సేవ చేస్తేనే రాజకీయాల్లో మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఆపదలో ఉన్నవారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ప్రయోజనం అవుతుందన్నారు. జగిత్యాల ప్రజలకు వైద్య పరంగా అన్ని సదుపాయాలు అందుతున్నాయన్నారు. జగిత్యాలలో మెడికల్ కళాశాల మంజూరు కావడం తోనే జాతీయ వైద్య మండలి పరిశీలన చేసి అన్ని విధాల మేలని భావించి మొదటి అనుమతి ఇచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. ఇలా అనుమతి రావడంతోనే నిధులు రావడం, చకా చకా పనులు పూర్తయ్యి ప్రజలకు నేడు వైద్య విద్యను అభ్యసించే విద్యార్థులకు అందుబాటులో ఉందన్నారు. ఇటీవలే మెడికల్ కళాశాల అభివృద్ధి కోసం ముఖ్య మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రేవంత్ రెడ్డి 20 కోట్ల నిధులను మంజూరు చేశాడన్నారు. ఇక పల్లె పల్లెకు బస్తి దావాఖానాల ఏర్పాటు కోసం చేసిన కృషితో రాష్ట్రంలోనే అత్యధిక బస్తి దావాఖానాలు కలిగిన జగిత్యాల గా రాష్ట్రంలో పేరు దక్కిందన్నారు. అలాగే జగిత్యాల కు 203 కోట్ల నిధులతో నిర్మించనున్న 230 పడకల నూతన ఆసుపత్రి మంజూరు కావడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు అని ఎమ్మెల్యే అన్నారు. ఎన్నో ఏండ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న రేషన్ కార్డులు ప్రజలకు అందడంతో ఆహార భద్రత, సంక్షేమ పథకాలను అందుకోంటారన్నారు. అలాగే స్వంత ఇంటి నిర్మాణం ప్రతి ఒక్క నిరుపేద కలగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల తో నిరుపేదల సొంటింటి కల సాకారం అవుతోందని ఎమ్మెల్యే చెప్పారు. నూకపల్లి లో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు నిధుల మంజూరుతో నిరుపేదలకు లబ్ధి చేకూరు తుందన్నారు. అభివృద్ధి విషయం లో అందరు కలిసి పనిచేయాలని అభివృద్ధి కి అడ్డు పడితే ప్రజలు క్షమించరని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సూచించారు. మాజీ మున్సి పల్ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ ఎఎంసి ఛైర్మెన్లు దామోదర్ రావు, నక్కల రాధ రవీందర్ రెడ్డి, బాలే శంకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, దు మాల రాజ్ కుమార్, తాజా మాజీ కౌన్సిలర్ లు, సర్పంచ్లు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# మా ఇష్టం కార్యాలయానికి ఎప్పుడైనా వస్తాం

### పర్యవేక్షణ లోపమే అధికారుల్లో అలసత్వం

### పదకొండు దాటిన తెరవని టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ కార్యాలయం




**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం)**
మా కార్యాలయం.. మా ఇష్టం.. ఎప్పుడైనా వస్తాం.. ఎప్పుడైనా పోతాం అన్నట్లు వనపర్తి జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారుల తీరు కనిపిస్తుంది. ఉదయం 11, 12 గంటలు అయిన కార్యాలయాలకు అధికారులు రాకపోవడం కొందరు వచ్చిన మళ్లీ తమ సొంత పనుల కోసం వెళ్లడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. దీనికంతటికి కారణం జిల్లా ఉన్నత స్థాయి అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనని విమర్శలు వస్తున్నాయి. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ (తెలంగాణ రాష్ట్ర, విద్య, సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సబ్ డివిజన్ కార్యాలయం ఉదయం 11 గంటలు దాటిన కార్యాలయం తెరవలేదు. కార్యాలయం తాళం వేసుకొని ఉంది. ఈ కార్యాలయానికి వచ్చి పోయే వారికి తాళం వేసి ఉండడంతో ఈరోజు ఈ కార్యాలయానికి సెలవా లేక ఇక్కడి నుండి ఇతర చోటికి కార్యాలయాన్ని మార్చారా అన్న అనుమానం వ్యక్తం అయింది. వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం పరిధిలోకి జోగులాంబ గద్వాల సబ్ డివిజన్ కూడా వస్తుంది. ఇక్కడ డిఈ తోపాటు ఏఈలు, ఆఫీసు సిబ్బంది ఉంటారు. కానీ ఉదయం కార్యాలయానికి ఎవరూ రాకపోవడంతో తాళంతో కార్యాలయం దర్శనమిచ్చింది. రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్ పానగల్ సబ్ డివిజన్, వనపర్తి సబ్ డివిజన్ కార్యాలయాల్లో కూడా 11 గంటలు దాటిన అధికారులు ఎవరూ రాలేదు. అటెండర్లు మాత్రమే కార్యాలయంలో ఉండి వచ్చి పోయేవారికి అధికారులు ఇంకా రాలేదని సమాధానం చెప్పారు. పలు కార్యాలయాల్లో ఇదే పరిస్థితి ఉండడంతో ప్రజలు తమ పనుల కోసం వచ్చి ఇబ్బందులు పడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను ఉన్నత స్థాయి అధికారులు అకస్మాత్తుగా తనిఖీలు నిర్వహిస్తే అధికారుల వ్యవహార శైలి బయటపడుతుందని పలువురు సూచిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు, కిందిస్థాయి సిబ్బంది స్థానికంగా జిల్లా కేంద్రంలో నివాసం ఉండకుండా ఇతర పట్టణాల్లో నివాసం ఉంటూ విధులకు హాజరు కావడంతోనే సమయానికి కార్యాలయాలకు రావడంలేదని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న అధికారులు జవాబుదారితనం ఉండాలని, అప్పుడే ప్రజల సమస్యలు పరిష్కరించిన వారవుతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు కార్యాలయాలను తనిఖీ చేసినప్పుడే అధికారుల తీరులో మార్పు వస్తుందని, లేదంటే ప్రజలు ఇబ్బందులకు గురవుతారని జిల్లా ప్రజలు కోరుతున్నారు

# కోదాడలో దంచి కొట్టిన వాన

### పలుచోట్ల రోడ్లపైకి వరద

### ప్రయాణికులు తీవ్ర అవస్థలు..

### మున్సిపల్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పద్మావతి





**కోదాడ,ఆగస్టు 8(నినాదం):**
కోదాడలో వాన దంచి కొట్టింది. ..దీంతో పలుచోట్ల వరద నీరు రోడ్లపైకి రావడంతో పట్టణ ప్రజలు వాహనదారులు నరకయాతన అనుభవించారు. భారీ వర్షానికి ఎర్రకుంట చెరువు నుండి వరద పెరిగింది. దీంతో కోదాడ అనంతగిరి రోడ్డులో వరద నీరు రోడ్డు పైనుండి ప్రవహిస్తుండడంతో ఆ రెండు గ్రామాల మధ్య రాకపోకలు ఇబ్బందిగా మారాయి. అతి కష్టం మీద పెద్ద వాహనాలు మాత్రమే వరద నీరు దాటి వెళుతున్నాయి... ప్రధాన రహదారి ప్రక్కన డ్రైనేజీ లేకపోవడం మూలంగానే వరద నీరు రహదారిపైకి వస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.... ఇదే రహదారిలో కోదాడ పెద్ద చెరువు వద్ద కూడా అలుగు పోయడంతో ప్రయాణికులు రాకపోకలు నిలిచిపోయాయి.... శుక్రవారం మధ్యాహ్నం వరద తగ్గుముఖం పట్టడంతో రాకపోకలు కొనసాగించారు.. ప్రస్తుతం రాఖీ పౌర్ణమి కావడం తో పట్టణానికి వెళదాము అనుకున్న ప్రజలకు అలుగుపోయడంతో మధ్యాహ్నం వరకు కోదాడ రాలేకపోయారు. కోదాడ పట్టణంలో సైతం గుడిబండ రోడ్డులో రోడ్డుపైకి వర్షపు నీరు రావడంతో అధికారులు డివైడర్లను తొలగించాల్సి వచ్చింది... లేకుంటే వరద నీరు ఇండ్లలోకి చేరి ప్రజలు ఇబ్బందులకు గురయ్యేవారు .. ఇక. పట్టణంలోని శిరిడి సాయి నగర్ లో సైతం గుర్రపు డెక్క అడ్డుగా ఉండడంతో వరద నీరు రహదారి పైకి రావడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గత వారం రోజుల నుంచి కాలనీ వాసులు సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు... కోదాడ గ్రామ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట రత్నం బాబు గుర్రపు డెక్క ఉన్న స్థలాన్ని పరిశీలించి విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడంతో స్పందించిన ఎమ్మెల్యే హుటా హుటిన సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించడంతో పాటుఆగ్రహం వ్యక్తం చేశారు.. వరద ఉధృతి పెరుగుతు న్నప్పటికీ సకాలంలో చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆమె అసహనం వ్యక్తం చేసినట్లు తెలిసింది... అధికారులు ఎమ్మెల్యే ఆదేశాలతో గుర్రపు డెక్కను తొలగించడంతో కాలనివాసులు ఊపిరి పీల్చుకున్నారు.... రెండు గంటల పాటు వర్షం తీవ్రతతో కోదాడ పలు ప్రాంతాలలో వరద నీరు చేరిన నేపథ్యంలో వరుసగా రెండు మూడు రోజులు వర్షం కురిస్తే కోదాడ మళ్లీ జల ప్రాంతం అవుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాలవలపై ఉన్న అక్రమ కట్టడాలను అధికారులు తొలగించకుండా చోద్యం చూస్తూ ఉండడంతో వానాకాల సమయంలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.... గత సంవత్సరం సెప్టెంబర్ 1న వరద ఉధృతికి కోదాడ పట్టణం మునిగిపోయి లోతట్టు ప్రాంతాల ప్రజల ఇళ్లలో నీళ్లు చేరి ఇబ్బందులకు గురైన విషయం తెలిసిందే.. అయినప్పటికీ మున్సిపల్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం పట్ల పట్టణ ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు.

## మాంటిసోరి పాఠశాలలో ఘనంగా ప్రీ రక్షాబంధన్ వేడుకలు



**నర్సంపేట, ఆగస్టు 8(నినాదం):**
మన భారతీయ సంస్కృతిని చాటి చెప్పే రాఖీ పండుగను అక్క, చెల్లి, అన్నదమ్ములు జరుపుకునే పండుగ ను మాంటిసోరి హైస్కూల్ లో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ప్రిన్సిపాల్ ఎర్ర జగన్ మోహన్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులల్లో మన సంస్కృతి సాంప్రదాయాలు పెంపొందించాలని, అలాగే విద్యార్థినీ, విద్యార్థులల్లో సోదర, సోదరీ భావం పెరగాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు నూతన ఉత్తేజం కలిగించారు.

**గీతాంజలి స్కూల్ లో.......**
పట్టణం లోని గీతాంజలి స్కూల్ లో రక్షా బంధన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో చైర్మన్ డా. వేముల పల్లి సుబ్బారావు, ప్రిన్సిపాల్ ఎన్. రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదివాసి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**మహాదేవపూర్ ఆగస్టు 8, ( నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలంలోని ఆదివాసి గ్రామం అయినమోదేడు లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అంబటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు కళ్యాణి ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది గ్రామంలోని జ్వర పీడుతుల రక్తనమునాలను సేకరించి వెంటనే ఆర్ డి టి పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు మొదటగా అంగన్వాడి సెంటర్లు పేరు నమోదు చేసుకోవాలని వైద్య సిబ్బందికి సమాచారం అందించి ఆ సెంటర్ ద్వారా వచ్చే పౌష్టికాహారాన్ని తీసుకోవాలని వారు సూచించారు. బాలింతలు బిడ్డలకు ముర్రుపాలు అందించాలని తల్లిపాలు బిడ్డకు టీకాతో సమానమని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ సోనాజి, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు బ్యూల, శ్రీలత పాల్గొన్నారు.

## అర్హులైన వికలాంగులకు గృహ జ్యోతి పథకం అందేలా చూడాలి

### -రాపోలు నవీన్ కుమార్



**హుజూర్ నగర్ ఆగస్టు 08 ( నినాదం):**
గరిడేపల్లి మండలం కేంద్రం నందు వికలాంగుడైన నరసింహ రావు కి ఇందిరమ్మ గృహ జ్యోతి పథకం లో ఇల్లు రాకపోవడం పై హుజూర్ నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు బాధితుడు నరసింహ రావునీ కలిసి మాట్లాడుతూ ఎల్ వన్ లో ఉండాలిసిన వ్యక్తి నీ ఎల్ 3 లో నమోదు చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరం అని కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనే తనకు ఇలా జరిగింది అని ( వంద శాతం) 100% వికలాంగుడైన ఇతనికి ఇల్లు రాకపోవడం అనేది చాలా బాధాకరం అని దీని మీద వెంటనే స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అదేవిదంగా జిల్లా కలెక్టర్ సమీక్ష చేసి ఇల్లు మంజూరు చెయ్యాలి అని కోరారు. ఆరు గ్యారెంటీలు అని మాయమాటలు చెప్పి గద్దెని ఎక్కిన రేవంత్ రెడ్డి వికలాంగులకు ఆరు వేల రూపాయలు ఇస్తాను అని మోసం చేసి ఇప్పుడు ఇల్లులో కూడా మోసం చేయడం ఎంత వరకు సమంజసం అని వెనువెంటనే అతనికి ఇల్లు మంజూరు చేయాలి లేకపోతే వికలాంగుల పక్షాన బిఆర్ యస్ పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుంది అని మాట్లాడారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గ యువజన విభాగం నాయకులు పెరుమాళ్ళ సతీష్ కుమార్ మండల బిఆర్ యస్ అధికార ప్రతినిధి రాం సైదులు, షేక్ ఇంతియాజ్ పిట్టా నర్సయ్య సారెడ్డి సుబ్బారెడ్డి, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

# కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలి



**ఎల్కతుర్తి జులై8( నినాదం న్యూస్):**
ప్రభుత్వాలు మారుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు అన్నారు. నిత్యం గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ తమ సేవలు అందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వాలు వివక్షపూరితంగా వ్యవహరిస్తున్నాయన్నారు. చాలీచాలని జీతాలతో కార్మికుల కుటుంబాల పోషణ ఇబ్బందిగా మారింది నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం 25వేలు ఇవ్వాలన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని పేదరికంలో ఉండే పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెల సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం వలన కార్మికులు అధిక వడ్డీకి అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకోవాల్సి వస్తుంది అప్పుల పాలైన కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయి. ప్రతినెల 5వ తేదీ వరకు కార్మికుల వేతనాలు చెల్లించాలి ఏళ్ల తరబడి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి రెగ్యులరైజ్ చేయాలి ఉద్యోగ గుర్తింపు కార్డును కార్మికులకు ఇవ్వాలన్నారు. మల్టీ పర్పస్ పని విధానంతో గ్రామపంచాయతీ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . మన గ్రామాలలో చెత్తను పారిశుద్ధ్యన్ని శుభ్రం చేసి ప్రజలకు ఆరోగ్య రక్షణ ఇచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్య భద్రత కార్డు కల్పించకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి పేద వర్గాలపై పారిశుద్ధ్య కార్మికులపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే స్పందించి మన దేశ సేవకులు ఆరోగ్య ప్రదాతలైన పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వయం ఉపాధితో యువత ఎదగాలి



**చింతపల్లి ఆగస్టు 8( నినాదం)** స్వయం ఉపాధితో యువత ఎదగాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండలంలోని కురుమేడు గేటు వద్ద జై మారుతి బెంగళూరు బేకరీ స్వీట్ దుకాణాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం కృషితో ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, మాజీ జెడ్పీటిసి హరిలాల్ నాయక్, మాజీ సర్పంచులు గౌని జంగయ్య, కుర్మేటి బజార్, నాదిరి రమేష్, బాణాల రంగాచారి,మాజీ ఎంపీటీసీలు ఉప్పు శ్రీశైలం, కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, ఈరటి మల్లేశం యాదవ్, ఈరటి బ్రహ్మం, ఎండి. షఫీ బాబా, ఏవి గౌడ్, ఎండి జాంగిర్ పాషా, షాపు యజమాని సదానంద్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సర్వీసు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**నర్సంపేట ఆగస్టు 8 (నినాదం)** నర్సంపేట నుండి నంది గామ వెళ్లేందుకు నూతనంగా బస్సు సర్వీస్ ను నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీని వాస్ శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ గిర్నిబావి, దుగ్గొండి, మైసం పల్లి, ముద్దునూరు నంది గామ, గ్రామాల ప్రజల విజ్ఞప్తి మేరకు నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యం కల్పించడం జరి గిందన్నారు.డిపో మేనే జర్ ప్రసూనా లక్ష్మి,దుగ్గొండి మండల కాంగ్రెస్ అధ్య క్షులు చుక్క రమేష్ గౌడ్, నర్సంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, నర్సంపేట పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్, మాజీ ఎంపీటీసీ బోల్లేపల్లి రాము గౌడ్,మాజీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల ఇంద్రదేవ్, పులుగుల మాధవరెడ్డి, పెద్దపల్లిశ్రీనివాస్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి



**చింతపల్లి ఆగస్టు 8 (నినాదం)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఆదేశించారు. దేవరకొండ పట్టణంలోని ఆర్డిఓ ఆఫీసులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో కలిసి శుక్రవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంకేతిక కారణాలతో ఇంకా పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. దశలవారీగా పూర్తయిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాలలో డబ్బులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు అధికారులు విధిగా సహకరించాలని ఆయన ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, అదే సమయంలో లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్డీవో రమణారెడ్డి, నియోజకవర్గంలోని అన్ని మండలాల తాసిల్దార్లు ఎంపీడీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## రహదారి మూసివేత

**కోదాడ,ఆగస్టు8(నినాదం):**
ఎన్ హెచ్ 65 జాతీయ రహదారి పైన కోదాడ బైపాస్ కటకమ్మగూడెం ఎక్స్ రోడ్డు వద్ద రోడ్డు వెడల్పు కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తు న్నాయి. రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని కటకమ్మగూడెం ఉత్తమ్ పద్మావతి నగర్ ఇతర గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఈనెల 10వ తారీకు వరకు రోడ్డును మూసి వేసినట్లుగా పోలీసులు తెలిపారు. కావున వాహనదారులు ప్రజలు హుజూర్నగర్ ఫ్లైఓవర్ క్రిందగా సర్వీసు రోడ్ ను మాత్రమే ఉపయోగించుకోవాలని కోదాడ టౌన్ సీఐ శివ శంకర్ నాయక్ సూచించారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట, ఆగస్టు 8(నినాదం):**
నర్సంపేట నియోజకవర్గం లోని బీ ఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురి వివాహ వేడుకలలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించడం జరిగింది. నర్సంపేట ప్రముఖ న్యాయవాది శ్రీశే. గుల్ల అశోక్ కుమార్ కుమారుడు సాయి చరణ్ విద్యా శ్రీ వివాహం పీడీఆర్ గార్డెన్స్ లో జరగగా వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎరుకల సుగుణ– లింగారెడ్డి దంపతుల కుమారుడు ఎరుకల మహేష్ రెడ్డి శ్రీదివ్య వివాహ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్యాక్ చైర్మన్ చెట్టుపెల్లి మురళి, లెక్కల విద్యాసాగర్ రెడ్డి,రమేష్ యాదవ్,నల్లబెల్లి మండల పార్టీ అధ్యక్షులు డా. బానోత్ సారంగపాణి, రాజేశ్వర్ రావు,పిఏసిఎస్ చైర్మన్, ప్రముఖ న్యాయవాదులుపుట్టపాక సంజయ్, క్లస్టర్ బాధ్యులు గందె శ్రీనివాస్ గుప్త,ఇంగిలి శివాజీ,,మండల నాయకులు, సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు




**మహాదేవపూర్ ఆగస్టు 8, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం మూడవ శుక్రవారం వరలక్ష్మి శుక్రవారం కావడంతో మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రత పూజలు నిర్వహించి వాయినాలను ఇచ్చిపుచ్చుకున్నారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొన్నారు.

# 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



**మహబూబాబాద్, ఆగస్ట్ 8 (నినాదం):**
ఈ రోజు మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొమరం భీమ్ విగ్రహం వద్ద ప్రపంచ ఆదివాసి దినోత్సవం విజయవంతం చేయాలని కోరుతూ బయ్యారం మండల ఆదివాసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది మండలంలోని గ్రామా పంచాయతీలన్ని, గ్రామాలు, గూడెంల దొర పటేల్ పెద్దమనుషులు మహిళలు యూత్ ఆదివాసి సమాజమంతా హాజరై ఆదివాసుల హక్కులు చట్టాలను అస్తిత్వాన్ని ఉనికిని చాటాలని ఆదివాసుల ఐక్యత వర్ధిల్లాలి ఆదివాసి ప్రజా సంఘాలు పిలుపు,జాతిని ముందుకు తీసుకు వెళ్లే క్రమములో భాగంగా అన్ని ఆదివాసి సంఘాలు, ఉద్యోగ సంఘాలు ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవంని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం జరిగింది,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఉదయం 10 గంటలకు మహనీయులకు పూలదండలు వేసి బారి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘాల నాయకులు పాల్గొంటారాని బయ్యారం మండల ఆదివాసీ జే ఏ సి కమిటీ వారు తెలిపారు.

# ఎస్పీని కలిసిన పదోన్నతి పొందిన కానిస్టేబుళ్ళు



**మహబూబాబాద్ జిల్లా నినాదం :** మహబూబాబాద్ జిల్లా నినాదం అర్సీ ఇంచార్జి న్యూస్ (ఆగస్ట్ 8): ఈ రోజు వరంగల్ కమిషనరేట్ కి చెందిన 8 మంది పోలీసు అధికారులు అందరు కూడా 1990 బ్యాచ్ కి చెందిన వారు ,హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐ (ఏఎస్ఐ)గా పదోన్నతి పొందారు. ఈ సంద్భంగా వారు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కని అందజేశారు, ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.వారు: జి .వెంకన్న, ఎస్. సర్వేశ్వర్, టి. శ్రీనివాస్, ఏ.సుధాకర్, బి.సుధాకర్, కే.వెంకన్న, బి పీటర్, శైలు,ఎస్పీ వారందరికీ కొత్త పదవుల్లో వారు మరింత నిబద్ధతతో, సమర్థతతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందన, నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అధికారులకు ఈ సూచనలు చేశారు.ప్రజలతో మమేకం అయ్యే విధంగా పని చేయాలి.పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింతగా బలపరచాలి.యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలి.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారి సేవలు మరింత అవసరమవుతాయని జిల్లా ఎస్పీ అభిప్రాయపడ్డారు.

## భారీ వర్షాల దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### -కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 8 ( నినాదం) :**
నిరంతర వర్షాల దృష్ట్యా భారీ వర్షాలు వస్తే, అత్యవసర సమయంలో అప్రమత్తంగా ఉంటూ సాగునీటిని నియంత్రించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె హాలియా 17 వ మైలు రాయి వద్ద, అలాగే 42 వ మైలు రాయి దేవులపల్లి వద్ద నాగార్జున సాగర్ ఎడమకాలువ ఎస్కేప్ ఛానెల్స్‌ను పరిశీలించారు. అత్యవసర పరిస్థి తులలో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, తక్షణమే నీటిని ఎస్కేప్ ఛానెల్ ద్వారా స్ట్రీమ్ కు పంపించాలన్నారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, డిప్యూటీ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై మురుగునీరు



**కోదాడ,ఆగస్టు 8(నినాదం):**
రోడ్డుపై మురుగు నీరు పారుతుండటంతో అనంతగిరి మండల పరిధిలోని కొత్త గోల్ తండా గ్రామంలో 3 వ వార్డు అధ్వానంగా మారింది. పట్టించుకోవాల్సిన అధికారులు కనీసం ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డు పైనే మురుగు నిలుస్తోంది. దాంతో దోమలు, ఈగలు వ్యాపిస్తున్నాయి. రోగాలు ప్రబలే అవకాశం ఉండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థుల్లో సోదర భావానికి ప్రతీక రాఖీపండుగ

**-యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్**



**సుల్తానాబాద్, ఆగస్టు 07(నినాదం):** విద్యార్థులలో సోదర భావానికి ప్రతీక రాఖీ పండుగ అని యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్ స్పష్టం చేశారు. గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఐబీఎస్ పాఠశాలలో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలను నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ,నేను విద్యార్థి దశలో ఉన్నప్పుడు ప్రారంభించిన ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు, ప్రతి సంవత్సరం నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని, రాఖీ కట్టినప్పుడు 'నేను నీకు రక్ష నీవు నాకు రక్ష మనం ఇద్దరం దేశానికి ధర్మానికి రక్ష అని ఒకరినొకరు పలు కుతూ చేసే సంభాషణ వల్ల దేశం పట్ల భక్తిని పెరు గుతుందని ఆయన అన్నారు. అప్పుడు ప్రారంభించిన ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు సుల్తానాబాద్ లో ప్రతి సంవత్సరంనిర్విరామంగాకొనసాగుతు న్నాయని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా ఈ రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకుంటారని అన్నా రు.ఈ కార్యక్రమానికి సహకరించిన ఐబీఎస్ యా జమాన్యానికి, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని వి ద్యార్థులు ,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐబీఎస్ అధి నేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్, పి టి.టు. శివ, బి సత్యం, వినయ్ తో పాటు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడానికి ఈ సందర్శన

**-ఐబీఎస్ అధినేతలు మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్**

**-ఐటిఐ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించిన విద్యార్థులు**



**సుల్తానాబాద్, ఆగస్టు 7 (నినాదం):** విద్యార్థుల్లో నైపుణ్యత పెంపొందించడానికి ఈ సందర్శన దోహదపడుతుందని ఐబీఎస్ అధి నేతలు మాటేటి కృష్ణ ప్రియ సంజీవ్ కుమార్ అన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఐటిఐ అడ్వాన్స్ టె క్నాలజీ సెంటర్ ను ఇండియన్ బ్లెస్సింగ్ పాఠశాల విద్యార్థులు సంద ర్శించారు. ఈ కార్యక్రమంలో వి ద్యార్థులు వాహనాల తయారీ,వాటి ఉపయోగాలు పరికరాలను అమర్చే విధానాలను ప్రత్యక్షం గా త్రీడీ పెయింటింగ్ విధానాన్ని వీక్షించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కృష్ణప్రియ మాట్లాడుతూ వి ద్యార్థులు ఐటిఐ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను సందర్శించడం వలన విద్యార్థులు వివిధ కెరీర్ ఎంపికలను అన్వేషించవచ్చనీ వారికి ఏది బాగా సరిపోతుందో తెలుసుకో వచ్చని,పరిశ్రమలో ఉప యోగించే కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసు కో వడం ద్వారా, విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చు అన్నారు.ఈ గొప్ప అ వకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ,కళాశాల ప్రిన్సిపల్ వెంకట్ రెడ్డి, ఇ న్చార్జి ప్రిన్సిపల్స్ ఏటీసీ సెంటర్ కోఆర్డినేటర్లకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## పాటకుల పయనం ఎటు?

**కారు వైపా.. కమలం వైపా..?**



**సుల్తానాబాద్, ఆగస్టు 08 (నినాదం):** పాతకుల పయనం ఎటు..కారు వైప.. కమలం వైపా.. అని మం డల ప్రజలుగుస గుసలాడుకుం టున్నారు. పెద్దపల్లి జిల్లా జూల పల్లి మార్కెట్ చై ర్మన్ గా కొన సాగారు.పాట కుల అనిల్ బిఆర్ఎస్ పార్టీలో 2001 నుండి తెలంగాణ రా ష్ట్ర ఉద్య మంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ తో కలిసి పనిచేసి అప్పటి మేడా రం నియోజక వర్గంలో ప్ర స్తుత పెద్దపల్లి నియోజకవర్గంలోని కార్యకర్తలకు సుపరిచితులు,ప్రతి ఉద్యమకార్యక్రమంలో ముం దుండి మూడు కేసుల్లో జైలుకి వెళ్లి పలు మార్లు బైండోవర్ కేసుల్లో పోలీస్ స్టేషన్లలో గడిపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి అనుచరుడిగా కొనసాగారు.తన ఉద్యమ స్ఫూర్తిని గుర్తించి మా జీ మంత్రి కేటీ ఆర్ కి మాజీ ఎంపీ బాల్క సుమన్ కి సన్నిహితునిగా గుర్తింపు తెచ్చుకుని మండల యువత అధ్యక్షునిగా మూడు పర్యాయాలు వ్య వహరించారు. 2018 లో జూలపల్లి మార్కెట్ చై ర్మెన్ గా నియమితులయ్యారు. బి ఆర్ఎస్ పార్టీ లో నిబద్ధత గల కార్యకర్తగా పని చేసి పలు వురి గుండెల్లో గూడు కట్టుకున్నారు. మండల ప్రజలు పాతకుల దారి ఎటు అని సతమతముతు న్నారు.పాతకుల అనిల్ ఎటువైపుమొగ్గుతాడో వేచి చూ ద్దాం.

# సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలి

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ఆగస్టు,ఆగస్టు 08 (నినాదం):** రాఖీ పండుగ వంటి స్థానిక సంప్రదాయాలను ప్రజా చైతన్యం కోసం వినియోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష తెలిపారు. శు క్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో జిల్లా కలెక్టర్ శ్రీ. హర్ష కు సంక్షేమ శాఖ లోనే అంగన్వాడీ టీచర్లు మహిళా సిబ్బంది రాఖీలు కట్టారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకా హారం పంచినప్ప టికీ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అది సరిగ్గా స్వీకరించక పోవడానికి పౌష్టికా హారం యొక్క ప్రాముఖ్యత పై ప్రజలలో అవగా హన కల్పించాలని అన్నారు.స్త్రీ శిశు సంక్షేమ శాఖ,వైద్య ఆరోగ్య శాఖలు ప్రచార కార్యక్రమాలు చేపట్టినప్ప టికీ, ప్రజలు ప్రభుత్వ పథకాలను స్వీకరిం చడం లో నిర్లిప్తత ప్రదర్శి స్తున్నారని, బలహీనంగా ఉన్న పిల్లలు సాధారణ స్థితికి చేరుకో వడానికి అంగన్వాడీల ద్వారా 'బాలా మృతం, బాలామృతం ప్లస్' వంటి పోషకాహార పొట్లాల ను తల్లిదం డ్రులకు అందజేసినా,వాటిని పిల్ల లకు సరిగ్గా ఇవ్వడం లేదని ఇలాం టివి పునరావృతం కాకుండా చూడా లని అన్నారు.ఈ సమస్యను అధిగ మించేం దుకు పోషణ బంధం' పేరిట రాఖీ పండగ సందర్భంగా ప్రత్యేక పోషణ రాఖీలు తయారు చేయించి,వాటిని జిల్లాలోని అన్ని అంగన్వాడీ టీచర్లకు పంపిణీ చేశామని,ప్రతి అంగన్వాడీ టీచర్ తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లల ఇళ్లకు స్వయం గా వెళ్లి,ఆ ఇంటిలోని పురుషులకు రాఖీ కట్టి, పోషకాహారం యొక్క అవసరాన్ని వివరిస్తారని అన్నారు. అంగన్వాడీలలో అందించే పూర్వ ప్రాథమిక విద్య, ఒకపూట పూర్తి భోజనం, 'బేటి బచావో, బేటి పడావో' పథకం కింద బాలికల విద్య, సంక్షేమం గురించి తల్లిదం డ్రులకు అవగాహన కల్పిస్తారని, వారి పిల్లలను తప్పనిసరిగా అంగ న్వాడీకి పంపాలని కోరతారని, జిల్లాలో దాదాపు 15000 గృహాల కు ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు వెళ్లి చైతన్యం కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు.పోషణ బంధం కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని,జిల్లా సంక్షేమ అధికారి, సి. డి.పి.ఓ లను కలెక్టర్ ఆదేశిం చారు. జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, సంబంధిత అధికారు లు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం):** మంచిర్యాల జిల్లాలో ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి జాతీయ నాయకుని విగ్రహాన్ని శుభ్రం చేయాలని 14 వ తేదీ సాయంత్రం ప్రతి మండల కేంద్రంలో స్మృతి దివస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఉన్న స్వాతంత్ర సమరయోధులను సత్కరించి వారి ఆశీర్వాదం పొందాలని ఆయన సూచించారు ప్రతి ఇంటికి జెండా అందించే సమయంలో ఆపరేషన్ సిందూర్ సందర్భంగా భారతదేశ ప్రదర్శించిన వీరత్వాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎనగందుల కృష్ణమూర్తి ఆకుల అశోక్ వర్ధన్ పుల్లం తిరుపతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం మాజీ మరియు సీనియర్ నాయకులు మండల అధ్యక్షులు పాల్గొన్నారు

# రక్షాబంధన్ నాడే బిక్ష బంధం

**తండ్రి భూమి కొట్టేసిన కూతురు**

**కేసు పెట్టిన తండ్రి**

**ఆవేదన వ్యక్తం చేసిన సోదరుడు**



**మంథని ఆగస్టు 8 (నినాదం):** రామిడి పద్మ మా అక్క రక్షాబంధన్ సందర్భంగా మమ్మల్ని బిక్ష బంధం చేస్తుందని పద్మ సోదరుడు శ్రీనివాస్ తన ఆవేదన శుక్రవారం వ్యక్తం చేశాడు. మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో శనిగల గంగయ్య కు సంబంధించిన భూమి గంగయ్య తండ్రి స్థిరాస్తి గంగయ్య కు తెలియకుండా ఆధార్ కార్డు మార్పిస్తా అంటూ గంగయ్య కూతురు రామిడి పద్మ, భర్త బుచ్చయ్య లు కలిసి సంబంధిత మంథని మండల అధికారులతో కుమ్మక్కై కుటుం బ వివరాలు అడగకుండానే దొంగ పట్టా చేసిందని తెలిపాడు. ఇప్పుడు కుటుంబా న్ని వీధి పాలు చేస్తూ, సోదరుడికి దక్కాల్సిన మొత్తం ఆస్తి నాదంటూ నేను మా నాన్న దగ్గర కొన్న అంటూ బదనాయిస్తూ రౌడీలు గుండాలతో బెదిరిస్తుందని పేర్కొన్నాడు. శనిగల శ్రీనివాస్ తమ్ముని కుటుంబాన్ని లేపిస్తం అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న రామిడి పద్మ పై అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించాడు. ఈ విషయంపై పలు దఫాలుగా జిల్లా అధికారులకు మండల అధికారులకు స్థానిక పోలీసులకు ఫిర్యాదులు చేసిన ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని తన బాధను వ్యక్తం చేశాడు. కోర్టులో కేసు నడుస్తుందని బదులు ఇస్తున్నారని శనిగల గంగయ్య శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గొడవలు ప్రేరేపిస్తున్న రామీడి పద్మ భర్త బుచ్చయ్య పై చట్టపరంగా శిక్షించి మా భూమిని మాకు చెందే విధంగా చర్యలు తీసుకోవాలని శనిగల గంగయ్య శనిగల శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. మాకు ఏదైనా ప్రమాదం జరిగితే దానికి స్థానిక అధికారులు పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందన్నారు.

# గాయత్రిలో రక్షాబంధన్ వేడుకలు

**పెద్దపల్లి ప్రతినిధి,ఆగస్టు08(నినాదం):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో శుక్రవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో పాఠశాల విద్యార్థినీలు అన్నా చెల్లెలు అనుబంధానికి ప్రతీకగా విద్యార్థులకు రాఖీలు కట్టి తమ ఆప్యా యతను చాటారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల కరస్పాండెంట్ అల్లెంకి రజిని శ్రీనివాస్ మాట్లాడుతూ, అన్నా చెల్లెలు అనురా గారాల స్ఫూర్తే ఈ రక్షాబంధన్ అని తెలిపారు. అన్న,తమ్మునికి గాని ప్రేమ సూచికంగా సోదరి రాఖీని కట్టడం ఈ పండుగ ప్రధాన విశేషంగా భావిస్తారని తెలిపారు.అన్నా చెల్లెలు అక్క తమ్ము ళ్లు జరుపుకునే మహోత్తరమైన పండుగని, చెల్లి తన అన్నయ్యను మహోన్నత శిఖరాలకు ఎదగా లని కోరుకుంటూ అన్నయ్యకు కట్టేదే ఈ రాఖీ అని పండగ విశిష్టతను పిల్లలకు వివరించారు. నీవు నాకు రక్ష,నేను నీకు రక్ష - మనమిద్దరం



దేశానికి రక్ష అని పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయినీలు, ఉపాధ్యా యులకు రాఖీలు కట్టి తమ అనురాగాన్ని చాటారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ ప్రిన్సిపల్ విజయ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం

**సుల్తానాబాద్, ఆగస్టు 08(నినాదం):** వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్య క్షులు ఇరుకుల్ల రామకృష్ణ ఆదేశాల మేరకు విద్యా ర్థులకు నోట్ బుక్స్,పెన్నులు, పెన్సిల్లుపంపిణీ చేశారు.గురువా రంసుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అ నంతరం వారు మాట్లాడుతూ, వాసవి క్లబ్స్ ఇంట ర్నేషనల్ వారు సమాజ సేవలో ముందుఉంటా రని అందులో భాగంగా మా పాఠశాలలో విద్యా ర్థులకు నోట్ బుక్స్ ,పెన్నులు పెన్సిళ్లు పంపిణీ చే యడం అభినందనీయమని కొనియాడాడు.అలా గే ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ కాసంసత్యనారాయణ ,వాసవి క్ల బ్ అధ్యక్షులు అల్లంకి హరీష్ కుమార్ ,ప్రధాన కా ర్యదర్శి రామిడి రవీందర్ ,కోశాధికారి వంశీకృష్ణ , ఉపాధ్యక్షులు నార్ల శ్రీనివాస్ ,శివనాత్రి ప్రసాద్ , క్ల బ్ సభ్యులు,విద్యార్థిని ,విద్యార్థులు



పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**- కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి**



**మంథని, ఆగస్టు 8 (నినాదం):** స్థానిక సంస్థలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లోనే కాదు చట్టసభల్లో కూడా కల్పించాలని మంథని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి డిమాండ్ చేశారు. తెలంగాణ శాసనసభలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఏకగ్రీవ తీర్మానం ఆమోదించి కేంద్రానికి పంపిస్తే ఇప్పటికీ కేంద్రం ఉలుకు పలుకు లేకుండా ఉండడం సూచనీయమని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ కు, రాష్ట్రపతికి పంపించిన దీనిపై స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. అందువల్లే తెలంగాణ కు చెందిన ప్రజాప్రతినిధులు, బీసీ నాయకులు ఢిల్లీలో ధర్నా చేసిన కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం, రాష్ట్రపతి అపాయింట్మెంట్ ఇవ్వకపోవడం యావత్తు తెలంగాణ సమాజాన్ని అవమానించినట్టుగానే భావించాలన్నారు. శాసనసభ ఏకగ్రీవ తీర్మానంలో పాలుపంచుకున్న బిఆర్ఎస్, బిజెపిలు ఢిల్లీలో చేసిన ధర్నాకు రాకపోగా అవహేళనగా మాట్లాడడం వారి చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న బిఆర్ఎస్ నాయకులు మీ వైఖరి స్పష్టం చేయాలన్నారు . బిజెపి ద్వందనితిని ఖండించి బిసి రిజర్వేషన్లు 42 శాతం కోసం పార్టీలకు అతీతంగా బీసీలు అంతా ఏకమై పోరాడేందుకు సమయం ఆసన్నమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జి అన్నారు.

## సామాజిక మాధ్యమాల్లో

# అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు

**-ఎస్పీ కాంతిలాల్ పాటిల్**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 08 (నినాదం):** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు, రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం మరియు ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపిఎస్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ కాంతిలాల్ శుక్రవారం ఒక ప్రకటన చేశారు. రాబోయే గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా తమ పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. సామాజిక మాధ్యమాలు అయిన ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా ఒక వర్గాన్నీ కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసినా, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసినా, ఆ గ్రూపు అడ్మిన్ ను బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. లేని వార్తలను ఉన్నట్లు సృష్టించి, ఇతర పత్రికల పేర్లను వాడుతూ సోషల్ మీడియాలో షేర్ చేసిన, ఇతరుల మనోభావాలను దెబ్బతీసేలా మార్ఫింగ్ చేసిన ఫోటోలు వీడియోలు క్రియేట్ షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు చేసిన, ఫార్వర్డ్ చేసిన జాగ్రత్తగా గమనించి చేయాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అత్యవసర సమయంలో పోలీస్ కంట్రోల్ రూమ్ 8712670551 కి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని తెలిపారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం..

## ప్రత్యేక పూజలు చేసిన మహిళలు

**-అందంగా అలంకరించిన అమ్మవారి ఆలయం**



**మంథని టౌన్ ఆగస్టు 08 (నినాదం) :** మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయంలో వరలక్ష్మి వ్రతాన్ని శుక్రవారం ఎంతో వైభవంగా నిర్వహించారు.శ్రావణ మాసంలో అత్యంత పవిత్రమైన శ్రావణ శు క్రవారం రోజున వరలక్ష్మి వ్రతం రావడం ఎంతో విశేషమైనది కావున పట్టణంలో ఎంతో మహిమాన్వితం కలిగిన శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవాలయాన్ని ఎంతో అందంగా అలంకరించారు.ఉదయం 3 గంటలకు అమ్మవారి మూల విగ్రహమునకు ఫల పంచామృతాలతో అభిషేకం చేయించే కార్యక్రమం,అలాగే శ్రీ చక్రమునకు ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఎంతో వైభవంగా నిర్వహించారు.హారతి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం 9:30 గంటలకు మహిళలచే సామూహిక కుంకుమార్చన అలాగే సాయంత్రం 5 గంటలకు సామూహిక లలిత సహస్రనామ పారాయణము, రాత్రి 9 గంటలకు భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.వరలక్ష్మి వ్రతాన్ని శాస్త్రోప్తంగా నిర్వహించి నట్లు ఆలయ అర్చకులు మారుపాక ప్రశాంత్ తెలిపారు. ఎంతో విశిష్టత కలిగిన అమ్మవారిని దర్శించుకుని మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.ఉదయం 5 గంటల నుండే అమ్మవారిని దర్శించుకోవడానికి అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయంలో పండుగ వాతావరణ నెలకొంది.

## విద్యార్థుల సోదర భావానికి ప్రతీక రాఖీ

**-సన్ షైన్ కరస్పాండెంట్ సయ్యద్ నసీర్**

**-ఘనంగా ముందస్తు రాఖీ పండుగ వేడుకలు**



**సుల్తానాబాద్, ఆగస్టు 08(నినాదం):** విద్యార్థిని విద్యార్థుల సోదర భావానికి ప్రతీక రా ఖీ పండుగ నిలుస్తుందని సన్ షైన్ స్కూల్ కర స్పాండెంట్ సయ్యద్ నసీర్ స్పష్టం చేశారు. గురు వారం పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి లోని సన్‌షైన్ స్కూల్ రాఖీ పౌర్ణమి వే డుకలు ఎంతో ఉత్సాహ భరితంగా నిర్వహించా రు ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ మాట్లా డుతూ, సోదరి సోదర భావానికి ప్రతీక ఈ రాఖీ పండుగ నిలుస్తుందని అన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులు అందరూ సంప్ర దాయ వస్త్రధారణలో హాజరై, ఒక్కరికి ఒక్కరు రాఖీలు కట్టు కొని రాఖి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే రాఖి త యారి పోటీలు, సాంస్కృ తిక కార్యక్రమాలు నిర్వ హించి విద్యార్థుల ప్రతిభనుచాటారని అన్నారు. సన్ షైన్ లెర్నింగ్ పాఠశాల విద్యార్థులలో నైతిక విలువలు, భారతీయ సంప్రదాయాల పై అవగా హన కల్పిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నిహారిక, నరేష్, మమత, అంజుం ,శ్రీ లక్షిత, సుప్రియా, జోష్ణ, జెస్సి ,శ్రీజ, సు మలత ,లత విద్యార్థులు పాల్గొన్నారు.

# అధికారుల లేక..! మీరు కాంగ్రెస్ కార్యకర్తలా!

**అభివృద్ధి పై మాట్లాడండి!**

**గత పాలన గురించి మీకేం అవసరం!**

**చదువుకాదు.. మహిళతో ఎలా మాట్లాడాలో నేర్చుకో**

**ఎమ్మెల్యే కోవలక్ష్మి కామెంట్**



**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (నినాదం న్యూస్):** మీరు అధికారుల లేక.! కాంగ్రెస్ కార్యకర్తలా. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాట్లాడండి..గత పాలన గురించి మీకేం అవసరం.! ప్రభుత్వం ఉందని.. రెచ్చిపోకండి. తర్వాత మీ భారతం పోరాడుతా మని ఎమ్మెల్యే కోవలక్ష్మి జిల్లా అదనపు కలెక్టర్ ని లో ఉద్దేశించి ఘాటుగా వ్యాఖ్యా నించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు మీ విధులు మీరు చేసుకోండి. ఓ ఎమ్మెల్యే తన పూర్తి సహకారం ఇస్తానని చెప్పారు. కాం గ్రెస్ కార్యకర్తల వ్యవహారిం చడం సరికాదన్నారు. శ్యాం నాయక్ నిరర్థమైన మాటలు మానుకో.. మహిళలతో ఎలా మాట్లాడాలో నేర్చుకో.. చదువు ఉంటే సరిపోదు.. మాట్లాడే సంస్కారం నేర్చుకో.. ఆసి ఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదరా శ్యాం నాయ క్.. అయితే వాడ వాడ వెళ్లి ప్రజల ను అడుగుదాం రా అని సవాల్ విసిరారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్ళ కావస్తున్నా. ప్రతీ పక్షం ఎమ్మెల్యే నైనా తనకు నియోజకవర్గ అభి వృద్ధికి ఒక్క రుపాయ ఇచ్చి పాపాన పోలేదని ఆరోపించారు. నీకు దమ్మంటే ప్రభుత్వం నుంచి నిధులు తీసుకోచ్చి.. నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నన్ను పార్టీ మారాలని చాలా మంది ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చి..నిజాయి నిబద్ధతతో పార్టీ లో కొనసాగుతు న్నానని హాట్ కామెంట్స్ చేశారు

## రైతులకు పునరుత్పాదక వ్యవసాయం పై అవగాహన



**మంథని ఆగస్టు 8 (నినాదం):** మంథని మండలం లోని ఆరెంద గ్రామంలో పునరుత్పాదక వ్యవసా యం (ఆర్ఏ ) ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు పత్తి యాజమాన్యం పథకంపై రైతులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఫెసిలేటర్ రాజశేఖర్ మాట్లాడుతూ పునరుత్పాదక వ్యవసాయం వల్ల రైతులు ఆరోగ్యంతో పాటుగా పర్యావరణం మెరుగవుతుందని రైతులకు లాభాలు ఎన్నో చేకూరుతా యని రైతులు రసాయన ఎరువులు వాడేటప్పుడు ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చెప్పారు. అంతర పంటలు వేసుకోవడం వల్ల కలుగు ప్రయోజనాలు రసాయన మందులకు బదులుగా వేప నూనె వావిలాకు కషాయాలు పిచికారి చేసుకోవాలని 45 రోజుల వరకు ఎటువంటి పురుగు మందులు పిచికారి చేసుకోకూడదని వారు తెలిపారు. అత్యంత విషపూరితమైన పురుగుమందులను వాడకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు




**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (నినాదం న్యూస్):** శ్రావణ శుక్రవారాన్ని పుర స్కరించుకుని జిల్లా వ్యాప్తం గా మహిళలు వైభవంగా వరలక్ష్మీ వ్రతాలు చేసుకు న్నారు. దీంతో ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పలు ఆలయాల్లో అమ్మవార్లను పూలతో విశేషంగా అలంక రించారు. భక్తులు పెద్ద సంఖ్యలో సామూహిక వ్రతాలు, కుంకు మార్చనలు నిర్వహించారు. మహిళా భక్తులు ఒకరికొకరు వాయినాలు అందజేసుకున్నారు. ఆసిఫాబాద్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాతకు చీర సారె కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని వాసవి ఆలయంలో అర్చకుడు రాజశేఖర్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రావణమాసం శుక్లపక్షంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 8 (నినాదం న్యూస్):** ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, ఫిర్యాదులపై తక్షణమే స్పం దించాలని మంచిర్యాల డిసిపి భాస్కర్ పేర్కొన్నా రు. శుక్రవారం దండేపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ వెళ్తే న్యాయం జరుగుతుందన్న నమ్మకాన్ని సామాన్యు ల్లో కలిగించేలా పనిచేయాలని పేర్కొన్నారు. డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందిం చాలని సూచించారు. దొంగతనాలు, ఇతర నేరా లు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్త లపై అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటును వేగవంతం చేయాలని తద్వారా నేరాలు అదుపులో చేయవచ్చన్నారు. కేసుల దర్యాప్తులో జాప్యం చేయరాదని, త్వరిత గతిన పూర్తి చేయాలని పేర్కొన్నారు. నేరస్తులను పట్టుకోవడంతోపాటు సరైన సాక్ష్యధారాలతో వారికి శిక్ష పడేలా చేయాలన్నారు. పెండింగ్ కేసులు త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. చోరీలకు పాల్పడిన నేరస్తులను గుర్తించడంతో పాటు చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవడంలో సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ దర్యాప్తు కొనసా గించాలని పేర్కొన్నారు. అసాంఘిక కార్యక్రమా లపై నిరంతరం నిఘా పెట్టాలని పేర్కొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి పటిష్టచర్యలు

**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**

**ఆగస్టు 15 నాటికి రెవెన్యూ సదస్సు**

**దరఖాస్తుల పరిష్కారానికి కృషి**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు0(నినాదం):** భూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం,భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు,మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,జిల్లాలో సింగరేణి,ఎన్.టి.పి.సి,జాతీయ రహదారుల నిర్మాణం,ఇతర అభివృద్ధి పనుల పూర్తి చేసేందుకు అవసరమైన భూ సేకరణ ప్రక్రియ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని,అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు.భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. సాధా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం వెరిఫికేషన్ చేసి పెట్టుకోవాలని,హై కోర్టు నుంచి అనుమతి రాగానే సదరు దరఖాస్తుల పరిష్కరించాలని అన్నారు.ఆగస్టు 15 నాటికి భూ భారతి దరఖాస్తులను పూర్తి స్థాయిలో డిస్పోజ్ చేయాలని, ఇక నుంచి జిల్లాలో రెవెన్యూ సిబ్బంది సెలవు రోజుల్లో కూడా పని చేయాలని కలెక్టర్ తెలిపారు.

మనం తిరస్కరించే ప్రతి దరఖాస్తుకు ఖచ్చితమైన కారణం ఉండాలని, సదరు వివరాలు దరఖాస్తు దారుడికి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భూముల్లో అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులలో పేదలు,ప్రభుత్వ మార్గదర్శక ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేసుకోవాలని,భవిష్యత్తులో అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టా జారీ చేసే అంశం ప్రభుత్వం ఆలోచిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య,సురేష్, తహసిల్దార్ లు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

**పట్టణంలో పర్యటించిన ఇన్చార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్, ఆగస్ట్ 8 (నినాదం):** శుక్రవారం ఉదయం ఇంచార్జీ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మహబూబాబాద్ పట్టణం లోని వార్డులను, మార్కెట్, జక్షన్ల ప్రాంతాలలో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆకస్మి కంగా తనిఖీ చేశారు. పట్టణంలో ప్లాస్టిక్ నియంత్రణకు మున్సిపల్ సిబ్బంది, ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ, షెడ్యూల్ ప్రకారం ప్రతీ రోజూ వార్డులు మార్కెట్ జక్షన్ల ప్రాంతాలలో శానిటేషన్ చెయ్యాలని, నీరు నిలువ ఉండే ప్రదేశాలలో ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యర్థాలను వెంట వెంటనే తరలించి, తడి చెత్త, పోడి చెత్త ను వేరు చేసి సెగ్రిజేషన్ చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తునందున, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని, ప్రజలు మున్సిపల్ ఆస్తి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. పెండింగ్ లో ఉన్న జంక్షన్లు, అంతర్గత రోడ్ల నిర్మాణం, కాలువలు, తదితర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి. రాజేశ్వర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో డ్యూటీ చేయండి

**అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్**



**మహదేవపూర్ ఆగస్టు 8 (నినాదం):** కంప్యూటర్లు రికార్డులు అన్ని తీసుకొని వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేయాలని భూపాల్ పల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ పలిమెల తహసిల్దార్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. శుక్రవారం భూభారతి పనులు ఏ మేరకు నిర్వహిస్తున్నారో తెలుసుకోవడానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం కేంద్రంలోని మహాదేవపూర్ పలిమెల తహసిల్దార్ కార్యాలయాలకు విచ్చేసిన ఆయన మహాదేవపూర్ తహసిల్దార్ కార్యాలయంలో వివరాలు తెలుసుకొని పలిమెల తహసిల్దార్ కార్యాలయానికి వెళ్ళగా కార్యాలయంలో 16 మంది సిబ్బందికి గాని కేవలం ఆరుగురు సిబ్బంది మాత్రమే ఉన్నారు. కార్యాలయంలోని అటెండెన్స్ రిజిస్టర్ ను పరిశీలించి మిగతా సిబ్బంది అంతా ఎక్కడ అని ప్రశ్నించారు. తహసిల్దార్ సైతం కార్యాలయంలో లేకపోవడం తో డ్యూటీలో ఉన్న సిబ్బందితో కార్యాలయంలోని కంప్యూటర్లు, రికార్డ్స్ అన్ని తీసుకొని వచ్చి ప్రతిరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేయండి అంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉదయం 11 గంటల 50 నిమిషాలకు పలిమేల తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్, రికార్డ్ అసిస్టెంట్ రాజు, సమ్మయ్య, ధరణి ఆపరేటర్ వరుణ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తుండగా, అటెండర్లు సదయ్య, పుష్ప ఫీల్డ్ లో ఉన్నారు. తహసిల్దార్ సైతం కార్యాలయంలో లేకపోవడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు.

## రామన్నే మా పెద్దన్న

**కేటీఆర్‌కు రాఖీ కట్టిన లగచర్ల గిరిజన మహిళలు**



**కొడంగల్, ఆగస్టు 08 (నినాదం):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ,మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి లకు హైదరాబాద్ లోని ఆయన నివాసంలో లగచర్ల సమీపంలోని రోటిబండ తాండ, పులిచర్లకుంట తాండ గిరిజన మహిళలు రాఖీ కట్టారు. భూపోరాటంలో జరిగిన లడాయి లో జైలు పాలైన మా కుటుంబాలకు అండగా నిలిచి, లగచర్ల గోడును ఢిల్లీలో వినిపించి, తమ కుటుంబాలను జైలు విముక్తులను చేసిన రామన్నే మా పెద్దన్న అన్నారు.ఆయన సేవలు మరువలేమనీ, నరేందర్ రెడ్డి నాయకత్వం లో బిఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు గా కొనసాగుతామన్నారు. ఈకార్యక్రమంలో లగచర్ల సురేష్, కొట్ల మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**







**కరీంనగర్ బ్యూరో (నినాదం):** నగరంలోని కరీంనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్‌లో గల బృహత్ పట్టణ ప్రకృతి వనాన్ని అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మున్సిపల్ అధికారులకు సూచించారు. ఈ వనాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ వనాన్ని మరింత అభివృద్ధి చేయాలని, ఇక్కడ ఉన్న నీటి కొలనులను అభివృద్ధి చేసి కలువ మొక్కలతోపాటు రకరకాల పూల మొక్కలు నాటాలని సూచించారు. కొత్తగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని, ఖాళీ స్థలంలో మరిన్ని మొక్కలు నాటాలని అన్నారు. పట్టణ ప్రకృతి వనాన్ని సందర్శకులకు అనుకూలంగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం ఈ వనంలో కలెక్టర్, కమిషనర్ మొక్కలు నాటారు.

NINADAM CINEMA

## చిత్రీకరణలు ఆపాల్సిందే..

**తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం**

సినీ కార్మికుల వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు ఫిల్మ్ ఫెడరేషన్ నాయకుల మధ్య జరుగుతున్న చర్చలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ఎలాంటి చిత్రీకరణలు చేయొద్దని నిర్మాతలకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్ ఫెడరేషన్ యూనియన్ల తో ఎవరూ సంప్రదింపులు చేయొద్దని తెలిపింది. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఆదేశాలు అమల్లో ఉంటాయని వెల్లడించింది.స్టూడియోలు, ఔట్ డోర్ యూనిట్లు- అనుమతి లేకుండా ఎలాంటి సేవలు అందించవద్దు. ఈ ఆదేశాలను నిర్మాతలు, స్టూడియో యజమానులు తీవ్రంగా పరిగణించాలి. తెలుగు సినీ పరిశ్రమలోని 24 విభాగాల ఫెడరేషన్‌లోని అన్ని యూనియన్లు ఏకపక్షంగా సమ్మెకు పిలుపునివ్వడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. చర్చలు, సంప్రదింపులకు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు దూరంగా ఉండాలి. తదుపరి సూచనలు ఇచ్చే వరకూ ఈ ఆదేశాలు అమల్లో ఉంటాయి.





**విడుదలకు సిద్ధమవుతున్న**

## అఖండ-2

నందమూరి నటసింహం బాలకృష్ణ- మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'అఖండ 2' పై ప్రేక్షకుల్లో విపరీతమైన ఆసక్తి నెలకొంది. సింహ, లెజెండ్, అఖండ వంటి ఘన విజయాల తర్వాత ఈ జోడీ మరోసారి స్క్రీన్ మీద అదరగొట్టేందుకు సిద్ధమవుతోంది. అఖండ 2 చిత్రం 2021లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'అఖండ' కు సీక్వెల్ కావడం విశేషం. ఆ చిత్రంలో బాలయ్య పోషించిన అఘోర పాత్ర, బోయపాటి మాస్ మేకింగ్, తమన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇప్పుడు ఆ ఫార్ములాను మరింత పవర్‌ఫుల్‌గా స్క్రీన్ మీదకి తీసుకురావాలని బోయపాటి తెగ కష్టపడుతున్నారు. ఈ భారీ పాన్ ఇండియా మూవీలో ప్రగ్యా జైశ్వాల్, సంజయ్ దత్, ఆది పినిశెట్టి, సంయుక్త మీనన్, జగపతిబాబు, హర్షాలీ మల్హోత్రా వంటి తారాగణం కనిపించనున్నారు.





## కాంతారా నుంచి కనకవతి పరిచయం



కన్నడ నటుడు రిషభ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'కాంతార చాప్టర్ -1. 2022లో రిలీజై బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన 'కాంతార' సినిమాకు ప్రీక్వెల్ గా ఈ సినిమా వస్తుంది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ప్రమోషన్స్ షురూ చేశారు మేకర్స్. ఇందులో భాగంగా ఈ సినిమాలో నటిస్తున్న కథానాయక రుక్మిణి వసంత్‌ని పరిచయం చేశారు మేకర్స్. రుక్మిణి వసంత్ ఇందులో కనకవతిగా కనిపించబోతున్నట్లు- ప్రకటించారు. బాలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజ్నీశ్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రాన్ని కన్నడతో పాటు- తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు.


## మళ్లీ లైన్లోకి అనుపమ పరమేశ్వరన్



టిల్లు స్క్వేర్‌తో హోమ్లీ లుక్కు నుండి మేకోవర్ అయిన అనుపమ పరమేశ్వరన్ ఈ ఏడాది డ్రాగన్‌తో ఓ మంచి శుభారంభాన్ని ఇచ్చింది. అయితే ఇటీవల వచ్చిన జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ చెరిపేసింది. టైటిల్ వివాదం వల్ల సరైన ప్రమోషన్లు చేయక ఏదో రిలీజ్ చేశామంటే చేశాం అని తూతూ మంత్రంగా, వ్యవహారం సాగింది. దీని వల్ల కేరళలో చాలా గ్యాప్ తర్వాత వచ్చిన ఫిల్మ్ తన కెరీర్‌కు యూజ్ కాకుండా పోయింది. ఈ రిజల్ట్ ముందే ఊహించారేమో తెలుగులో కూడా రిలీజ్ చేయాలనుకుని చివరి నిమిషంలో వెనక్కు తగ్గారు మేకర్స్. అనుపమ పరమేశ్వర్ కు ఆఫర్ల కొదవ లేదు కానీ చేసిన సినిమాలన్నీ వాయిదాల బాట పడుతున్నాయి. ఇప్పటికే తమిళ్, మలయాళంలో కంప్లీటైన లాక్ డౌన్ లాస్ట్ ఇయర్, పెట్ డి-టె-క్టివ్ ఈ ఏడాది ఫస్ట్ ఆఫ్‌లో థియేటర్లలో హాయ్ చెప్పాల్సి ఉండగా రిలీజ్ డిలే అవుతున్నాయి. టాలీవుడ ఫిల్మ్ పరదా కూడా ప్రవీణ్ కండ్రేగుల శుభం ప్రాజెక్టుపై ఫోకస్ చేయడంతో పోస్ట్ పోన్ అవుతూ ఎట్టకేలకు ఆగస్టు 22న డేట్ లాక్ చేసుకుంది. పరదా బైలింగ్వల్ మూవీగా రాబోతుంది. ఇటు- తెలుగు, అటు- మలయాళంలో రిలీజ్ చేయనున్నారు మేకర్స్. నెక్స్ట్ త్రీ మంత్స్‌లో త్రీ ఇండస్ట్రీల్లో అనుపమ సందడి చేయనుంది. పరదాతో పాటు- తమిళ పడమ్ బైసన్ రాబోతుంది. మారి సెల్వరాజ్ స్పోర్ట్ డ్రామాలో విక్రమ్ సన్ ధ్రువ్ విక్రమ్ హీరో. అక్టోబర్ 17పై ఇప్పటికే కర్చీఫ్ వేసుకుంది ఈ సినిమా. ఇదే కాకుండా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో చేస్తున్న కిష్కిందపురి కూడా అదే నెలలో తీసుకు రానున్నారని టాక్. అనేక వాయిదాల అనంతరం బ్యాక్ టు- బ్యాక్ సినిమాలతో వస్తోంది అనుపమ.

## బుల్లితెరకు స్మృతి రీఎంట్రీ

**ఒక్కో ఎపిసోడ్‌కు 14 లక్షల భారీ పారితోషికం**



కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నటి స్మృతి ఇరానీ ప్రస్తుతం ప్రధాన పాత్రలో నటిస్తున్న హిట్ ధారావాహిక 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' తో బుల్లితెరపై రీ ఎంట్రీ ఇచ్చారు. ఈ సీరియల్ కోసం ఆమె ఒక్కో ఎపిసోడ్‌కు రూ.14 లక్షల వరకు పారితోషికం తీసుకున్నట్లు వార్తలు ఇటీవల వైరల్ అయ్యాయి. అయితే ఇప్పటికే ఈ విషయంపై సోషల్ మీడియాలో చర్చలు జరగడంతో, స్మృతి ఇరానీ ఈ రెమ్యునరేషన్ గురించి ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. నేనే బుల్లితెరలో అందరికంటే ఎక్కువ పారితోషికం పొందుతున్న నటిని. గతంలో ఈ సీరియల్ ప్రేక్షకాదరణతో పాటు- రేటింగ్ పరంగానూ టాప్ స్థాయిలో ఉండేది. అలాంటప్పుడు నటీ-నటు-లకు కావలసిన మేర పారితోషికం అందించడం సహజం. మేము కాంట్రాక్టర్లతో మాట్లాడుకోని ఒప్పందాలు చేసుకుంటాం. నేను యూనియన్ సభ్యురాలిని కాబట్టి, నాకు కూడా ఒక నంబర్ ఉంటుంది. దాని ఆధారంగా పారితోషికం తీసుకుంటాను. నేను ఇతర నటీనటులను ఓడించానని చెప్పవచ్చు. అందుకే నన్ను చూసి చాలా మంది స్ఫూర్తి పొందుతారు. ఇది కేవలం నటన మాత్రమే కాదు, ఓ బాధ్యత కూడా' అని తెలిపింది. కానీ ఎంత తీసుకుంటుందో నెంబర్ మాత్రం చెప్పలేదు.దాదాపు 25 సంవత్సరాల క్రితం 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ' ధారావాహికలో తులసి పాత్ర ద్వారా స్మృతి ఇరానీ పాపులారిటీని అందుకున్నారు. 2000 జూలైలో ప్రారంభమైన ఈ సీరియల్ 2008 నవంబరు వరకూ విజయవంతంగా ప్రసారం అయింది. ఆ సమయంలో స్మృతి ఇరానీ తులసి పాత్రకు పలు అవార్డులు, విశేషాలాభాలు దక్కించుకున్నారు. ఇక ఇప్పుడు అదే సీరియల్‌కు రెండో భాగంగా 'క్యోంకీ సాస్ భీ కభీ బహు థీ 2' జియో సినిమా, స్టార్‌ప్లస్ ఛానెల్లలో ప్రసారం అవుతోంది. ఇక ఈ భారీ పారితోషికంతో స్మృతి ఇరానీ బుల్లితెరపై తన కీ రీ ఎంట్రీ-ని ఘనంగా సెలబ్రేట్ చేస్తున్నారు. అభిమానులు కూడా ఈ సీరియల్‌కు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787